RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 25 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, మే,10, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



## సరిహద్దు రాష్ట్రాలలోని తెలంగాణ వాసుల కోసం..

# కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**హైదరాబాద్,మే,9,తెలంగాణ పత్రిక:** సరిహద్దు రాష్ట్రాలలో చిక్కుకున్న తెలంగాణ వాసులకు సహాయం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24/7 నియంత్రణ గదిని ఏర్పాటు చేసింది. ఈకంట్రోల్ రూమ్ సహాయం, సమాచారం మరియు సేవలను అందిస్తుంది. ఆ నంబర్లు ఏంటి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..

**సరిహద్దు రాష్ట్రాలలోని తెలంగాణ వాసుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు! నెంబర్లు ఇవే..**

ల్యాండ్‌లైన్ నంబర్: 011-23380556

వందన, రెసిడెంట్ కమిషనర్ ప్రైవేట్ సెక్రటరీ అండ్ లైజన్ హెడ్ - 987 1999 044- హైదర్ అలీ నఖ్వీ, రెసిడెంట్ కమిషనర్ వ్యక్తిగత సహాయకుడు - 9971387500 - జి. రక్షిత్‌నాయక్, లైజన్ ఆఫీసర్ - 9643723157 - సిహెచ్. చక్రవర్తి, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ - 9949351270..



## ఆర్మీ చీఫ్‌కు కేంద్రం

# కీలక అధికారాలు...

**పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో ఆర్మీ చీఫ్‌కు కేంద్రం అదనపు అధికారాలు**
**అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీ వినియోగం...!**

**న్యూఢిల్లీ,మే,9:** పాకిస్థాన్ నుంచి ఎదురవుతున్న సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశ రక్షణ వ్యూహంలో భాగంగా, అవసరమైన సందర్భాల్లో టెరిటోరియల్ ఆర్మీ సేవలను వినియోగించుకునేందుకు ఆర్మీ చీఫ్‌కు మరిన్ని అధికారాలను కట్టబెడుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. 'ఆపరేషన్ సింధూర్' పేరిట పాక్ కుతంత్రాలను తిప్పికొట్టేందుకు భారత్ సర్వసన్నద్ధంగా ఉన్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యతను సంతరించుకుంది. పాకిస్థాన్ వైపు నుంచి డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేయగా వాటిని భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. ఈ నేపథ్యంలో, పాకిస్థాన్ సరిహద్దుల్లో మరిన్ని అలజడులు సృష్టించేందుకు కుట్ర పన్నుతోందన్న నిఘా సమాచారంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇందులో భాగంగా, భారత సైనిక సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే చర్యలు చేపట్టింది.

**టెరిటోరియల్ ఆర్మీ అంటే?**

టెరిటోరియల్ ఆర్మీని క్లుప్తంగా 'సైనిక రిజర్వ్ దళం' అని చెప్పవచ్చు. దేశానికి క్లిష్టపరిస్థితులు ఎదురైనప్పుడు, సాధారణ సైన్యానికి మద్దతుగా నిలిచేందుకు ఈ దళాలు సిద్ధంగా ఉంటాయి. వీరికి కూడా రెగ్యులర్ సైనికులతో సమానంగా కఠినమైన శిక్షణ ఇస్తారు. తమతమ ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకుంటూనే, స్వచ్ఛందంగా దేశసేవలో పాలుపంచుకుంటారు. 1948లో భారత టెరిటోరియల్ ఆర్మీ చట్టాన్ని ఆమోదించగా, 1949లో ఇది అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభించింది.

## ప్రపంచ బ్యాంక్ పాత్ర కేవలం ఒక

# సహాయకుడిగా మాత్రమే

**సింధు నది జలాల ఒప్పందంపై స్పందించిన ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా**
**ఒప్పంద వివాదంలో ప్రపంచ బ్యాంక్ పాత్ర కేవలం సహాయకారి మాత్రమే**
**పహల్గామ్ దాడి నేపథ్యంలో సింధు నదీ జలాలను నిలిపివేసిన భారత్**
**భారత పర్యటనలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు**
**ప్రధాన మంత్రి మోదీ, యూపీ సీఎం యోగితో అజయ్ బంగా భేటీ**




**న్యూఢిల్లీ,మే,9:** సింధు నదీ జలాల ఒప్పందం అమలుపై ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా స్పందించారు. ఈ ఒప్పందం విషయంలో తమ సంస్థ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరిస్తుందంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ వివాదంలో ప్రపంచ బ్యాంక్ పాత్ర కేవలం ఒక సహాయకుడిగా మాత్రమే పరిమితమై ఉంటుందని స్పష్టం చేశారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరిన ప్రస్తుత తరుణంలో అజయ్ బంగా భారత పర్యటనలో ఉన్నారు. ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. శుక్రవారం ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కలిసి, రాష్ట్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

## శంషాబాద్‌లో విమానాశ్రయంలో

# భద్రత కట్టుదిట్టం...

**సీఐఎస్ఎఫ్ పర్యవేక్షణ పెంపు**
**స్థానిక పోలీసులు, ఇంటెలిజెన్స్, ఎస్‌బీ విభాగాలతో సమన్వయం**
**ప్రయాణికులు మూడు గంటల ముందే రావాలని విజ్ఞప్తి**
**శ్రీనగర్, అమృత్‌సర్ సహా పలు ఉత్తరాది నగరాలకు విమానాలు రద్దు**
**పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశాలతో క్షుణ్ణంగా తనిఖీలు**






**హైదరాబాద్,మే,9,తెలంగాణ పత్రిక:** హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానా శ్రయంలో భద్రతా వలయాన్ని అధికారులు మరింత పటిష్టం చేశారు. శంషాబాద్ విమానాశ్రయ భద్రతను పర్యవేక్షిస్తున్న కేంద్ర పారిశ్రా మిక భద్రతా దళం (సీఐఎస్ఎఫ్) బలగాల నిఘానుమరింత పెంచారు. ఇరవై నాలుగు గంటల పాటు విమానాశ్రయ కార్యకలా పాలను డేగ కళ్లతో పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛ నీయ ఘటనలకు తావులేకుండా, స్థానిక శాంతి భద్రతల విభాగం,ఇంటెలిజెన్స్ వర్గాలు, స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) పోలీసులతో నిరంతర సమన్వయం చేసుకుంటూ భద్రతా చర్యలు అమలు చేస్తున్నారు. విమానాశ్రయం లోపల, వెలుపల ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా ప్రతి కదలికను నిశితంగా గమనిస్తున్నారు. ఈనేపథ్యంలో, విమాన ప్రయాణి కులకు అధికారులు కీలక సూచనలు జారీచేశారు. ప్రయాణం చేయదలచినవారు తమ విమానం బయలుదేరే సమయానికి కనీసం మూడగంటల ముందే విమానాశ్రయానికి చేరుకోవాలనికోరారు. విమానయాన మంత్రిత్వ శాఖ నుంచిఅందిన స్పష్టమైన ఆదేశాల మేరకు ప్రయాణికును,వారిలగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే అనుమతిస్తున్నారు...

## జమ్మూ కశ్మీర్‌పై 300-400

# టర్కిష్ డ్రోన్లతో పాక్ దాడి

- పాక్ ప్రయోగించిన డ్రోన్ల లెక్కలు బయటపెట్టిన ప్రభుత్వం!
- భారత రక్షణ వ్యవస్థ వందలాది పాక్ డ్రోన్లను అడ్డుకుంది: కల్నల్
- దాడిలో ఒక సైనికుడు,16 మంది భారతీయులు మరణించారు
- భారత సైన్యం ప్రతీకార చర్యలు- పాకిస్తాన్‌కు భారీ నష్టం..
- ఆపరేషన్ సిందూర్‌పై యుద్ధానికి కాలు దువ్విన పాకిస్థాన్




న్యూఢిల్లీ,మే,9: పాకిస్థాన్ గురువారం రాత్రి జమ్మూ కశ్మీర్‌పై 300-400 టర్కిష్ డ్రోన్లతో దాడి చేసింది. భారత రక్షణ వ్యవస్థ వందలాది డ్రోన్లను అడ్డుకుంది. ఈ దాడిలో 16 మంది భారతీయులు మరణించారు. భారత సైన్యం ప్రతీకార చర్యలు తీసుకుంది, పాకిస్తాన్‌కుభారీ నష్టం కలిగించింది. భారత ప్రభుత్వం ఉగ్రవాదంపై పోరులో భాగంగాచేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై ప్రతీకారమంటూ యుద్ధానికి కాలుదువ్విన పాకిస్థాన్‌గురువారం రాత్రిజమ్మూ కశ్మీర్‌పై దాడికి దిగిన విషయం తెలిసిందే. ఆ దాడుల్లో డ్రోన్లను ప్రయోగించింది. వాటిని భారత డిఫెన్స్ సిస్టమ్ గాల్లోనే పేల్చినట్లు సమాచారం వచ్చింది. అయితే ఓ50డ్రోన్లతో పాక్ దాడి చేసినట్లు ప్రాథమికంగా తెలిసినా.. అసలు విషయం తాజాగాకల్నల్ సోఫియా బయటపెట్టారుజమ్మూ కశ్మీర్, రాజస్థాన్, పంజాబ్‌లోని 36 పట్టణ జనాభా కేంద్రాలలో లేదా సమీపంలో భారత సైనిక స్థావరాలపై పాకిస్తాన్ 300 నుండి 400 టర్కిష్ డ్రోన్‌లను అర్ధరాత్రి దాడులకుప్రయోగించిందని కల్నల్ సోఫియా ఖురేషి శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో తెలిపారు. వందలాది డ్రోన్లను భారతదేశ వైమానిక రక్షణ వ్యవస్థ ద్వారా అడ్డుకున్నట్లు వెల్లడించారు. ఇది ఇప్పటికేఉన్నకాల్పుల విరమణ ఒప్పందాన్ని స్పష్టంగా ఉల్లంఘించడమే అని కల్నల్ ఖురేషి అన్నారు. జమ్మూ కశ్మీర్‌లోని నియంత్రణరేఖ (ఎల్ఓసి) వెంబడి కొనసాగుతున్న కాల్పులు, ఫిరంగి దాడులలో ఒక సైనికుడు సహా 16మంది భారతీయులు మర ణించారని కల్నల్ తెలిపారు.

## భారత్, ఇజ్రాయెల్

# రెండూ ఒకటే..

## వారికి ఇస్లాం నచ్చదు...

**తమ స్థావరాలు బయటపడకూడదనే డ్రోన్లను వదిలేశామన్న ఖ్వాజా ఆసిఫ్**



**న్యూఢిల్లీ,మే,9:** భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్థాన్ రక్షణ శాఖ మంత్రి ఖ్వాజా మహమ్మద్ ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాజాగా జరిగిన జాతీయ అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ, పాకిస్థాన్ ఏ ఇతర దేశం ఒత్తిడినీ అంగీకరించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. భారత్ నుంచి ఎలాంటి చర్య ఎదురైనా, దానికి 200 శాతం దీటుగా స్పందించేందుకు తమ దేశం సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు. "పాక్ సైన్యం ఎప్పుడూ భారతీయ పౌరులను లక్ష్యంగా చేసుకోదు. మాదాడులు కేవలం వారి సైనిక స్థావరాలకే పరిమితం అవుతాయి" అని తెలిపారు. నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వద్ద భారత దళాల చర్యలను పాకిస్థాన్ సైన్యం సమర్థవంతంగా అడ్డుకుందని చెప్పారు. భారత డ్రోన్లు తమ భూభాగంలోకి ప్రవేశించిన ప్పటికీ,తమ కీలక సైనిక స్థానాలు, వ్యూహాత్మక ప్రదేశాలు బయటపడకూడదనే ఉద్దేశంతోనే వాటిని వెంటనే అడ్డుకోలేదని, అవి తమ పరిధిలోకి వచ్చిన తర్వాత కూల్చి వేశామని ఆయన ఒక కొత్త వాదనను వినిపించారు. భారతదేశంలోని మీడియా తన ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు తప్పుడు ప్రచారం చేస్తోందని ఆసిఫ్ ఆరోపించారు.

# రూ. 5 లక్షలతో 15 రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు రెడీ..!

**నూతన నిర్మాణ పద్ధతులపై దృష్టి - సంగారెడ్డి జిల్లా జిన్నారంలో నమూనా ఇంటిని నిర్మించిన స్టార్టప్ కంపెనీ**
**షీర్‌వాల్ పద్ధతిలో కేవలం 15 రోజుల్లోనే పూర్తి - నిర్మాణం పర్యావరణ హితం.. 60 ఏళ్ల మన్నిక**



**హైదరాబాద్, మే,9, తెలంగాణ పత్రిక:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకంలో భాగంగా నిర్దేశిత రూ.5 లక్షల బడ్జెట్‌లోనే నాణ్యమైన గృహాలను అందించేందుకు వినూత్న సాంకేతికతలు అందుబాటులోకి వస్తున్నాయి. ఈ క్రమంలో, పలు ఏజెన్సీలు ఆధునిక నిర్మాణ పద్ధతులతో ముందుకు వస్తుండగా, ఓస్టార్టప్ కంపెనీ కేవలం 15 రోజుల్లోనే షీర్‌వాల్ పద్ధతిలో ఆదర్శ ఇందిరమ్మ ఇంటిని నిర్మించి ఆశలు రేకెత్తించింది. హౌసింగ్ కార్పొరేషన్ అధికారుల సూచనలతో సంగారెడ్డి జిల్లా జిన్నారంలో ఈ నమూనా ఇంటిని నిర్మించారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.5 లక్షల లోపు వ్యయంతోనే ఈ నిర్మాణం పూర్తి చేసినట్లు సంస్థ ప్రతినిధి మల్లికార్జున్ మీడియాకు తెలిపారు.

## సరిహద్దుల్లో పాక్ కాల్పులు...

## తెలుగు జవాన్

# వీర మరణం

**జమ్మూకశ్మీర్‌లో పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో తెలుగు జవాన్ మురళీ నాయక్ మృతి**
**వీర జవాన్‌ది ఏపీలోని సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండా**
**స్వగ్రామానికి వీర జవాన్ పార్థివ దేహం**



**జమ్మూకశ్మీర్,మే,9:** ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌ను సహించలేని దాయాది పాకిస్థాన్ వక్రబుద్ధితో భారత సరి హద్దు ప్రాంతాలపై క్షిపణి, డ్రోన్ దాడులకు పాల్పడుతోంది. ఈ క్ర మంలో జమ్మూకశ్మీర్‌లో పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో తెలుగు జవాన్ వీర మరణం పొందారు. మృతిచెందిన జవాన్‌ను మురళీ నాయక్‌గా గుర్తించారు. వీర జవాన్‌ది ఏపీలోని సత్యసాయి జిల్లా గోరంట్ల మండల పరిధిలోని కల్లి తండా. గురువారం రాత్రి సరిహద్దు వెంబడి పాక్ కాల్పులు జరపగా మన సైన్యం కూడా దీటుగానే బదులిచ్చింది. ఈ ఎదురుకాల్పుల్లో మురళీ నాయక్ చనిపోయినట్లు సమాచారం. స్వగ్రామానికి వీర జవాన్ పార్థివ దేహం రానున్నట్లు తెలుస్తోంది.

## దేశంలో ఇంధన కొరత అంటూ

# మరో ఫేక్ ప్రచారం

భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలవేళ సోషల్ మీడియాలో పలు ఫేక్ న్యూస్ వైరల్‌గా మారుతున్నాయి. ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించే ఈ పోస్టులపై ప్రభుత్వం, సంబంధిత సంస్థలు ఎప్పటకప్పుడు స్పందిస్తూ వాస్తవాలు వెల్లడిస్తున్నాయి. పొరుగు దేశంతో యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో దేశంలో ఇంధన కొరత ఏర్పడిందంటూ తాజాగా సోషల్ మీడియాలో ఓ వార్త చక్కర్లు కొడుతోంది. దేశవ్యాప్తంగా చమురు నిల్వల్లో కొరత ఏర్పడిందని, పెట్రోల్ డీజిల్ నిల్వలు తక్కువగా ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ వార్తల్లో వాస్తవం లేదని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ స్పష్టం చేసింది. తమ వద్ద సరిపడా నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది. "దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పెట్రోల్ బంకుల్లోనూ ఆయిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి. ఆయిల్ సరఫరా వ్యవస్థ సజావుగా పనిచేస్తోంది. ఇంధనం విషయంలో ఎవరికీ ఎలాంటి ఆందోళన ఆందోళన అక్కర్లేదు.

## మహిళా ఆర్మీ అధికారులకు శాశ్వత కమిషన్ నిరాకరణ...

### - సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

షార్ట్ సర్వీస్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) కింద ఎంపికై, శాశ్వత కమిషన్ (పీసీ) తిరస్కరణకు గురైన మహిళా ఆర్మీ అధికారుల విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో వారిని సర్వీసు నుంచి విడుదల చేయవద్దని, వారి సేవలను దేశం ఉపయోగించుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ఈ మేరకు శుక్రవారం జరిగిన విచారణలో ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. మహిళా ఆర్మీ అధికారులకు శాశ్వత కమిషన్ నిరాకరించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా, దేశ సరిహద్దుల్లో నెలకొన్న సున్నితమైన పరిస్థితులను పరోక్షంగా ప్రస్తావిస్తూ, "వారు తెలివైన అధికారులు. వారి సేవలను మీరు వేరే చోట ఉపయోగించుకోవచ్చు. ఇది కోర్టు చుట్టూ తిరగాల్సిన సమయం కాదు. దేశానికి సేవచేయడానికి వారికంటూ మంచి స్థానం ఉంది. వారి స్థైర్యాన్ని దెబ్బతీయవద్దు" అని ధర్మాసనం హితవు పలికింది.

## ఎన్టీఆర్ వీరాభిమాని అవునూరి జయరాజ్ కన్నుమూత..



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మే 9:వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన ఎన్టీఆర్ వీర అభిమాని, టిడిపి సీనియర్ నాయకులు అవునూరి జయరాజ్ అనారోగ్య కారణాలతో మృతిచెందారు. ఉపాధి నిమిత్తం పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో స్థిరపడగా, ఎన్టీఆర్ రాజకీయాలకు ఆకర్షితుడై, టిడిపిలో 1983 నుండి ప్రస్తుత చంద్రబాబు క్రియాశీలక రాజకీయాలలో పాల్గొంటూ, టిడిపి సేవా కార్యక్రమంలో పాల్గొంటూ, ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన నాయకుడని, ఆర్థిక స్థోమత లేక ఎమ్మెల్యే కు ఎదగాలేకపోయాడని, జయరాజు అనారోగ్యంతో మరణించడం తీవ్రంగా కలిసివేసిందని, చల్లూరు గ్రామంలోని మిత్రులు, కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తపరిచారు.

## రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెసుకు బుద్ధి చెప్పాలి

### - మాజీ మంత్రి కె టి ఆర్



తల్లాడ, మే 09 (తెలంగాణ పత్రిక)స్థానిక సంస్థలకు ఎప్పుడు ఎన్నికలు జరిగినా రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు మాజీ మంత్రి కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామం లో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ దివంగత రాయల వెంకట శేషగిరి రావు కాంస్య విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. అబద్ధపు వాగ్దానాలతో అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాలలో విఫలమైందని అన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టటానికి సిద్ధంగా ఉన్నారన్నారు, మిట్టపల్లి గ్రామానికి వచ్చిన కేటీఆర్ కి అభిమానులు గజమాల, భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి, ఘన స్వాగతం ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీగా పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కవి సమ్మేళనంలోరాధాకృష్ణ చారి



తెలుగు భాషకు పట్టాభిషేకం పేరుతో హైదరాబాద్ త్యాగరాయ గానసభలో గురువారం నిర్వహించిన కవి సమ్మేళనంలో ఆసిఫాబాద్ కవులసంగం ప్రచార కార్యదర్శి. ప్రాముఖ కవి రచయిత జర్నలిస్ట్ చిలుకూరి.రాధాకృష్ణ చారి కవిత గానం చేసి ప్రముఖు కవులచే ప్రశంసలు అందుకున్నారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటీకాల పురుషోత్తం ,లక్ష్యసాధన సమితి చైర్మెన్ ప్రజ్ఞరాజ్ తెలుగుభాష చైతన్య సమితి అధ్యక్షులు బడే సాబ్. లు శాలువా పులమాల జ్ఞాపిక ప్రశంస పత్రముతో ఘనంగా సన్మానించారు,రాధాకృష్ణ ను.ట్రస్మా వర్కింగ్ ప్రెసిడెంట్ దిక్కొండ సంజీవ్ పాఠశాల కరస్పాండెంట్ తఫీమ్ రామచందర్ తదితరులు అభినందించారు.

## గంజాయి నిర్మూలన కోసం పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలి :- జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు

జిల్లాలో గంజాయి నిర్మూలనలో కోసం వేయింగ్ మిషన్స్ ని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు జిల్లా పోలీసు అధికారులకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో గంజాయి, ఇతర నిషేధిత మాదకద్రవ్యలు పూర్తిగా నిషేధించేందుకు జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు. యువత, ప్రజలు గంజాయికి అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసగా మారితే, గంజాయి సరఫరా విక్రయం చేసినట్లు తెలిస్తే వారి వివరాలను 8712670551 నెంబర్ లేదా డయాల్ 100 కు కాల్ చేసి తెలియజేయాలని అన్నారు. గంజాయి రహిత జిల్లా కోసం అధికారులు ప్రజలు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఇన్స్పెక్టర్ బుద్ధే రవీందర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ పాల్గొన్నారు



# మెరుగైన స్థానిక పాలన కోసం

# గ్రామసభల బలోపేతం

### జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్



తెలంగాణ పత్రిక ( కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా) ప్రతినిధి: మెరుగైన స్థానిక పాలన కోసం గ్రామ సభలను బలోపేతం చేయడం జరుగుతుందని జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్ తెలిపారు. భారత ప్రభుత్వం పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ సహకారంతో డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, సమాచార హక్కు, గ్రామసభ కోసం సామర్థ్య నిర్మాణంపై పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ భాగస్వామ్యంతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లాహౌశిక్షణ కేంద్రంలో పంచాయతీ కార్యదర్శుల కోసం నిర్వహించిన 2 రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 ప్రకారం గ్రామ సభ యొక్క పాత్ర, మెరుగైన స్థానిక పాలన కోసం ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలనను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం, స్వచ్ఛందంగా సమాచారం వెల్లడించడం ద్వారా పారదర్శకతను ప్రోత్సహించడం, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక బృందాలు, పౌర సమాజ సంస్థలతో సమన్వయంతో గ్రామ సభలను బలోపేతం చేయడం, మహిళా స్నేహపూర్వక గ్రామ పంచాయతీలను ప్రోత్సహించడం, మహిళా సాధికారత, బాలల సంరక్షణకు సంబంధించిన ముఖ్యమైన చట్టాలు వంటి అంశాలపై శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. మొదటి రోజు కార్యక్రమంలో గ్రామ పంచాయతీ స్థాయిలో పారదర్శకతను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం-2005, పంచాయతీ కార్యదర్శి పాత్ర, గ్రామ సభసమాచార హక్కువంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారని, ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలన ప్రాముఖ్యత, మహిళా గ్రామ సభలు, గ్రామ సభ నిర్వహణలో పంచాయతీ కార్యదర్శి పాత్ర , వివిధ శాఖలు, స్వయం సహాయక బృందాలు, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకోవడానికి అవసరమైన వ్యూహాలపై చర్చించడం జరిగిందని తెలిపారు. అనంతరం మహిళా గ్రామ సభల ద్వారా మహిళా, శిశు-స్నేహపూర్వక గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేకంగా దృష్టి సాధించాలని తెలిపారు. 2వ రోజు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులకు సమాచార భాగస్వామిగా పంచాయతీ కార్యదర్శి పాత్ర, మహిళా ప్రజా ప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించడానికి అందించే సహాయం అంశాలపై బృంద చర్చలు జరిగాయని తెలిపారు. గ్రామ సభను బలోపేతం చేయడంలో వివిధ భాగస్వాముల పాత్ర, మహిళా గ్రామ సభల కోసం ప్రజలను సమీకరించే వ్యూహాలు, గ్రామ పంచాయతీ స్థాయిలో సమాచార హక్కు అమలు ద్వారా పారదర్శకత, బాలల హక్కులపై నిపుణులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 35 మంది పంచాయతీ కార్యదర్శులు, రిసోర్స్ పర్సన్స్ వి.మహేందర్ రెడ్డి, సిహెచ్.రిషి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

# అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నార్సింగి మే 09 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలో లబ్దిదారుడి కి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మెదక్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు.గ్రామానికి చెందిన జంగర్ల రామకృష్ణ ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందాడు.సిఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా ఆయనకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారం తో చెక్కు మంజూరు కాగా గోవర్ధన్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు లబ్ధి దారుడి కి అందజేశారు.ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ,ఎమ్మెల్యే రోహిత్ ఎల్లప్పుడూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తారని,పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. చెక్కును మంజూరు చేయించి నందుకు రామకృష్ణ ఎమ్మెల్యే కు, సహాయ సహకారాలు అందించిన గోవర్ధన్, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం భారత్,తాళ్ల పెద్ద కృష్ణ గౌడ్,గజ్వేల్లి లక్ష్మీ నరసింహులు,తాళ్ల చిన్న కృష్ణ గౌడ్,మాజీ ఉ పసర్పంచ్ సిహెచ్ బాలాజీ,కందరి చిన్నబాబు,సిహెచ్ బాబు,సిహెచ్ వెంకటేష్,పోతని శ్రీనివాస్ యూత్ సభ్యులు బాలకృష్ణ గౌడ్ నాగుల గారి అశోక్ గౌడ్,ఎన్ సత్యం,చర్కం మల్లేశం,పోకల యాదగిరి,సింగం సత్యనారాయణ,ర్యాల నర్సింలు,చింతల చంద్రం,శ్రీరామ్ సంతోష్ శ్రీరామ్ యాదగిరి,గజ్వేల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

## సెలంగై నాదం లో భాగంగా తమిళనాడుకు బయలుదేరిన ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం

### డైరెక్టర్ ప్రముఖ ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 09 :- బోథ్ నియోజకవర్గం లోని ఇచ్చోడ మండలం దుబార్ పేట గ్రామానికి చెందిన ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘానికి తమిళనాడు నుండి పిలుపు రావడంతో శుక్రవారం రోజు కళాకారులు తమిళనాడుకు బయలుదేరడం జరిగింది... ఈ సందర్భంగా ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ..... తమిళనాడు రాష్ట్రం తంజావూరులో నిర్వహించనున్న సెలంగై నాదం అనే కార్యక్రమాన్ని ఎస్ జెడ్ సి సి వారు నిర్వహించగా మా ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘానికి ఈ కార్యక్రమంలో గుస్సాడీ కొమ్ముకోయ నృత్యాన్ని ప్రదర్శించడానికి ఆహ్వానంపలికారనీ ఈ కార్యక్రమంలో మా ప్రదర్శనలు ఇవ్వడానికి ముందు ఇచ్చోడలో గల కే బీ కాంప్లెక్స్ లో కొమరం భీమ్ విగ్రహానికి నివాళులు అర్పించి బయలుదేరామని తెలిపారు... కార్యక్రమంలో ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్ కార్యదర్శి కాత్లే ఆనంద్ రాము రాజేంద్రప్రసాద్ లింగు జలంధర్ దేవురావు పవన్ సందీప్ పవన్ లక్ష్మణ్ చరణ్ ఉదయ్ అక్షయ్ భీమ్రావు తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంతాల్లోని

# పరిస్థితుల పై అవగాహన కార్యక్రమం

### - ఎస్ ఆర్ యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థులు

### - పి ఆర్ ఏ పార్టిసిపేటరీ రూరల్ అప్రైసల్



హుజురాబాద్ మే 09 (తెలంగాణ పత్రిక):ఎస్ ఆర్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థులుహౌహౌజమ్మికుంట మండలంలోని అబాది జమ్మికుంట గ్రామంలో పిఆర్ఏ (పార్టిసిపేటరీ రూరల్ అప్రైసల్ ) అనేదిహౌహౌగ్రామీణ ప్రాంతాల్లోని పరిస్థితుల గురించి తెలుసుకోవడానికి ఒక విధానం. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మాట్లాడుతూ ప్రజల జీవన విధానాలు, వ్యవసాయ పద్ధతులు, వనరులు, గ్రామ సమస్యలు, పరిష్కార మార్గాల పై గ్రామ ప్రజలతో, రైతులతోహౌహౌమమేకమై వారి వ్యవసాయ పద్ధతులను తెలుసుకోవడం జరిగింది. రైతులకు ఆధునిక వ్యవసాయం ఎలా చేయాలి,బాగుంటుంది, పంట లోని లాభాల గురించి తెలియజేయడం జరిగింది. రైతులను అడగగా రైతులు తెలియని వాటి గురించి రైతులు ఏ పంట వేయాలి ఎలా సాగు చేయాలని తెలియజేశారని రైతులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామం యొక్క చిత్రపటాన్ని వేసి రైతులకి ఆ గ్రామ సదుపాయాల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది.దీనితోపాటు సోషల్ మ్యాపింగ్, రిసోర్స్ మ్యాపింగ్,మొబిలిటీ మ్యాపింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవీనా, శృతి. , అఖిల, భావనా, మనస్వి, పూజితా, సింధు, పి.భావనా, స్నేహా, ప్రణవి, శ్రేష్మ , రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుండె వారి పెళ్లి కి ముఖ్య అతిధిగా మాజీ శాసనసభ్యులు తాటికొండ రాజయ్య





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 9 (తెలంగాణ పత్రిక)హైదరాబాద్ ఉప్పల్ లోని మహంకాళి శైలేజా ఫంక్షన్ హాల్ లో చి.మనోహర్ – చి.ల.సౌ స్వప్న గార్ల వివాహ వేడుకలో ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని నూతన వధూ, వరులకు శుభాకాంక్షలు తెలిపి దీవించి ఆశీర్వదించారు, ఈ కార్యక్రమం లో గుండె అశోక్ గుండె సాయిలు గుండె బాలనర్సింహ గుండె రాజు మాధురి కుమార్ నాగారం వెంకటేష్ గుండె మహేష్ గుండె పూనెందర్ ఒక్కసు నరేందర్ తదితరులు పాల్గొన్నారు,

## మట్టి తవ్వకాలకు అనుమతులు తప్పనిసరి తీసుకోవాలి....



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 09 :- గ్రావెల్ అనుమతి కోసం దరఖాస్తు చేసుకొనేవారు మొదటి గ్రావెల్ మట్టి / గ్రావెల్ ఉన్న ప్రదేశమును వెతికి మండల సర్వేయర్ లైసెన్స్ సర్వేయర్ తో స్కెచ్ గీయించుకొని, పాస్ బుక్, ఆధార్ లతో గ్రావెల్ అనుమతి కోసం ఉప సంచాలకులు గనులు భూగర్భ శాఖ, నిజామాబాద్ కి ఆన్ లైన్ (మైన్స్. తెలంగాణ. గవర్నమెంట్.ఇన్) లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. అట్టి ధరఖాస్తు ను పరిశీలించి సర్వే మరియు తనిఖీ చేసి తగు ప్రతిపాదనలు సంచాలకులు గనులు మరియు భూగర్భ శాఖ ఆదిలాబాద్ ఉప సంచాలకులకు పంపించడం జరుగుతుందని, ఉప సంచాలకులు తాత్కాలిక గ్రావెల్ కి అనుమతిస్తారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు



సత్తుపల్లి, మే 09 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి పట్టణంలో గల రాణి సెలెబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం జరిగిన కిష్టారం సీనియర్ నాయకులు నరుకుళ్ల అప్పారావు కుమారుడి వివాహ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి పట్టణ, సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ ప్రజల కొరకు నక్సలైట్ల నెత్తుటి దాహానికి బలైన వీరుడు జవాన్ తిక్క సందీప్ -ఈటల రాజేందర్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మే 9 (తెలంగాణ పత్రిక)ఛత్తీస్ ఘడ్ కర్రె గుట్టలో మావోయిస్టుల తో జరిగిన పోరులో వీర మరణం పొందిన జవాన్ సందీప్ అంతిమ సంస్కార కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ మేడ్చల్ నియోజకవర్గ కంటేస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి సుదర్శన్ రెడ్డి,ఒకవైపు ముష్కర దాయాది దేశం పాకిస్తాన్ వంటి దేశాలతో పోరు సలుపుతున్న భారతదేశం మరొకవైపు దేశంలో రాజ్యాన్ని,రాజ్యాంగాన్ని సవాల్ విసురుతూ తుపాకీ ద్వారానే రాజ్యాధికారం అంటున్న నక్సలైట్ల చేతిలో బలి కావడం బాధను కలిగిస్తుంది అని వారు విచారం వ్యక్తం చేశారు.



# సంపాదకీయం

## సుంకాల

## సంప్రదింపులు- రైతాంగం

ఆర్థిక శాస్త్రంలో ప్రాథమిక స్థాయి పాఠ్యపుస్తకాలు 'లోపరహితమైన' పోటీ అనే పూర్తి ఊహాజనితమైన భావనతో ప్రారంభిస్తాయి. సాంప్రదాయ ఆర్థిక శాస్త్రవేత్తలు దీనికి భిన్నంగా ఉండే 'స్వేచ్ఛా పోటీ' అనే భావనను ఉపయోగిస్తారు. మార్క్స్ కూడా దీనినే వాడాడు. సమానమైన నైపుణ్యం కల పనికి సమాన వేతనం, ఏ రంగంలోనైనా సమానమైన లాభాల రేటు ఉండేదే స్వేచ్ఛా పోటీ అని వివరిస్తారు. ఇది ఆచరణలో సాధ్యం కావాలంటే కార్మికులు స్వేచ్ఛగా ఎక్కడికైనా పోగలిగిన పరిస్థితి, పెట్టుబడి కూడా ఎక్కడికైనా సంచరించగల పరిస్థితి ఉండాలి. ఈ రెండింటికీ తోడుగా 'సున్నా లాభాలు' ఉన్నప్పుడు అది 'లోపరహిత పోటీ' అవుతుంది. ఇది సాధ్యపడాలంటే ఏ రంగంలో లాభాలు వస్తున్నాయో ఆ రంగంలోకి ఎందరైనా పెట్టుబడిదారులు అదనంగా ప్రవేశించగలిగే పరిస్థితి ఉండాలి. అలా అందరూ ప్రవేశించగానే ఆ రంగంలో లాభాలు సున్నా అయిపోతాయి. అదనంగా పెట్టుబడిదారులు ప్రవేశించగలగడం అంటే పెట్టుబడి దారీ వర్గంలోకి ఎందరైనా స్వేచ్ఛగా ప్రవేశించగల వీలు ఉండాలి. అంటే కార్మికులు కూడా పెట్టుబడిదారులుగా మారిపోయి లాభాలు వచ్చే రంగంలోకి ప్రవేశించగలగాలి. 'లోపరహిత పోటీ' ఉండాలంటే 'లోపరహితమైన సామాజిక చలనం (ఒక వర్గం నుండి మరొక వర్గంలోకి– ఉదాహరణకు కార్మికవర్గం నుండి పెట్టుబడిదారీ వర్గంలోకి) ఉండాలి. మరోలా చెప్పాలంటే వర్గాలే లేని సమాజం అయివుండాలి. ప్రస్తుత స్థితిలో అది ఊహాజనితమైన స్థితే ఔతుంది. ఈ లోపరహిత పోటీకి కొన్ని ప్రశస్తమైన లక్షణాలు ఉన్నాయి. అందుచేత అటువంటి లోపరహిత పోటీ అనేదే గనుక నెలకొంటే ఆ పోటీ ఫలితంగా నిర్ణయించబడిన ధరల స్థాయి నుండి దారి తప్పడం ఎంతమాత్రమూ మంచిది కాదు. అయితే కొత్త అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను రూపొందించేటప్పుడు ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యు.టి.వో) ప్రపంచంలో లోపరహిత పోటీ నెలకొని ఉంది అన్న ఊహాజనితమైన నిర్ధారణతో ప్రారంభించింది. అప్పటికి ఉన్న ధరల నుండి దారి మళ్ళడాన్ని ఎంతమాత్రమూ అనుమతించకూడదని ఆదేశించింది. ఏ దేశంలోనైనా సరుకులను ఉత్పత్తి చేసే వారికి గనుక మద్దతు ధరలను గ్యారంటీ చేస్తే అది లోపరహిత పోటీ ఉన్న వాణిజ్యాన్ని దారి మళ్ళిస్తుంది కనుక అటువంటి మద్దతును ఏ దేశమూ అందించకూడదని ఆదేశించింది. అదే సమయంలో అదే ఉత్పత్తిదారులకు నగదు బదిలీ వంటి రూపాలలో మద్దతును అందిస్తే అది లోపరహిత పోటీని ఏ విధంగానూ ప్రభావితం చేయదని చెప్తూ అటువంటి నగదు బదిలీలను మాత్రం అనుమతించింది. ఈ విధమైన నిబంధన పూర్తిగా అర్ధరహితం. ఈ నాటి వాస్తవిక ప్రపంచంలో గుత్త పెట్టుబడిదారుల లాభాలను నియంత్రించాలంటే వారు ఆర్జించే లాభాల రేటు మీద పరిమితులను విధించి అమలు చేయాలి. ఆ విధంగా గుత్త పెట్టుబడిదారుల లాభాల మీద నియంత్రణ అమలు చేయడం డబ్ల్యు.టి.వో దృష్టిలో సరుకుల ధరలను, వాణిజ్యాన్ని దెబ్బ తీసే వ్యవహారంగా పరిగణించబడుతోంది. ఆ పేరుతో గుత్త పెట్టుబడిదారుల మీద ఎటువంటి నియంత్రణలనూ అది అనుమతించదు. ప్రస్తుతం ప్రపంచంలో 'లోపరహిత పోటీ' నెలకొని వుందన్న అర్ధం లేని ప్రాతిపదిక మీద డబ్ల్యు.టి.వో వ్యవహరిస్తోంది. ఈ పేరుతో అనేక మూడవ ప్రపంచ దేశాల మీద తన నిబంధనలను రుద్దుతోంది. ఆ దేశాలకు వాస్తవం ఏమిటో తెలిసినా, వాటిని బెదిరించడంతో అవి ప్రశ్నించలేని స్థితిలో తలొగ్గుతున్నాయి. ఈ నిబంధనల పర్యవసానంగా చిన్నరైతుల వ్యవసాయం ప్రమాదంలో పడుతోంది. సంపన్న పెట్టుబడిదారీ దేశాలు తమ రైతులకు చాలా భారీ మొత్తంలో సబ్సిడీలు అందిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఈ సబ్సిడీలు రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను కల్పించే రూపంలో కాకుండా నేరుగా నగదును బదిలీ చేసే పద్ధతిలో రైతులకు అందుతున్నాయి. యూరోపియన్ యూనియన్ దేశాలలో, అమెరికాలో రైతులకు అందించే నగదు వాళ్ళు పండించే పంట ధరలో దాదాపు సగం మేరకు ఉంటుంది. జపాన్ లోనైతే దాదాపు రైతు ఉత్పత్తి చేసే పంట మొత్తం విలువ ఎంతో అంత నగదు బదిలీ వారికి చేస్తున్నారు. ఇంతింత భారీ సబ్సిడీలు ఇవ్వడాన్ని డబ్ల్యు.టి.వో తప్పు పట్టదు. ఆ విధమైన నగదు బదిలీలు వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణయంపై ఎటువంటి ప్రభావాన్నీ చూపబోవు అన్నది దాని వాదన. కాని ఇండియా వంటి దేశాల్లో ప్రభుత్వం రైతులకు మద్దతు ధరను ఇస్తుంది. అంటే రైతుల పంటల ధరలు ఒకానొక స్థాయికన్నా దిగువకు పడిపోకుండా తానే ఆ పంటలను ప్రకటించిన ధరకు కొనుగోలు చేస్తుంది. లేదా తాను ప్రకటించిన ధరకే కొనుగోలు చేయాలని ఆదేశిస్తుంది. ఇటువంటి మద్దతు విధానాన్ని డబ్ల్యు.టి.వో అభ్యంతర పెడుతుంది. ఇది ప్రభుత్వం ధరల నిర్ణయంలో అనవసరంగా జోక్యం చేసుకోవడమేనంటుంది. కావాలంటే భారతదేశంలో కూడా అమెరికాలో మాదిరిగా రైతులకు నేరుగా నగదు బదిలీ చేసుకోవచ్చును తప్ప మార్కెట్ ధర ఎంత ఉండాలో నిర్ణయించడంలో ప్రభుత్వం జోక్యం చేసుకోకూడదు అంటుంది. సిద్ధాంతంగా చూస్తే డబ్ల్యు.టి.వో వాదనలో తప్పు లేదు. కాని ఆచరణలో చూస్తే అమెరికాలో కొన్ని వేలమంది మాత్రమే రైతులు ఉన్నారు. కాని భారతదేశంలో కోట్లాదిమంది రైతులు ఉన్నారు, ప్రతీ రైతు ఇంటికీ నేరుగా నగదు ను అందించడం ఆచరణలో సాధ్యమయ్యేది కాదు. కనీస గిట్టుబాటు ధర అమలయ్యేలా చూడడమే ఆచరణలో సాధ్యపడుతుంది. ఇటువంటి మద్దతు ధర విధానాన్ని వ్యతిరేకించడం అంటే సారాంశంలో ఇండియా వంటి దేశాలలో రైతాంగానికి ప్రభుత్వ మద్దతు ఏ రూపానా లేకుండా చేయడమే. వాణిజ్య పంటలను పండించే రైతుల విషయంలో ఇప్పటికే జరిగింది ఇదే. గతంలో కాఫీ, రబ్బరు, కొబ్బరి తదితర పంటలను పండించే రైతుల ప్రయోజనాల రక్షణ కోసం కాఫీ బోర్డు, కాయిర్ బోర్డు, టీ బోర్డు, రబ్బరు బోర్డు వగైరా సంస్థలను ప్రభుత్వం ఏర్పరచింది. ఇది నయా ఉదారవాద విధానాలు ప్రవేశించక మునుపు పరిస్థితి. ఆ కాలంలో ఈ వాణిజ్య పంటల ధరలు అంతర్జాతీయ మార్కెట్‌లో పతనమైతే ఈ బోర్డులు రంగంలోకి దిగి ఆ సరుకులను ప్రకటించిన ధరలకు కొనుగోలు చేసేవి. వాటిపై సుంకాల రేట్లను కూడా అందుకు అనుగుణంగా సవరించేవి. కాని నయా ఉదారవాద విధానాలు వచ్చాక ఆ బోర్డులన్నీ రద్దయ్యాయి. వాణిజ్య పంటలకు ఇప్పుడు ఏ విధంగానూ ప్రభుత్వం రక్షణ కల్పించడం లేదు. రక్షణ కరువైనందువల్ల అనేకమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. స్వతంత్ర భారత దేశంలో నయా ఉదారవాద విధానాలు అమలు కావడం మొదలయ్యే వరకూ రైతుల ఆత్మహత్యల ఉదంతాలు మనం వినలేదు. ఇప్పుడు మోడీ ప్రభుత్వం ఆహార పంటలకు కూడా మద్దతు ధర విధానాన్ని నిలుపు చేయాలని భావిస్తోంది. గతంలో తెచ్చిన నల్ల చట్టాల సారాంశం ఇదే. కాని రైతాంగం ప్రతిఘటనతో ఈ విషయంలో ముందడుగు వేసే ధైర్యం ఇంతవరకూ చేయడలేకపోతున్నది. కాని ప్రభుత్వం మద్దతు ధర విధానాన్ని రద్దు చేసే ఆలోచనను మాత్రం విడనాడలేదు. ఇప్పుడు ట్రంప్ ముందుకు తెచ్చిన సుంకాల విధానంతో ఈ సమస్య తక్షణ ఎజండాగా మారింది. ట్రంప్ ఇండియాపై విధించిన అధిక సుంకాలకు జవాబుగా ఇండియా కూడా అమెరికా మీద అధిక సుంకాలను విధించి వుంటే దేశంలోని రైతులకు పెద్ద సమస్య ఉండేది కాదు. మీద ఇప్పుడున్న సుంకాలను తగ్గించడానికి సూత్రప్రాయంగా ఒప్పుకున్నట్టే. అప్పుడు రైతుల వ్యవసాయోత్పత్తులకు ఇప్పుడు ఉన్న రక్షణ ఇక ముందు కాలంలో ఉండదు. భారీ ప్రభుత్వ నగదు బదిలీ అండతో అమెరికన్ రైతులు తమ ఉత్పత్తులను మన దేశానికి తెచ్చి ఇక్కడ చాలా తక్కువ రేట్లకు అమ్మగలుగుతారు. ఆ స్థాయికి మన రైతులూ తమ ఉత్పత్తుల ధరలను తగ్గించుకోక తప్పనిసరి పరిస్థితి వస్తుంది.

# నాలుగు నెలల్లో యాతాలకుంట టన్నెల్ పూర్తి చేయాలి

- ఐదు నియోజకవర్గాలకు ఈ సంవత్సరమే సీతారామ ద్వారా సాగునీరు
- యాతాలకుంట సీతారామ సొరంగ కాలువ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల...
- ఈ పంటలు సీజన్ కల్లా సత్తుపల్లి , వైరాకి గోదారి జలాలు
- అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల





సత్తుపల్లి, మే 09 (తెలంగాణ పత్రిక):సీతారామ ఎత్తిపోతల పథకం యాతాలకుంట టన్నెల్ పనులు నాలుగు నెలల్లోహొపూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం సత్తుపల్లి మండలం యాతాలకుంటలో సీతారామ ప్రాజెక్టు క్రింద నిర్మిస్తున్న యాతలకుంట సొరంగ కాలువ నిర్మాణ పనులను పరిశీలించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ లు ముజమ్మిల్ ఖాన్, జితేష్ వి. పాటిల్ లు, అశ్వారావుపేట, సత్తుపల్లి ఎమ్మెల్యే లు జారే ఆదినారాయణ, మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి, సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా మెయిన్ కెనాల్, 3 పంప్ హౌస్ లు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకున్నామని, రాజీవ్ లింక్ కెనాల్ ఏర్పాటు చేసుకొని రాబోయే వానాకాలం దుమ్ముగూడెం ఆనకట్టకు గోదావరి నీరు రాగానే వైరా ప్రాజెక్టుకు, పినపాక నియోజకవర్గం తుమ్మలపల్లి వద్ద మారేడుపాక ఎత్తిపోతల పథకం ప్రారంభించి 25 వేల ఎకరాల ఆయకట్టు, కొత్తగూడెం నియోజకవర్గంలో యూటిలు ఏర్పాటు చేసుకొని అన్ని చెరువులకు నీళ్ళు వదిలేటట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. సత్తుపల్లి ట్రంక్ టన్నెల్ 1.8 కిలోమీటర్లకు గాను 1.2 కిలో మీటర్లు పూర్తయిందని, పెండింగ్ ఉన్న 600 మీటర్ల పనులు 4 నెలల్లో పూర్తి చేయాలని, అవసరమైతే మరో నిచ్చెన పెట్టుకోవాలని, అప్పటి లోపు అవసరమైన అక్వాడెట్ లు, ఇతర నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు. శాసనసభ్యులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన భూ సేకరణ చేపట్టాలని అన్నారు. వానాకాలం పంట సమయంలో గోదావరి జలాలు రైతులకు ఉపయోగపడాలని, ప్రభుత్వం రాజీవ్ కెనాల్, యాతాలకుంటపై చేసిన ఖర్చు సద్వినియోగం కావాలని అన్నారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలు సస్యశ్యామలం కావాలనే ఆకాంక్షతో ఈ ప్రాజెక్టు చేపట్టామని, దీనిని పూర్తి చేయాలని అన్నారు. సత్తుపల్లి, పినపాక, మధిర, వైరా, అశ్వారావుపేట నియోజకవర్గాలకు ఈ సంవత్సరమే సాగునీరు అందాలని అన్నారు. వైరా ప్రాజెక్టు క్రింద లక్ష 30 వేల ఎకరాల ఆయకట్టుహొస్థిరీకరణ జరుగుతుందని అన్నారు. నాగార్జునసాగర్ నీళ్లు రాకపోయినా రైతులకు ఇక ఇబ్బంది ఉండదని అన్నారు. సీతారామ ప్రధాన కాలువ శుభ్రం చేయాలని, నీరు వదిలితే త్వరగా వైరా ప్రాజెక్టులోకి నీళ్లు వెళ్లేలా చూసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి సమస్యలు వచ్చిన కలెక్టర్ దృష్టికి తీసుకొని పోవాలని అన్నారు. ప్రతి సమస్య వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అటవీ అభ్యంతరాలు, భూసేకరణ, లీగల్ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలోహొఇరిగేషన్ సిఇ ఏ. శ్రీనివాస రెడ్డి, ఎస్ఇ ఎస్. శ్రీనివాస రెడ్డి, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసా చారి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, అధికారులు, కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు, తోట సుజాల రాణి, గాద చెన్నకేశవ రావు, దోమ ఆనంద్, రవి, బత్తుల భరత్, మల్లూరు దిలీప్, చెవులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు బైక్ యాక్సిడెంట్ అయిన వ్యక్తులను పరామర్శించిన సమాజసేవకుడు తూడి లచ్చన్న

కొడిమ్యాల(తెలంగాణ పత్రిక, మే,09)జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమలికొండ గ్రామానికి చెందిన ముత్యం శ్రీనివాస్, కి కొద్ది రోజుల క్రితం బైక్ యాక్సిడెంట్ కావడంతో కాలు విరగడం జరిగింది విషయం తెలుసుకున్న సమాజసేవకుడు తూడి లచ్చన్న, వాళ్ల నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగిందిమల్యాల మండలంమల్యాల పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సహకారం మల్యాల పట్టణానికి చెందిన ముదిరాజు పెద్దమ్మతల్లి దేవాలయం పునర్నిర్మాణం చేస్తున్నారు గుడి నిర్మాణానికి తుడి లచ్చన్న, ముదిరాజ్ సామాజిక వేత్త దేవాలయ నిర్మాణానికి 20,000 రూపాయల ఆర్థిక సహకారం అందించారు ఇట్టి కార్యక్రమంలో మల్యాల గ్రామం ముదిరాజ్ సంఘం సభ్యులు నాయకులు బొట్ల ప్రసాద్, కూనవేణి రాజశేఖర్, టిఎల్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.కొడిమ్యాల్ మండలానికి చెందిన సుంకేపాక చరణ్, ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో తలకి దెబ్బ తగలడంతో వారి కుటుంబ సభ్యులను తూడి లచ్చన్న, పరామర్శించి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తూడి లచ్చన్న యువ సేన సభ్యులు పాల్గొనడం జరిగింది.లిమల్యాలలిమల్యాల మండల కేంద్రంలో వినయ్ సాగర్, కి కొద్దిరోజుల క్రితం యాక్సిడెంట్ అయిందని తెలిశాక వాళ్ళ ఇంటికి వెళ్లి ఆరోగ్య విషయాలు అతని బాగోగులు తెలుసుకున్న సమాజసేవకుడు తూడి లచ్చన్న, ఈ కార్యక్రమం లో తూడి లచ్చన్న యువసేన సభ్యులు పాల్గొన్నారు.









# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ పిలుపు.



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 9: నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని మే 20వ తేదీన కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె జరుగుతుందని దీని జయప్రదం కై జిల్లాలోని సంఘటిత,,అసంఘటిత కార్మిక లోకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ శుక్రవారం పిలుపునిచ్చారు. కరీంనగర్ లోని బైపాస్ రోడ్ లో గల సిమెంట్ గోదాం వద్ద ఏఐటీయూసీ ముద్రించిన సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్ ను శుక్రవారం హమాలీ కార్మికులతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు అయినా శ్రమిస్తున్న ప్రజల జీవితాల జీవన ఉపాధి పై తన కార్పోరేట్ కుతంత్రాలు అమలు చేయాలని ప్రయత్నిస్తుందని దీనివల్ల దేశంలో పేదరికం,ఆకలి, పోషకాహార లోపం,నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 44 లేబర్ కోడ్లను సంస్కరించి కార్మికుల పని పెంచారని 8 గంటలు ఉన్న పని గంటలకు 12 గంటలుగా మార్చారని దీనిని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేబర్ కోడులు అనేవి శ్రామిక ప్రజలపై బానిసత్వం విధించే బ్లూ ప్రింట్ లాంటివని సంఘంలోని కార్మికులకు సంబంధించిన అన్ని హక్కులు కార్మికుల నుండి లాక్కుంటున్నారని పని గంటలు,కనీస వేతనాలు, సామాజిక భద్రత పని పరిస్థితులకు సంబంధించిన అన్ని ప్రాథమిక హక్కులను తీవ్రమైన సవాలుగా పరిగణించబడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో సిమెంట్ గోదాంహమాలీ అధ్యక్షులు జంగం తిరుపతి ఉపాధ్యక్షులుబాగోతం వీరయ్య, నాయకులు నన్నవేని శ్రీనివాస్, ననవేని కొమరయ్య, పల్లెర్ల రాములు గౌడ్, ముత్యాల శ్రీనివాస్, దానవేని కొమరయ్య,బోయిని ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ధనుంజయ రెడ్డి ఇంటిలో పోలీసుల సోదాలపై సిరిసిల్లలో జర్నలిస్టుల నిరసన

సిరిసిల్ల టౌన్ మే 9:తెలంగాణ పత్రిక :పాత్రికేయుల పట్ల ఏపీ పోలీసులు బెదిరింపులకు దిగడాన్ని నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు కదం తొక్కారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై ఏపీ పోలీసులు విజయవాడలో ఎలాంటి నోటీసులు లేకుండా సోదాలు చేయడం గర్హనీయమని పేర్కొన్నారు. సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించి అనంతరం ఆర్డిఓకు వినతి పత్రాన్ని అందజేశారు. పాత్రికేయులను బెదిరించే ధోరణిలో పవిత్రమైన పాత్రికేయ వృత్తిలో ఉన్న ధనుంజయ రెడ్డి ఇంటికి వెళ్లి సోదాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిరిసిల్ల జర్నలిస్టులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ ధోరణి పత్రికా స్వేచ్ఛను హరించేట్లుగా ఉందని పేర్కొంటూ భవిష్యత్తులో పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే ఎలాంటి చర్యనైనా తీవ్రంగా ప్రతిఘటిస్తామని, మళ్లీ ఇలాంటివి జరగకుండా కట్టడి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కరుణాల భద్రాచలం ఊరడి



మల్లికార్జున్, టీవీ నారాయణ కాంభోజ ముత్యం, రాచ లక్ష్మణ్, సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుల జయంత్ కుమార్, ఆడెపు మహేందర్, రాపల్లి సంతోష్ కుమార్, పాలమాకుల శేఖర్, కాశీనాథ్.చిటికెన జగదీష్ చిలక సత్యనారాయణ పరకాల ప్రవీణ్

# నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా



కల్లూరు, మే 09 (తెలంగాణ పత్రిక):కల్లూరు డీఎన్ పీ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగిన కల్లూరు మండలం, రఘునాధగూడెంకు చెందిన కావటి సక్కుబాయ్ కుమార్తె వధువు శ్రీ సౌమ్య, వరుడు సాయి కుమార్ రెడ్డి వివాహ వేడుకలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు మండల, కల్లూరు పట్టణ, రఘునాధగూడెం, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భారత సైన్యానికి మద్దతుగా ప్రత్యేక పూజలు



రాయికల్ మే 9(తెలంగాణ ప్రతిక):ఆపరేషన్ సిందూర్ లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని నాగారం హనుమాన్ ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కశ్మీర్ లో పహల్గామ్ ఘటన తరువాత ప్రతి భారతీయునిలో ఆవేదనకు ప్రతీకారంగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ పైన భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించడం అనేది భారత్ శక్తి యుక్తులకు నిదర్శనమన్నారు. భారత సైనిక దళాలు 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలను విజయవం తంగా ధ్వంసం చేసిన నేపథ్యంలో వారికి భారతీయులు ప్రతి ఒక్కరు మద్దతు తెలుపాలన్నారు.ఇండియా– పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో భారత సైన్యానికి, భారత భూభాగానికి, దేశ ప్రజలకు ఎటువంటి నష్టం జరగకూడదని,ఈ యుద్ధంలో భారత్ ఘన విజయం సాధించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్,కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,కుర్మ మల్లారెడ్డి,ఎలిగేటి అనిల్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్, నాయకులు మచ్చ నారాయణ,గాజెంగి అశోక్, వాసం దిలీప్,చింతకుంట సాయికుమార్, వాసం ప్రసాద్,బొమ్మకంటి నవీన్, సుమన్,భరత్,మహేష్,పవన్,అశోక్, రంజిత్ అర్చకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


# పదవి విరమణ పొందిన హెూంగార్డు రామచంద్రం ఘనంగా సన్మానం



కురాయికల్ మే 9(తెలంగాణ ప్రతిక):జగిత్యాల జిల్లా రాయికల్ మండల పోలీస్ స్టేషన్ లో గత 34 సంవత్సరాలుగా నిర్విరమంగా విధులు నిర్వర్తించి వృత్తి నే తన ఇంటి పేరుగా మార్చుకున్న హెూంగార్డు రామచంద్రం ఇటీవల పదవి విరమణ చేసినఇటిక్యాల గ్రామంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో శాలువాల తో ఘనంగా సన్మానించారు... ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ హెూంగార్డు రామచంద్రం పదవి విరమణ చేసిన సందర్భంగా ఆయనకు జీతం లేనందున తన కుటుంబ బరువు బాధ్యతలు ఎక్కువ అవుతున్నందుకు, ప్రతి నెల పింఛన్ ఇవ్వాల్సిందిగా మా బీసీ సంఘాల తరపున ముఖ్యమంత్రి ని కోరుకుంటున్నామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు రొట్టె శ్రీధర్, కన్వీనర్ అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, కార్యవర్గ సభ్యులు, బీసీ సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు..

# గ్రామ సభల ద్వారా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళను ఎంపిక చేయండి

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 09) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో ఈ రోజు ఎంపీడీవో బి.జయశీల కు సిపిఎం పార్టీ మండల పక్షాన,వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులను జాబితా తయారుచేసి అధికారులు సర్వే చేయడం జరుగుతుంది. దీనివల్ల అసలైన అర్హుల పేర్లు లబ్ధిదారుల జాబితాలో రాకపోవడం చాలా దురదృష్టకరం. ప్రభుత్వం ఎంతో దూరదృష్టితో నిజమైన ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు పోతున్న తరుణంలో మండలంలో అవకతవకలు జరుగుతున్న సందర్భంలో అధికారులు దృష్టి పెట్టి భూములు ఉన్న వాళ్లకు, ఆస్తులు ఉన్నవాళ్లు కాకుండా ఏమీ లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను ఎంపిక చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను కమిటీల ద్వారా కాకుండా గ్రామాలలో ప్రజల మధ్య గ్రామసభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి నిరుపేదలకు న్యాయం చేయాలని పత్రికా ముఖంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, డిమాండ్ చేయడం జరుగుతుంది.



## సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 9 (తెలంగాణ పత్రిక):అన్నపురెడ్డిపల్లి : అశ్వారావు పేట నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టి పంపు గ్రామంలో సీతారామ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ చేనేత జౌళి మార్కెటింగ్ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ తో కలిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పర్స వెంకట్ పర్యవేక్షించారు. ఇరిగేషన్ అధికారుల ద్వారా సమాచారాన్ని సేకరించి అనుకున్న సమయానికి రైతులకు నిరంతందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన నాయకులు పరాంకుశం రాజా, మరిది వేణు, మరసకట్ల లాలు, బాలసాని శ్రీను, మండల నాయకులు వీరబోయిన నాగేశ్వరరావు దుబ్బాకుల రాము, ఊకె రామకృష్ణ, ముత్యాల చెన్నారావు, కొమరయ్య, పాల్గొన్నారు. ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ గుంటి పిచ్చయ్య కు ద బెస్ట్ స్టేజి అవార్డు ప్రధానం



మఠంపల్లి, మే 9(తెలంగాణ పత్రిక)కళా ప్రపూర్ణ డాక్టర్ నట శ్రీ గుంటి పిచ్చయ్యకు కళా ప్రదర్శనకు జోష్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఐదవ వార్షికోత్సవం సందర్భంగ ద బెస్ట్ స్టేజ్ యాక్టర్ ఆఫ్ ద ఇయర్ 2025 అవార్డు ప్రధానం సికింద్రాబాద్లో హరిహర కళాభవన్ నందు జరిగిన జోష్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ వేడుకలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఇటీవల షార్ట్ ఫిలిం స్టేజ్ యాక్షన్ లో ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకు మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ గుంటి పిచ్చయ్య విశిష్ట సేవలకు జోష్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఐదవ వార్షికోత్సవం డాక్టర్ గుంటి పిచ్చయ్యకు ద బెస్ట్ స్టేజ్ యాక్టర్ 2025 అవార్డు ప్రముఖ సినీ నటుల పృథ్వీ , పుష్ప కేశవ చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు ఈ కార్యక్రమంలో కళాకారులు సినీ ప్రముఖులు టీవీ ఆర్టిస్టులు పాల్గొన్నారు ఈ అవార్డు రావడం పట్ల స్థానిక విద్యుత్ సిబ్బంది అభినందనలు తెలిపారు జబర్దస్త్ యాక్టర్ రచ్చ రవి మాట్లాడుతూ కళాకారులను అభినందించారు.

## శ్రీ స్వామి వారికి పరమద ఉశ్చవం



మఠంపల్లి, మే 9(తెలంగాణ పత్రిక)శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహా క్షేత్రం నందు శ్రీ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవములు తేదీ 10-05-2025 నుండి 15-05 2025 వరకు అత్యంత వైభవముగా నిర్వహించబడును. ఇట్టి కల్యాణోత్సవములలో శుక్రవారం అధ్యయనోత్సవములో భాగముగా పరమపద ఉత్సవము కార్యక్రమములు దేవస్థాన అర్చకులచే ఆధ్యాత్మికముగా నిర్వహించబడినవి. ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, విజయ్ కుమార్ మరియు కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్ మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఈత చెట్టు పై నుండి పడి గీతకార్మికుడికి తీవ్ర గాయాలు

కొడిమ్యాల మే 09.తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండలం తిరుమలాపూర్ చెందిన గీత కార్మికుడు బాబు సత్యం తండ్రి వెంకటి గౌడ్ శనివారం ఈత చెట్టు ఎక్కుతూ కాలుజారీ పైనుండి పడగా తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయం కావడంతో బంధువులు 108 వాహనంలో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దెబ్బలు బలంగా తాకాయని అని వైద్యులు చెప్పినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తీవ్ర గాయాల పాలైన గీత కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలని మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని గౌడ సంఘం గీత కార్మికులు ప్రభుత్వాన్ని కోరారు.



## అంగన్వాడీలలో, ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచాలి

### -బడిబాట, అంగన్వాడి బాట నిర్వహించాలి - 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 9: రానున్న విద్యా సంవత్సరంలో అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అంగన్వాడీల్లో, ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల పెంపు, పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు తదితర అంశాలపై ఐసిడిఎస్, విద్యాశాఖ సమన్వయ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి బాట నిర్వహించి ఆరు సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్వాడీలో చేర్పించాలని ఆదేశించారు. అంగన్వాడి సేవలను, నూతన సిలబస్ ద్వారా ఇస్తున్న ప్రత్యేక బోధనను గురించి తల్లిదండ్రులకు తెలియజేస్తూ నమోదును పెంచాలని అన్నారు. అంగన్వాడీలో ప్రీస్కూల్ పూర్తి చేసిన పిల్లలందరి జాబితా మండల విద్యాధికారులకు సమర్పించాలని సూచించారు. ఈ జాబితాలో ఉన్న పిల్లలందరూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరేలా ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ప్రైవేటు భవనాల్లోని అంగన్వాడీ కేంద్రాలన్నీ స్థానిక ప్రభుత్వ పాఠశాలలకు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలకు మార్చాలని ఆదేశించారు. ఇప్పటికే మార్చాల్సిన అంగన్వాడి కేంద్రాలను గుర్తించామని, ప్రభుత్వ భవనాల్లో ఈ కేంద్రాలకు కావలసిన వసతులు సమకూరుస్తామని అన్నారు. 2015 నుండి 2023 వరకు పదో తరగతి ఫెయిల్ అయి చదువు ఆపేసిన విద్యార్థులందరినీ గుర్తించి వచ్చే సంవత్సరం వారు 10వ తరగతిలో ఉత్తీర్ణులయ్యేలా అవగాహన కల్పించాలని మండల విద్యాధికాలను కలెక్టర్ ఆదేశించారు. ఈ ఏడాది



పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులందరూ వచ్చే జూన్ నెలలో సప్లిమెంటరీ రాసి ఉత్తీర్ణులు అయ్యేలా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ మండల విద్యాధికారులు ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను సందర్శించాలని ఆదేశించారు. అక్కడ మౌలిక వసతుల కల్పనకు గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. సమ్మర్ క్యాంపులను పరిశీలించాలని, బడిబాటపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో డిటిడిఓ పవన్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, సిడిపిఓలు సబిత, శ్రీమతి, నర్సింగారాణి, సుగుణ, మండల విద్యాధికారులు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## జగదాంబ దేవి సేవలాల్ మహారాజ్ మందిరాన్ని ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం





కోటగిరి తెలంగాణ పత్రిక మే 9 కోటగిరి మండలంలోని సుద్దులం తండాలో నూతనంగా నిర్మించిన జగదాంబ మాత సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరాన్ని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని జగదాంబ దేవి సేవలాల్ మహారాజు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముందుగా తాండ ప్రజలకు మహిళలు శుభాకాంక్షలు తెలిపారు. తాండలలో ఆలయాలను నిర్మించడం దైవభక్తిని అలవాటు పరచుకోవడం సంతోషకరమన్నారు. గ్రామ ప్రజలు ఆలయాలలో పూజలు చేయడంతో తాండవాసులందరూ భక్తిశ్రద్ధలతో ఉంటూ సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బంజారా సేవా సంఘం అధ్యక్షులు బద్య నాయక్ మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ బర్ల మధు మాజీ సర్పంచులు మాలోత్ కిషన్ గోపు సాయిలు ఆలయ కమిటీ చైర్మన్ మూడ్ గంగారం తాండ నాయక్ లు మూడ్ రామచందర్ పిర్యానాయక్ తాండ కరోబార్లు నేనావత్ రూప్ సింగ్ కాత్రోత్ పాండు మండల ప్రజా ప్రతినిధులు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్ జవాన్ తిక్క సందీప్ భౌతిక కాయానికి నివాళులర్పించిన రాచకొండ సిపి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మీ 9 ( తెలంగాణ పత్రిక ) నక్సలైట్ల కాల్పుల్లో వీర మరణం పొందిన మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని ఘట్కే సర్ కు చెందిన రాచకొండ ఏ ఆర్ జవాన్ తిక్క సందీప్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన రాచకొండ సీపీ. సీపీ తో పాటు రాష్ట్ర ఐటి, పరిశ్రమ, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల మంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,టిపిసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి తో కలిసి రాచకొండ ఏ ఆర్ జవాన్ తిక్క సందీప్ భౌతిక కాయానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారు రాజిరెడ్డి భౌతికకాయాన్ని కూడా రాచకొండ సిపి గారు సందర్శించి నివాళులు అర్పించారు,

## జర్నలిస్టులందరినీ ఆదుకుంటాం: పొంగులేటి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 9 (తెలంగాణ పత్రిక) అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఈ నెల చివరిలోగా ప్రెస్ అకాడెమీ భవనం ప్రారంభిస్తాం, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలైన జర్నలిస్టులకు అలాగే వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తామని తెలిపారు. వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలసరి పెన్షన్, తీవ్ర అనారోగ్యం, ప్రమాదాలకు గురై వృత్తి నిర్వహించలేని స్థితిలో ఉన్న జర్నలిస్టులకు శుక్రవారం నాడు నాంపల్లి లోని ప్రెస్ అకాడమీ కార్యాలయంలో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండల, నియోజకవర్గ స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. మంచిని మంచిగా, నిజాన్ని నిర్భయంగా సమాజనికి తెలియజేసే దాంట్లో ఎంతో మంది జర్నలిస్టులు ఆణిముత్యాలుగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. జర్నలిస్టు వృత్తిని నమ్ముకుని తన జీవితం మొత్తం ఆ వృత్తికే అంకితం అయినవాళ్ళు ఎంతోమంది ఉన్నారని అన్నారు. ఆనాటి ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రెస్ అకాడమీ భవనాన్ని చిన్న చిన్న మరమత్తులు పూర్తి చేసుకుని ఈ నెల చివరిలోగా ప్రారంభిస్తామని తెలిపారు. విడతల వారీగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.42.00 కోట్లను ఫిక్సడ్ డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమి ఖర్చు పెడుతుందని. జర్నలిస్టుల సంక్షేమానికి ఫిక్స్ డిపాజిట్ పై వచ్చిన వడ్డీ ఆధారంగా ఇప్పటివరకు రూ.22 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన 597 మందికి రూ.1,00,000/-తో పాటు అయిదు సంవత్సరాల వరకు, నెలకు రూ.3000/- ల చొప్పున పెన్షన్, వారి పిల్లలకు ట్యూషన్ ఫీజుల క్రింద 1



నుండి 10వ తరగతి వరకు చదివే పిల్లలకు నెలకు 1,000/-ల చొప్పున గరిష్టంగా ఇద్దరికి అందించడం జరుగుతుంది. ఇప్పటి వరకు ఈ ఖాతాలో మొత్తం రూ.8,98,39,000/-లు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి మాట్లాడుతూ ఈ సమాజంలో జర్నలిస్టు వృత్తి అత్యంత కీలకమైనదని తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్నారని గడిచిన రెండు రోజులుగా రెండు దేశాల మధ్య ఏం జరుగుతుందో అన్న ఆతృతతో ఎదురుచూస్తున్న ప్రజలకు తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్నారని కొనియాడారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకలకు హాజరైన విశ్వబ్రాహ్మణ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 7): విశ్వబ్రాహ్మణ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గోవిందమ్మ ప్రైమ్ రిపోర్టర్ రజినీకాంత్ పుట్టినరోజు తెలుసుకొని స్వయంగా వారి ఇంటికి వెళ్లి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేసి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని అతనితో కేక్ కట్ చేపించి అతనికి శాలువాతో సత్కారం చేసి బహుమతిని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు విశ్వబ్రాహ్మణ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గన్నోజు గోవిందమ్మ తాడోజు వెంకటాచారి 59 వ డివిజన్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు తాటికొండ వెంకటాచారి ఉ పాధ్యక్షులు అనుమల సోమేశ్వర చారి ప్రధాన కార్యదర్శి ముమ్మడి రాజయ్య కోశాధికారి జుజ్జూరు వెంకటేశ్వరావు ఆర్గనైజేషన్ సెక్రటరీ వోలోజు రామాచారి నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి రెడ్డి బిజినెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మరియు కరాటే వేణు రంగా నాగేశ్వరరావు బీరెల్లి జానకి రెడ్డి మరికొందరు పాల్గొన్నారు.

## నష్టపోయిన బాధితునికి ఆర్థిక సహాయం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 9): జిల్లాఎదులాపురం మున్సిపాలిటీ,వరంగల్ క్రాస్ ్ర లో గల లేప్రసి కాలనీ నందు ఇటీవల ఈదురు గాలులు,ఉరుముల తో కురిసిన వర్ష బీభత్సంతో కలిగిన నష్టాన్ని బాధిత కుటుంబం ద్వారా తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.నిరుపేద కుటుంబం అయిన యేసు బాబు ఏర్పాటు చేసుకున్న రేకులు గాలి వేగానికి లేచిపోయి నష్టం వాటిల్లినట్లు బాధితుడు తన గోడును వివరించాడు.ఈ పరిస్థితి పై భూక్యా సురేష్ నాయక్ వెంటనే స్పందించి కాంగ్రెస్ పార్టీ తరుపున తన వంతు సహాయంగా బాధిత కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళల కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం శేష్ రెడ్డి, నవీన్, యోబ్ కుమార్ యేసు బాబు కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్,




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 9 ( తెలంగాణ పత్రిక )మల్కాజిగిరి పార్లమెంట్ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం, 126 వార్డ్ గాజులరామారం డివిజన్ లోని ఉషోదయ కాలనీ లో పార్క్, సీసీ రోడ్డు పనులు, మహదేవనగర్ లో పార్క్ షిరిడి హిల్స్ లో సాయి చిల్డ్రన్స్ పార్క్, బాలాజీ పార్కు లను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, కార్పొరేటర్ రావుల శేషగిరి రావుతో కలిసి ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, కార్యదర్శి భరత్ సింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ జేకే శేఖర్ యాదవ్, సీనియర్ నాయకులు చంద్ర శేఖర్, ఆంజనేయులు, శేఖర్ ముదిరాజ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల చొరవతో తీరిన ట్రాఫిక్ సమస్యలు

గంగాధర మే 9 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలంలో మధురానగర్ చౌరస్తా కూడలిలో చిరు వ్యాపారులు రోడ్లపైనే కూరగాయలు పెట్టడం,పార్కింగ్ లు చేయడం వల్ల వచ్చి పోయే వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇదే దారిలో ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ప్రజలు అసౌకర్యానికి గురి అవుతున్నారు.ఈ విషయం గంగాధర ఎస్ హెచ్ ఓ స్వాతి దృష్టికి వెళ్లగా శుక్రవారం మధురా నగర్ గ్రామపంచాయతీ సెక్రెటరీ సులోచనతో కలిసి పరిశీలించారు. అనంతరం చౌరస్తాలో అక్రమ పార్కింగ్, కూరగాయలు అమ్మడం షాపులు నిర్వహించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయని ప్రమాదాలు జరుగుతున్నాయని ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా బార్డర్ కు ముగ్గు పోయించారు. రోడ్డుకు వెలుపల ఉన్న వాటిని బార్డర్ లోపలికి జరిపించారు.





## బూరుగుకుంట ధ్వంసం ఆక్రమణలపై ఏఈఈ గంట రాజేష్ ఖన్నా ఫిర్యాదు



కొడిమ్యాల, మే 9. తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామ శివారులో గల బూరుగు కుంటను సబ్బణవేణి వనిత భర్త సబ్బణవేణి అంజయ్య ఇద్దరు కలిసి కొండాపూర్ గ్రామ శివారులో గల బూరుగు కుంటను ఆక్రమించి ధ్వంసం చేసినందున,నీటిపారుదలను అడ్డగించినందున ఎఈ ఈ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ గంట రాజేష్ ఖన్నా ఫిర్యాదు మేరకు కొడిమ్యాల ఎస్ఐ సందీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## బీజేపీ పార్టీ శ్రేణుల దిశానిర్దేశ కార్యక్రమం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 9): ఖమ్మం మూడవ పట్టణం భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు దార్ల మల్లీశ్వరి ఆధ్వర్యంలో రత్న గార్డెన్స్ నందు సంఘటన సంరచన కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా ఖమ్మం మూడో పట్టణ ఇన్చార్జి నల్లగట్టు ప్రవీణ్ పాల్గొని పోలింగ్ బూత్ కమిటీలు మరియు మండల కమిటీలు పూర్తిచేయాలని బీజేపీ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో పిట్టల వెంకటనరసయ్య , కొనతం లక్ష్మీనారాయణ , అంకతి పాపారావు , ఈదుల వీరభద్రం , ఆర్ వి ఎస్ యాదవ్ , శాసనల సాయిరాం , దార్ల శంకర్ , జంగిలి రమణా , గోనెల శివ , రేపాకుల సైదులు , డోనువాను దాస్ , సాయిదాభాయి , కొమ్మ మధు , తురక శ్రీకాంత్ , శీలం శ్రీకాంత్ , రాహుల్ మరియు మండల నాయకులు పాల్గొనడం జరిగింది .

## కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు అందజేత



ఇల్లంతకుంట మే 9 తెలంగాణ పత్రిక :రాజన్నసిరిసిల్లా జిల్లా ఇల్లంతకుంట మండలం తిప్పాపూర్ గ్రామానికి చెందిన పాడిరైతు ఏగుర్ల అయిలయ్య-సుగుణ కూతురు వివాహనికి కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పుస్తే మట్టెలు అందజేసిన సూపర్వైజర్లు చిట్టి వెంకట్రామిరెడ్డి,గుర్రం సతీష్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ డెయిరీ అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని అందులో భాగంగా కళ్యాణమస్తు పథకం ద్వారా ఆడబిడ్డ పెళ్ళికి పుస్తే మట్టెలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు అవారు మల్లయ్య,సెక్రటరీ శ్రీహరి,పాల ఉత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న మంచినీరు...పట్టించుకోని అధికారులు..



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 9రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన కూడలి తెలంగాణ అమరవీరుల స్థూపం పక్కన గత కొన్ని రోజులుగా త్రాగునీటి పైప్ లైన్ లీకేజీ కారణంగా త్రాగునీరు వృధాగా మురికి కాలువల్లోకి వెళ్తున్నాయి. త్రాగునీరు అందక గంభీరావుపేట పట్టణంలో ప్రజలు అల్లాడుతుంటే మరోపక్క లీకేజీ కారణంగా మురికి కాల్వల్లోకి మంచినీరు వెళ్తున్నాయి పట్టించుకోవాల్సిన రక్షిత మంచినీటి శాఖ అధికారులు, మరియు గ్రామపంచాయతీ అధికారులు సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఏర్పడిన లీకేజీని మరమ్మత్తులు చేసి త్రాగునీటి లీకేజీని అరికట్టాలని పట్టణవాసులు అధికారులను కోరుతున్నారు

## చలివేంద్రాన్ని ప్రారంభించిన టిఎస్.ఆర్.టి.సి(డి ఏం) డిపో మేనేజర్

భీమదేవరపల్లి మండల ప్రతినిధి మే 9 (తెలంగాణ పత్రిక)భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్టాండ్ ప్రాంగణంలో శుక్రవారం రోజున ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు. ఈ చేశారు. హనంకొండ టి ఎస్ ఆర్ టి సి (డి ఎం) డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ మాట్లాడుతూ.. తాము ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రయాణికులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎండాకాలంలో తగిన మోతాదులో ఎప్పటికప్పుడు నీరు తాగాలని సూచించారు. వడదెబ్బ బారిన పడకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ నీరు అధికంగా తాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్వైజర్ గౌస్ మొహీనుద్దీన్ ముల్కనూర్ బస్ స్టేషన్ మేనేజర్ సి.ఆర్ మల్లు, బానోతు రాజలింగం నాయక్, డ్రైవర్ ఏ.ఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం

### ఆర్డీవో శ్రీనివాసులు





గరిడేపల్లి:మే9(తెలంగాణ పత్రిక):సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలలో భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం తీసుకొచ్చినట్లు ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు.రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు. సదస్సులతో భేటీ అయ్యి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా భూభారతి విధివిధానాల గురించి, చట్టంలో పొందుపర్చిన అంశాలపై అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారులతో కూడిన బృందాలు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన మీదట నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం సూర్యాపేట జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా గరిడేపల్లి మండలాన్ని ఎంపిక చేసిన నేపధ్యంలో గురువారం మండలంలోని సర్వారం,పొనుగోడు గ్రామాలలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను ఆయన పరిశీలించారు. రైతులు భూ సమస్యలపై ఆధారలతో సహా వివరిస్తూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు.పొనుగోడు లో 321, సర్వారం లో 120 రైతుల నుండి అర్జీలను స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, డిఏఓ రాజేందర్, తహసిల్దార్ బండ కవిత, డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి, తబ్రేజ్ , ఆర్ ఐ లు ప్రవీణ్, రాంబాబు, జాన్ కాన్ స్పెషల్ ఆఫీసర్ కొత్తపల్లి నాగరాజు, భీమపంగు సురేష్, గంగరాజు, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన శ్రీధర్

# కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది

### రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



కామారెడ్డి , మే 9 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) విధి నిర్వహణలో మరణించిన పోలీసు వడ్ల శ్రీధర్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని రాష్ట్ర రవాణా, బి.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రానికి చెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ వడ్ల శ్రీధర్ అంత్యక్రియల్లో పాల్గొనడానికి శుక్రవారం పాల్వంచకు వచ్చిన మంత్రి మాట్లాడుతూ, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వడ్ల శ్రీధర్ కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు. చర్చల ద్వారా సమస్యలు పరిస్కరించుకోవాలని, హింసా మార్గాన్ని విడనాడాలని ఆయన అన్నారు. మరణించిన శ్రీధర్ కుటుంబానికి 2.17 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం ప్రభుత్వం నుండి అందజేయ బడుతుందని తెలిపారు. తొలుత శ్రీధర్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వ పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ పాల్గొన్న ఎంపీ సురేష్ షెట్కర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, శాసన సభ్యులు మదన్ మోహన్ రావు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ రాజేష్ లు పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం.పోలీసు గౌరవ వందనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రేహ్యాండ్ కమాండర్ ఆపరేషన్ రాఘవెందర్ రెడ్డి, %శీంన% దయానంద్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, %ఙూ% శంకరయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవిన్యూ వి.విక్టర్, ఆర్డీఓ వీణ, పోలీసు, రెవిన్యూ, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అర్జీలను భూభారత చట్ట ప్రకారం పరిశీలించాలి

### కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి, మే 9,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) భూ భారతి చట్టం ప్రకారం వచ్చిన అర్జీలను చట్ట ప్రకారం పరిశీలించి చర్యలు చేపట్టాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం లింగంపేట్ ఎంపీడీఓ సమావేశ మందిరంలో రెవిన్యూ టీమ్ లతో సమావేశం నిర్వహించారు. గత నెల 17 నుండి 30 వరకు లింగంపేట్ మండలంలో భూ భారతి చట్టం ప్రకారం 23 రెవిన్యూ గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద రెవిన్యూ సదస్సులు నిర్వహించి భూములకు సంబంధించిన అర్జీలను స్వీర్ణించారని, అట్టి చట్టం ప్రకారం 4225 దరఖాస్తులు రావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఆయా అర్జీలను పరిశీలించి పరిష్కరించడానికి 9 టీమ్ లను ఏర్పాటు చేసి, దరఖాస్తుల ప్రకారం భూములను పరిశీలించడం జరుగుచున్నదని తెలిపారు. ఇప్పటి వరకు 1443 దరఖాస్తులకు సంబంధించిన క్షేత్ర పర్యటన చేసి భూములను పరిశీలించడం జరిగిందని తెలిపారు. మిగతా దరఖాస్తు లకు సంబంధించిన వాటిని త్వరగా పరిశీలించాలని అన్నారు. అటవీ క్షేత్రాల్లోనూ భూముల ను జాయింట్ సర్వే చేయాలనీ సూచించారు. దీర్ఘకాలిక పెండింగు దరఖాస్తులను కూడా పరిశీలించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ ప్రభాకర్, భూ భారతి ప్రత్యేక అధికారి రాజేందర్, ల్యాండ్ సర్వే సహాయ సంచాలకులు శ్రీనివాస్, అటవీ అభివృద్ధి అధికారి రామకృష్ణ, తహసీల్దార్లు, రెవిన్యూ, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతి చర్చల ద్వారానే

# ఏ సమస్యకైనా పరిష్కారం లభిస్తుంది

### రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



కామారెడ్డి ,మే 9 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :శాంతి చర్చల ద్వారానే ఏ సమస్యకైనా పరిష్కారం లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ములుగు జిల్లాలో మావోల మందుపాతర లో కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రానికి చెందిన వడ్ల శ్రీధర్ గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృతి చెందిన విషయం విధితమే. విధి నిర్వహణలో అమరుడైనందున ప్రభుత్వ లాంఛనాలతో శుక్రవారం జరిగిన అంత్యక్రియలకు ఆయన హాజరై కానిస్టేబుల్ వడ్ల శ్రీధర్ పార్థీవ దేహం పై పుష్ప గుచ్ఛం పెట్టి నివాళులర్పించారు. ఆయన మాచారెడ్డి లో విలేకరులతో మాట్లాడారు. హింసాయుత పద్ధతిలో ఏ సమస్యకు పరిష్కారం లభించదన్నారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున జానారెడ్డి నేతృత్వంలో చర్చల కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎమ్మెల్యే పోచారం మావోయి స్టులు కూడా కాల్పుల విరమణ ప్రకటన చేయడం ప్రజాస్వామ్యంలో ఒక మెట్టు దిగినట్టుగా భావించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో అహింసా మార్గంలో ఈ సమస్యకు పరిష్కారం చూడాలన్నారు.ˇ భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్, శాంతి భద్రతల నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వాలు చేస్తున్న ఆపరేషన్ లో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. తీవ్రత తగ్గి సంధి మార్గానికి వస్తున్న తరుణం లో ముగ్గురు కానిస్టేబుళ్లు మృతి చెందడం బాధాకరమైన విషయం అన్నారు. ఏది ఏమైనా చర్చలపరిష్కారం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మొహ్మద్ అలీ షబ్బీర్, ఎంపీ సురేష్ షెట్కర్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మెండోరా పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 09:నిజామాబాద్ జిల్లా మెండోరా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ శుక్రవారం సిపి సాయి చైతన్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వెల్ఫేర్ గురించి, రికార్డ్స్ నిర్వహణ గురించి పోలీస్ స్టేషన్ బిల్డింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే మెండోరా మండల పరిధిలో గల గ్రామాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగినది. ముఖ్యంగా మెండోరా మండలంలో గల క్రైమ్ గురించి కూడా తెలుసుకోవడం జరిగినది అలాగే మండల ప్రజలతో మంచి సత్సంబంధాలు కలిగి వుండి పోలీసు వ్యవస్థకు మంచి పేరు తెచ్చే విధంగా పోలీసులు క్రమశిక్షణతో ఉండాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారులతో మంచిగా మాట్లాడాలని ఫిర్యాదుదారులకు పోలీస్ వారు తగినంత సహాయం చేయాలని ఈ ప్రాంతం రైతులతో కూడిన కాబట్టి రైతులకు ఏదైనా ఇబ్బందులు కలిగిన మీ లెవల్లో అధికారులకు మాట్లాడి పరిష్కరించగలరని ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలంలో వర్షాలు ఎక్కువ పడే రోజులలో రైతులకు ఇబ్బంది కలగకుండా తగిన జాగ్రత్తలు రైతులు తీసుకునే విధంగా ఎప్పటికప్పుడు వర్ష సూచన కూడా ప్రజలకు తెలియజేయాలని సూచించారు.

## ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ని కలిసిన తెలంగాణ మీసేవ ఆపరేటర్ అసోసియేషన్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 09:టీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ని తెలంగాణ మీసేవ ఆపరేటర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ మర్యాదపూర్వకముగా శుక్రవారం కలిసి మీసేవ యొక్క సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రిని కలిసిన వారిలోరాష్ట్ర అధ్యక్షులు జీవన్ ప్రసాద్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణ, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ నాసిర్ అహ్మద్,తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే లక్ష్మీనారాయణ జిల్లా కమిటీ మెంబర్ చింత రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కిరణ్, రాష్ట్ర ట్రెజరర్ జి శ్రీకాంత్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్లు సాగర్ బాబు, సిహెచ్ వేణు ఇతర జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు పాల్గొన్నార

## నామినేషన్లు దాఖలు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ ప్యానెల్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 09: నిజామాబాద్ నగరంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పట్టణ పద్మశాలి సంఘం సంఘానికి ఈ నెల 25వ తేదీన పద్మశాలి ఉన్నత పాఠశాలలో ఎన్నికలు జరగనున్నాయి.నామినేషన్ల దాఖలు శుక్రవారం నుంచి ఈ నెల 11 వరకు వేయనున్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ అభివృద్ధి కమిటీ ప్యానెల్ లో అధ్యక్షులుగా పెంటమ్ దత్తాద్రి, ప్రధాన కార్యదర్శిగా చోటి భూమేష్, ఉపాధ్యక్షులుగా భీమర్తి రవి, కన్నా దుబ్బ రాజం,బాగుల శ్రీనివాస్,సహాయ కార్యదర్శులుగా బీ.జి. ప్రసాద్, భూాన రవి,ఎనుగందుల సుభాష్,కోశాధికారిగా మోర సాయిలు,ఆర్గనైజింగ్ సెక్రటరీగా కస్తూరి గంగరాజు, ప్రచార కార్యదర్శిగా బూస శ్రీనివాస్ లు మార్కండేయ మందిరంలో నామినేషన్లు దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా నాయకులు ఎస్సార్ సత్యపాల్, అమృతపురం గంగాధర్,బిల్ల మహేష్,మదన్మోహన్, సిలివేరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.ఎన్నికల అధికారిగా అడ్వకేట్ గంగా ప్రసాద్ ను నియమించారు.

## రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు



సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) మే 9 ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సారంగాపూర్ గ్రామం సారంగాపూర్ మండలంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ డి పద్మశాస్త్రవేత్త ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం జగిత్యాల మాట్లాడుతూ పంట మార్పిడి,సాగునీటి ఆదా చేయడం, భూసార పరీక్ష చేయడం, విత్తనం ఉత్పత్తి ఎలా చేయాలో వివరించారు. డాక్టర్ బి శ్రీనివాస్ శాస్త్రవేత్త వరిలో రకాలు ,విత్తన ఉత్పత్తి, రసాయన ఎరువుల వాడకం గురించి వివరించారు. కే స్వాతి ఉద్యాయన శాఖ అధికారి ఆయిల్ ఫామ్ పెంపకం, కూరగాయలు సాగు, గురించి వివరించారు. ఏఈఓ వెంకటేష్ పంట నమోదు ,జనుము, జీలుగు వరికి ముందు వేసుకొని కలియదున్నలి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతులు రామచంద్ర రెడ్డి రాజేందర్ రెడ్డి సత్యనారాయణరెడ్డి సారంగాపూర్ మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నా పైన పెట్టిన అలిగేషన్ పూర్తి అవాస్తవం దేనికైనా చర్చకు సిద్ధం

సదాశివపేట,మే 9,(తెలంగాణ పత్రిక ) మునిపల్లి సత్యనారాయణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సదాశివపేట పట్టణంలో 16వ వార్డులో అక్రమంగా రోడ్డుపైన లిఫ్ట్ వేసిన న ప్రజల కోరిక మేరకు ఫిర్యాదు చేయడం జరిగినది మున్సిపల్ కమిషనర్ కు మరియు జిల్లా అధికారులు విన్నవించుకున్నాము. కానీ మీలాగా కందకములో అక్రమంగా నిర్మించుకోలేదు. మీ అన్న లాగా మాలకుంట కబ్జా చేయలేదు సెల్లింగ్ ల్యాండ్ చింత అరుణ పేరు మీద ఉన్న ల్యాండ్ ని మీరు అమ్ముకున్నారు మీరు గురునగర్ కాలనీలో నిర్మిస్తున్న స్కూలు బిల్డింగ్ రోడ్డు అక్రమనకు గురి అయినది రోడ్డు వెడల్పు 30 ఫీట్లకు 20 ఫీట్లు ఉన్నదివచ్చిన తర్వాత మాది పేద కుటుంబం కాబట్టి గవర్నమెంట్ ఇవ్వడం జరిగింది కావున ఇట్టి విషయంపై ఎక్కడైనా చర్చకు సిద్ధం మునిపల్లి సత్యనారాయణ. మరియు మీడియా సమావేశంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్లు పట్లూరి నాగరాజు గౌడ్, పిల్లోడు విశ్వనాథం, కోవూరు శంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సజీ బాయ్, విష్ణు పటేల్, రాఘవేందర్ పాల్గొన్నారు.



# నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన (38)మంది సభ్యులు ఎస్పీ ఎదుట లొంగుబాటు





కొత్తగూడెం టౌన్ మే 09( తెలంగాణ పత్రిక) 09.05.2025 తేదీన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన (38) మంది సభ్యులు జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోవడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు మరియు 81బిఎన్ %డ% 141 ఐఎన్ సిహెచ్ఎఫ్ఎఫ్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలు మరియు "ఆపరేషన్ చేయూత" కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మరియు తెలంగాణ పోలీసు కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకుని, న క్సలిజాన్ని విడిచిపెట్టి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి నిర్మలమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న (18) పార్టీ మెంబర్స్ -02, మిలిటీయా మెంబెర్స్ -16, వీసీయం -07, కేఏఎంఎస్ మెంబర్స్-06, సీఎన్ఎం -03, జిఆర్డీఎస్ -04 తెలంగాణ ప్రభుత్వం మరియు తెలంగాణ పోలీసు శాఖ లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు అందిస్తున్న పునరావాస సౌకర్యాలకు ఆకర్షితులై వివిధ క్యాడర్లలో ఉన్నవారు తమ ఆయుధాలను విడిచిపెట్టి పోలీసుల ఎదుట లొంగిపోవడం జరుగుతుంది. లొంగిపోయిన అనంతరం వారికి చెందాల్సిన ప్రతిఫలాలను కూడా తక్షణమే అందిలా తెలంగాణ ప్రభుత్వం తరపున పోలీస్ శాఖ కృషి చేస్తున్న విషయాన్ని గ్రహించి ఇక్కడ లొంగిపోవడం జరుగుతుంది. తెలంగాణ ప్రభుత్వం అందించే సౌకర్యాలను పొందుతూ తమ కుటుంబ సభ్యులతో కలిసి లొంగిపోయిన వారు ప్రశాంత జీవనాన్ని గడుపుతున్నారు. ఈ సంవత్సరం జనవరి-2025 నుండి ఇప్పటివరకు నిషేదిత మావోయిస్టు పార్టీలో వివిధ క్యాడర్లలో పనిచేసిన 265 మంది మావోయిస్టు సభ్యులు వివిధ హోదాలలో డివిసిఎం - %ణ%1, ఏసీఎంఎస్ -11, పీఎం -29, మిల్నా మెంబర్స్ -92, ఆర్ పి సి కమిటీ మెంబెర్స్ 33, డి ఏ కే/కే ఎమ్ ఎస్ -47, సి ఎన్ ఎమ్ మెంబర్స్ -30, జి ఆర్ డి -22గత కొంతకాలంగా నిషేధితసిపిఐ మావోయిస్టు పార్టీ ఆదివాసీ ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటుగా, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ, ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసీ ప్రజలు జీవనం సాగించడానికి నిత్యం సంచరించే ప్రదేశాలలో మందుపాతరలను అమర్చుతూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మావోయిస్టు పార్టీ నాయకుల దుశ్చర్యలతో ఆదివాసీ ప్రజలు భయభ్రాంతులకు గురవుతూ చాలా ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది అమాయక ఆదివాసీలను పోలీసు ఇన్ఫర్మార్ల పేరుతో అతికిరాతకంగా చంపడం మరియు హింసించడం జరుగుతున్నది. మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న సభ్యులు స్వచ్ఛందంగా పోలీసుల ఎదుట లొంగిపోయి వారి కుటుంబ సభ్యులతో ప్రశాంతి జీవితం గడపాలని కొత్తగూడెం పోలీసు తరుపున విజ్ఞప్తి చేస్తున్నాం. లొంగిపోవాలనుకునే మావోయిస్టు సభ్యులు దగ్గరలో గల పోలీస్ స్టేషన్లో గాని లేదా జిల్లా ఉన్నతాధికారుల వద్ద గాని సంప్రదించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. లొంగిపోటున మావోయిస్టు సభ్యులకుపున రావాసంమరియు జీవనోపాధికల్పించడం కోసం తెలంగాణ ప్రభుత్వం తరుపున ఆందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ కృషి చేస్తుంది. తెలంగాణ ప్రాంతానికిచెందిన మావోయిస్టు అగ్రనాయకులు జనజీవన స్రవంతిలో కలిసినట్లయితే, వారికి ప్రత్యేకమైన నగదు మరియు ఇతరపు నరావాససదుపాయాలు తక్షణమే అందించడానికి పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ కృషిచేస్తుంది.లొంగిపోయిన సభ్యుల వివరాలు 1. సోది జోగా మనోజ్2. నుపపూజా,3. మడకంహడుమ4 మడకం హీదామా 5 సోయం వగా. 6.సున్నం అశోక్.7. సున్నం గణేష్.,8. మోడవిముకరం. 9. మోడవి గోంగా, 10. మడకం మంగడు11. కల్మ దున్నేష్, 12. మాడవి ముయ. 13. కోవాస్ ఐలా,14.ముసఖిలకమా, 15.సోది మూఢ, 16. కట్టమ్ రమేష్. 17. కల్మము దేవేంద్ర, 18. పాయం సతీష్19. మాడవి దేవీ. 20. సోడ్ మాసే,21. సోయం సోని, 22. సోయం హదం, 23. సోది పండు 24.పొడియం లాక25.కైము దేవా. 26.పోడియంమాడ27.కల్మముగొంగి 28. గొన్చే రాను29. కట్టం రాము 30. పొడియం భరత్31. పొడియాంశాలము32. మడకం హుగి 33. కాలము దేవా, 34. మడకం మొలియా.35. కల్మము దూల 36. మధకం దేవా 37. హేమ్ల రమేష్ 38. మవిడి మూక

# రామగుండం సిపిని కలిసిన డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ బొంకూరి మధు

గోదావరిఖని:మే9( తెలంగాణ పత్రిక ప్రతినిధి ) రామగుండం పోలీస్ కమిషనర్,గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన అంబర్ కిషోర్,ఝా,ని పెద్దపల్లి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ బొంకూరి మధు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ , రాష్ట్ర నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా సిపిని కలిశారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రామగుండం పోలీస్ కమిషనరేట్లో, శుక్రవారం కలిశారు సిపిగా పదవి బాధ్యతలు స్వీకరించిన అంబర్ కిషోర్,ఝా,కి,పూల బొకే అందించి శాలువతో సన్మానించారు, ఎస్సీ ఎస్టీలు అట్రాసిటీ కేసుల విషయంలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను సిపి దృష్టికి తీసుకువెళ్లారు సిపిని కలిసిన వారిలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, కుర్మపల్లి తాజా మాజీ సర్పంచ్,మామిడిపల్లి బాపయ్య సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపరింటెండెంట్, ఈర్ల సురేందర్ దళిత సంఘాల నాయకుడు దాసరి సతీష్ తదితరులు ఉన్నారు



# జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) సి. హెచ్. లక్ష్మీనారాయణ సెక్యూరిటీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం



కొత్తగూడెం టౌన్ మే ( తెలంగాణ పత్రిక)09.05.2025, 11.00 గం.కు సిహెచ్ లక్ష్మీనారాయణ జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) కార్యాలయము నందు జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) సి. హెచ్. లక్ష్మీనారాయణ సింగరేణి వ్యాప్తముగా గల అన్నీ ఏరియాల సెక్యూరిటీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో శ్రీ సి. హెచ్. లక్ష్మీనారాయణ, జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) మాట్లాడుతూ, అన్నీ ఏరియా లలో పని ప్రదేశాలలో ఎస్.ఓ.పి మరియు సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ ను అమలు చేయాలని, ఉన్నత పోలీస్ డిపార్ట్మెంట్, సిఐఎస్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ అధికారులతో సరి సంబంధాలు కలిగి ఉండాలని, చెక్ పోస్టులలో బొగ్గు లారీలను లోడింగ్ కు పంపించే ముందు అన్నీ పత్రాలు చూసి లారీలను లోపలికి కు అనుమతించాలని, ఎక్స్ప్లోసివ్ మ్యాగ్జిన్, ఎస్టిపిపి, సోలార్ ప్లాంట్ మరియు డీజిల్ బంకు ల దగ్గర సెక్యూరిటీ అప్రమత్తముగా ఉ ండాలని, దొంగతనాలు జరుగకుండా అన్నీ ఏరియాల కాలనీలలో పెట్రోలింగ్ చేయాలని, అన్నీ ఏరియాల స్క్రాప్ యార్డుల నందు సెక్యూరిటీ, లైటింగ్, ఫెన్సింగ్ కాంపౌండ్ వాల్ లను ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న కంపెనీ స్థలాలను సివిల్ డిపార్ట్మెంట్ సహాయంతో ఫెన్సింగ్, కాంపౌండ్ వాల్ కానీ ఏర్పాటుచేసి మన సెక్యూరిటీ సహకారంతో కాపాడుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమములో ఎస్టేటు జి.యం.(సెక్యూరిటీ) జె.వేణుమాధన్, అన్నీ ఏరియాల సెక్యూరిటీ అధికారులు పాల్గొన్నారు.

# ప్రస్తుత సమాజంలో ఆధ్యాత్మికం ఒక భాగం చేసుకోవాలి

## జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు



కామారెడ్డి మే 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని హంగర్గ గ్రామంలో కురుమల ఆరాధ్య దైవం బాలు మామ ప్రాంభోత్సవంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు మాట్లాడుతూ నేటి సమాజంలో ఆధ్యాత్మికం సైతం ఒక భాగం కావాల్సిన అవసరం ఆసన్నమైనదని ఆయన సూచించారు హిందువులందరం ఎవరి దేవుని వాళ్ళు పూజించి అనుకున్న పనులు జరిగే విధంగా కోరుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దులు గల త్రివేణి సంగమంగా పిలిచే జుక్కల్ నియోజకవర్గంలో మూడు రాష్ట్రాల సంస్కృతులు, సాంప్రదాయాలు కలగలిసిన జుక్కల్ నియోజకవర్గ ప్రజలు%ఎ% ఆధ్యాత్మిక,భక్తి భావనలు అత్యధికంగా కలిగి ఉంటారని అన్నారు. బాలు మామ 1892 సంవత్సరంలో కర్ణాటకలోని బెలగాం జిల్లాలో జన్మించారని గొప్ప శివ భక్తుడిగా ప్రాచుర్యం పొందిన బాలు మామ ఒక వైపు ఆధ్యాత్మిక ప్రచారం చేస్తూ, మరోవైపు సమాజంలోని బలహీన వర్గాల ప్రజలను చైతన్య పరుస్తూ%ఎ% వారి విద్యాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. బీర్ల ఐలయ్య బాలు మామ గురించి ఎంతో ఆసక్తిగా అడిగి తెలుసుకోవడం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు.. ఆధ్యాత్మికత, భక్తి భావనలు వెల్లి విరిసే జుక్కల్ నియోజకవర్గంలో ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా శాంతి, సామరస్యాలు పెంపొందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.



## రాజీవ్ యువ వికాస్

# పత్రాలను పరిశీలించిన కలెక్టర్



ఆదిలాబాద్, మే 9,తెలంగాణ పత్రిక రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతి, యువకుల హార్డ్ కాపీలను పరిశీలించి బ్యాంకులకు జాబితాను పంపాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా గూగుల్ మీట్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతి, యువకుల హార్డ్ కాపీలను పరిశీలించి బ్యాంకులకు జాబితాను పంపాలని, ప్రభుత్వ సూచనల మేరకు లబ్ధిదారులకు వేగంగా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సేవలను అందించాలన్నారు. ఈ నెల 12 వరకు డెస్క్ బ్యాంక్ లెవెల్ వెరిఫికేషన్ పూర్తి చేసుకొని , 13 వ తేదీ నుండి 19 వ తేదీ వరకు మండల్ లెవెల్ సమావేశాలు నిర్వహించుకోవాలని, అనంతరం కార్పోరేషన్ వారీగా రెడీ చేసి 26 వ తేదీ వరకు పూర్తి జిల్లా లెవెల్ లో వెరిఫికేషన్ చేసుకొని 29వ తేదీ లోగా జిల్లా మీటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు మొత్తం 48,175 రాగా అందులో 38,911 వెరిఫికేషన్ చేసి ఎక్సెల్ షీట్ లో బ్యాంకులకు పంపించడం జరిగిందని, మిగతా 27, 496 వెరిఫికేషన్ చేసి బ్యాంకులకు పంపించడం జరుగుతుందని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. మండల్, గ్రామాల వారీగా వచ్చిన దరఖాస్తుల లిస్టు ను పారదర్శకంగా ఎంపిక చేయాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 2025 ఏప్రిల్ 6 న ప్రారంభించిందని, దీని ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల యువత స్వయం ఉపాధి వ్యాపారాలు ప్రారంభించడం లో వారికి ఆర్థిక సహాయం అందించే విధంగా ?3 లక్షల వరకు రుణ మొత్తాలు , 60% నుండి 80% వరకు సబ్సిడీలు, ఈ పథకం వ్యవస్థాపకత , ఆర్థిక వృద్ధిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుందని , ఈ నెల 30 లోగా కమిటీ ఆమోదించి మంత్రికి నివేదికలు పంపించి జూన్ 2 న ఎంపిక చేసిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు . ఈ సందర్భంగా బ్యాంకర్స్ తప్పనిసరిగా 3, 4 కేటగిరిలో ఉ న్న దరఖాస్తులను తప్పనిసరిగా సిబిల్ స్కోర్ వెరిఫై చేయాలని బ్యాంకర్లకు సూచించారు. అధికారులు దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలని, దరఖాస్తు ఎంపిక ప్రక్రియలో ఎలాంటి లోటుపాట్లు జరగకూడదని స్పష్టం చేశారు. గూగుల్ మీట్ లో ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా, డీఆర్డిఒ, బీసీ, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్, ఆల్ మేజర్ బ్యాంక్స్, ఎంపీడీవోలు, ఎంపీఓలు , తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి సున్న

## రాయల వెంకట శేషగిరిరావు విగ్రహావిష్కరణ సభలో కేటీఆర్ వ్యాఖ్యలు..



తెలంగాణ పత్రిక ఖమ్మం ప్రతినిధి/తల్లాడ ఏప్రిల్ 9 ఢిల్లీ వెళ్లే దొంగల చూస్తారన్న రేవంత్ ను దొంగను దొంగల చూడకపోతే ఎలా చూస్తారు. విమర్శించారు బుద్ధి కూడా అలాగే ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు వ్యంగ్యం చేశారు. శుక్రవారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ దివంగత రాయల వెంకట శేషగిరిరావు విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన జరిగిన సభలో కేటీఆర్ మాట్లాడుతూ రాయల శేషగిరిరావు విగ్రహ ఆవిష్కరణకు నన్ను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ధాన్యం కొనుగోలు జరగడం లేదని, జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా పట్టించుకోవటం లేదా అని ప్రశ్నించారు. 17 నెల్లలో జిల్లాకు ఏం జరిగిందో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. కేసీఆర్ ప్రజల కోసం సీతారామ ప్రాజెక్ట్ తెస్తే ఆ నీళ్ళు నెత్తిన జల్లుకున్నారు కానీ ప్రజలకు ఏమి చేయలేదన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి అఫిడవిట్, నోట్లు అబద్ధపు హామీలు అన్ని ఇచ్చారన్నారు. తప్పకుండా ఇచ్చిన హామీని 100 రోజుల్లో చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చారన్నారు. కేసీఆర్ కిట్ అనే పథకం అద్భుతమైన పథకం. కాంగ్రెస్ వచ్చాక ఆ పథకం ఎత్తేశారన్నారు. రైతుబంధు గురించి అనాడు రెండు పంటలకు ఇస్తావా? అని అడిగిన రేవంత్ నేడు ఒక్క పంటకి కూడా ఇవ్వడం లేదన్నారు. రైతు రుణమాఫీ లేదు, పాడి ముబారక్ లేదు, వాళ్ళు చెప్పిన ఏ హామీ అయినా నెరవేర్చలేదని విమర్శించారు. మార్పు బాగుందా? మార్పు కావాలని జిల్లా మొత్తం కాంగ్రెస్ కి ఓటేశారు, కాంగ్రెస్ ను నమ్మి మంచి మంచి నాయకులను ఓడగొట్టారన్నారు. 10 ఏళ్ల పాలన చేసిన కేసీఆర్ ను కాదని, కాంగ్రెస్ విసిరిన ఆనందమైన వలలో చిక్కుకున్నారన్నారు. నేను చాలా మంది ముఖ్యమంత్రులను చూసా, ఎవరూ కూడా రేవంత్ రెడ్డి లాగ దివాళాకోరు మాటలు మాట్లాడలేదని అన్నారు.

ఢిల్లీలో అపాయింట్మెంట్ కూడా ఇవ్వడం లేదు. అపాయింట్మెంట్ ఇస్తే చెప్పులు ఎత్తుకుపోతాడని అంటున్నారని అన్నారు. జూన్, జులైలో స్థానిక సంస్థల ఎన్నికలు పెడతారని తెలుస్తుందని,ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి ప్రజల్లో ఉండాలి. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా ఏంటో చాటాలని పిలుపునిచ్చారు.

ఢిల్లీ పార్టీలను నమ్మొద్దని కేసీఆర్ చిలక్కి చెప్పినట్టు చెప్పారని, ఎక్కడ ఏ ఇబ్బంది వచ్చినా మీకోసం పోరాడేది బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. రాబోయే రోజుల్లో మన ఇంటి పార్టీ మన తెలంగాణ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం రాయల శేషగిరిరావు రావు నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడిజూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే లు కందాల ఉపేందర్ రెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, రేగా కాంతారావు, భానోత్ హరిప్రియ, కొండ బాల కోటేశ్వరరావు, మదన్ లాల్, మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎస్.హెచ్.జీ లకు

# బ్యాంక్ రుణాల్లో జిల్లాకు అవార్డ్

## - వరుసగా రెండో సారి-ఇందిరా మహిళా శక్తి లక్ష్య సాధనలో రుణాలు కీలకం-డీఆర్డీఓ, సిబ్బందికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అభినందన



సిరిసిల్ల, మే09,(తెలంగాణ పత్రిక).ఎస్ హెచ్ జీ లకు బ్యాంక్ లింకేజీ రుణాలు అందించడంలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ బాధ్యులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అభినందించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి లక్ష్య సాధనలో భాగంగా ఎస్ హెచ్ జీ లకు బ్యాంక్ లింకేజీ రుణాలు ఇప్పించిన జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, సిబ్బందిని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అభినందించి, అన్ని విభాగాల్లో ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. బ్యాంకులింకేజీ ద్వారా స్వశక్తి సంఘ సభ్యులకు ఋణాలు ఇప్పించడంతో వారు ఆర్థికంగా ఎదుగుతున్నారని వివరించారు. జిల్లాలో బ్యాంకులింకేజీ 2024-25 సంవత్సరం నకు గాను లక్ష్యం 7969 సంఘాలు రూ. 533.73 కోట్లు కాగా 4376 సంఘాలు రూ., 542.30 కోట్లతో 102% ప్రగతి సాధించినందు.. అలాగే ఫర్ గ్రూప్ ఫైనాన్స్ రూ 12.48 లక్షలు ఇవ్వటంలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండటం వలన రాష్ట్ర స్థాయిలో జిల్లాకు అవార్డు రావటం వచ్చిందని తెలిపారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్, సీఈవో సెర్ప్ దివ్య దేవరాజన్ నుంచి డి ఆర్ డి ఓ, అదనపు డి ఆర్ డి ఓ, డిపిఎం తదితరులు, జిల్లా సమాఖ్య ప్రెసిడెంట్ సరిత స్వీకరించారని తెలిపారు.99.74 శాతం రికవరీ.... బ్యాంకులింకేజి రికవరీ 99.74%, రాష్ట్రంలో జిల్లా రెండవ స్థానంలో ఉందని, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కూడా లక్ష్య సాధనలో భాగంగా బ్యాంకు లింకేజి 106 శాతం సాధించినందుకు గాను జిల్లాకు అవార్డు ఇచ్చారని, ఎస్ హెచ్ జీ లకు ఎంటర్ ప్రైజెస్ గ్రౌండింగ్ 100 శాతం చేశారని కలెక్టర్ వెల్లడించారు.రుణాలతో ఆర్థిక ప్రగతి.. నూనె మిల్లులు, బిర్యాని పాయింట్స్, టిఫిన్ సెంటర్, పచ్చళ్ళు, మిల్లెట్స్ పిండి, లడ్డు ఇతర పదార్థాలు , కిరాణం దుకాణాలు, బ్యూటీ పార్లర్లు , సారీ సెంటర్స్, జిరాక్స్ సెంటర్స్ ,క్యాంటిన్, ఈవెంట్ మేనేజ్ మెంట్, డైరీ ఉత్పత్తులు, గేదెల పెంపకం వివిధ రకాల ఆదాయాభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఆర్థిక ప్రగతి సాధిస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఆ పిల్లల ఉన్నత విద్యావ్యాసానికి కూడా రుణాలు సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం కూడా ఇందిరా మహిళా శక్తి లక్ష్యం ఈ 2025-26 సంవత్సరం డిసెంబర్ లోపు పూర్తి చేసి రాష్ట్రంలో జిల్లాని ప్రథమ స్థానంలో ఉంచాలని కలెక్టర్ సందీప్ కుమార్ఝ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి శేషాద్రి, అదనపు అధికారి శ్రీనివాస్, డిపిఎంలు సీసీలు జిల్లా సమాఖ్య బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్? చోరీ కేసులో నిందితుడి అరెస్ట్?: వాహనాలు స్వాధీనం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 09బైక్? చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని మోపాల్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు.సౌత్ రూరల్ సీఐ సురేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మోపాల్ మండల కేంద్రంలో పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితుడు నవీన్?ను అదుపులోకి తీసుకుని విచారించారు.బైక్?లతో పాటు పలు ఆలయాల్లో చోరీలకు పాల్పడ్డట్టుగా నిందితుడు? అంగీకరించాడని పోలీసులు తెలిపారు. రెండు బైక్?లను స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండ్?కు తరలించినట్లు సీఐ సురేష్ చెప్పారు. కేసును ఛేదించిన మోపాల్? ఎస్సై యాదగిరి గౌడ్ సిబ్బందిని సీఐ అభినందించారు.

## ఆపరేషన్ సిందూర్'లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..



గొల్లపల్లి మే 09(తెలంగాణ పత్రిక)ఆపరేషన్ సిందూర్'లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, ఎంపీపీ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేటలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో శుక్రవారం రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాట్లాడుతూ.. కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల చేసిన దాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించి పాకిస్తాన్ లోని ఉగ్రవాద శిబిరాలను సర్వనాశనం చేసిన భారత సైనికుల సాహసాన్ని అభినందించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా తీవ్రవాదాన్ని నిర్మూలించడానికి దయాది దేశమైన పాకిస్తాన్ తో చేస్తున్న యుద్ధంలో దేశ పౌరులు అందరూ మన సైన్యానికి అండగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమ సత్తన్న, దుర్గం చంద్రయ్య, ఆలయ ట్రస్ట్ చైర్మన్ తమ్మల శాంతయ్య, పూజారి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



ఆమనగల్లు ప్రతినిధి మే 9 తెలంగాణ పత్రిక :జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి మండల విద్యాధికారి శంకర్ నాయక్ ప్రారంభించారు. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శంకర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాగర్ కర్నూల్ జిల్లాలో 29 పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాలను ప్రారంభించిందన్నారు. శిబిరంలో విద్యార్థుల యొక్క సృజనాత్మకతను పెంపొందించడానికి వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, బేసిక్ మాథ్స్, డాన్స్, కుట్లు, అల్లికలు, ఆర్ట్, అండ్ కల్చర్ వంటి కార్యక్రమాల్లో శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి ఉపయోగించుకోవాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి సి హెచ్ వెంకటరమణ, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, నారాయణ గౌడ్ , పాండు, యాదయ్య గౌడ్, మన్సూర్ మరియు గ్రామ విద్యాభివృద్ధి కమిటీ సభ్యులు మదన్మోహన్ శిక్షకులు హేమ, మాధురి ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక కొరకు ఇంటర్వ్యూల నిర్వహణ

ఊరుకొండ మే 09 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో శుక్రవారం రోజు ఊరుకొండ ఎంపీడీఓ కార్యాలయం నందు 11 గ్రామాలకు సంబంధించిన సర్వీస్ ఏరియా బ్యాంకు మేనేజర్లు హాజరై రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక కొరకు మండల స్క్రీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. శుక్రవారం రోజు ఇంటర్వ్యూలకు మొత్తం 329 మంది దరఖాస్తుదారులు హాజరు కావడం జరిగిందని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు.ఇంటర్వ్యూలు నిర్వహించిన వారిలో ఎస్బిఐ కల్వకుర్తి, వెల్దాల్, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకు ఊరుకొండపేట బ్రాంచ్ మేనేజర్లు పాల్గొన్నారని.అలాగే ఈ. కృష్ణయ్య ఎంపీడీఓ, లక్ష్మణ్ ఎంపీఓ, సంతోష్ ఏపీఓ, రామకృష్ణ బి సి కార్పొరేషన్ బాధ్యులు, నర్సింహా ఎపిఎ, రవికుమార్, ఖాజా ఇతర ఎంపీడీఓ కార్యాలయ%శ్% సిబ్బంది పాల్గొన్నారు.



# ఇంటర్ రీజినల్ ఎగ్జిక్యూటివ్ క్రికెట్ టోర్నమెంట్ 2024 (క్రికెట్ ఆఫ్ సింగరేణి ఎగ్జిక్యూటివ్ టోర్నమెంట్)

## ప్రారంభించిన డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) - డైరెక్టర్ (పా) శ్రీ కొప్పుల వెంకటేశ్వర్లు

కొత్తగూడెం టౌన్ మే 09( తెలంగాణ పత్రిక) 09.05.2025 శుక్రవారంన కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ నందు గల ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ నందు ప్రతి ఏటా నిర్వహిస్తున్న క్రికెట్ ఆఫ్ సింగరేణి ఎగ్జిక్యూటివ్ టోర్నమెంట్ లో భాగంగా సింగరేణి ఎగ్జిక్యూటివ్ లకు ఇంటర్ రీజినల్ ఎగ్జిక్యూటివ్ క్రికెట్ టోర్నమెంట్ 2024 ను డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) %ఒ% డైరెక్టర్ (పా) శ్రీ కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించడం జరిగింది. ఈ టోర్నమెంట్ కు కన్వీనర్ గా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు వ్యవహరించడం జరుగుతుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఈ స్నేహపూర్వక క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా నన్ను ఆహ్వానించినందుకు చాలా సంతోషంగా ఉందని ఈ టోర్నమెంట్ నిర్వహణకు అనుమతి అడిగిన వెంటనే సానుకూలంగా స్పందించి టోర్నమెంట్ నిర్వహించుకొనుటకు అనుమతించిన గౌరవనీయులు మన సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్.బలరాం కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని, ఈ టోర్నమెంట్ ఈరోజు నుంచి తేదీ.11.05.2025 వరకు మూడు రోజులు ఉంటుందని క్రీడాకారులు(ఎగ్జిక్యూటివ్స్) ఈరోజు ఎంత ఆనందంగా ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారో అంతే ఆనందంతో చివరి రోజు వరకు కూడా ఉండాలని దెబ్బలు తగలకుండా తగు జాగ్రత్తలతో ఆటను ఆడాలని అన్నారు అలాగే క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదం చేస్తాయని ప్రతి ఒక్కరూ తప్పక శారీర శ్రమకు సమయం కేటాయించి వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించడం జరిగినది. కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ క్రికెట్ గేమ్ ఒక టీం వర్క్ గేమ్ అని ఒక్కరు రానిస్తే గేమ్ గెలవలేరని టీం సభ్యులందరూ కలిసికట్టుగా రాణిస్తేనే వారి టీం గెలుపొందుతుందని ఇలాగే మన సింగరేణి సంస్థలో కూడా ప్రతి ఒక్కరం ఎవరికి కేటాయించిన విధులను వారు నమ్మకంగా నిర్వర్తించి రక్షణతో సమిష్టిగా సంస్థ పురోభివృదికి తోడ్పడాలని అన్నారు, ఈ టోర్నమెంట్ నిర్వహణ 2017 సంవత్సరం నుండి జరుగుతుందని ఈ టోర్నమెంట్లో సింగరేణి ఎగ్జిక్యూటివ్ లకు కంపెనీ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ ( క్రికెట్ ఆఫ్ సింగరేణి ఎగ్జిక్యూటివ్ టోర్నమెంట్) పాల్గొంటారని, ఒక సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కొత్తగూడెం ఏరియాలో ఈ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరుగుతుందని అందుకోసమని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ ను ఇలా క్రికెట్ ఆటను ఆడుటకు వినియోగకరంగా తీర్చిదిద్దిన సంబంధిత సివిల్ మరియు ఎలక్ట్రికల్ (ఏరియా వర్క్ షాప్) వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ క్రికెట్ మ్యాచ్ లు ఉదయం నుండి రాత్రి వరకు నిర్వహించేలా ఏర్పాటు చేశారని రాత్రి నిర్వహిస్తున్న డే అండ్ నైట్ మ్యాచ్ లకు ఫ్లడ్ లైట్ లను అమర్చి ఆడుటకు అనుకూలమైన వసతులను చేసిన వర్క్ షాప్ ఉద్యోగులకు మరియు అధికారులకు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ ఆటల పోటీలలో భాగంగా కొత్తగూడెం, బెల్లంపల్లి, రామగుండం రీజియన్లలో పనిచేయుచున్న అధికారులను మూడు టీములుగా, కార్పొరేట్ లో పనిచేస్తున్న అధికారులను ఒక్క టీమ్ గా మొత్తంగా నాలుగు టీములుగా కేటాయించడం జరిగింది. కొత్తగూడెం రీజియన్ నందు (కొత్తగూడెం, మణుగూరు,ఇల్లందు) ఏరియాలలో పనిచేయుచున్న ఎగ్జిక్యూటివ్ లు ఉంటారని బెల్లంపల్లి రీజియన్ నందు (బెల్లంపల్లి,శ్రీరాంపూర్, మందమర్రి) ఏరియాలలో పనిచేయుచున్న ఎగ్జిక్యూటివ్ లు ఉంటారని రామగుండం రీజియన్ నందు ( రామగుండం 1, రామగుండం 2, రామగుండం 3, భూపాలపల్లి) ఏరియాలలో పనిచేయుచున్న ఎగ్జిక్యూటివ్ లు ఉంటారని అన్నారు. ఈరోజు మొదటిగా డైరెక్టర్ టాస్ వేసి ప్రారంభించారు. మొదటి మ్యాచ్లో కార్పొరేట్ టీం 15 ఓవర్లకు 99 పరుగులు లక్ష్యాన్ని నిర్దేశించారు ఈ నిర్దేశించిన 99 పరుగుల టార్గెట్ ను రామగుండం రీజియన్ టీం ఐదు వికెట్ల కోల్పోయి లాస్ట్ ఓవర్ లో గెలుపొందడం జరిగింది. రెండో మ్యాచ్ కొత్తగూడెం రీజియన్ తో బెల్లంపల్లి రీజియన్ మ్యాచ్ జరుగుతుంది. ఇందులో మొదటిగా బ్యాటింగ్ చేసిన కొత్తగూడెం రీజియన్ టీం వారు 15 ఓవర్లకు 135 పరుగులను సాధించారు. కడపటి వార్తలు అందేలోపు బెల్లంపల్లి రీజియన్ టీం 8 ఓవర్లకు 70పరుగులనురెండు వికెట్లు కోల్పోయి సాధించింది, మిగిలిన ఏడు ఓవర్లలో 60 రన్స్ చేయాల్సి ఉంది.సాయంత్రం మూడో మ్యాచ్ ఉదయం గెలిచిన రామగుండం రీజియన్ టీం వారితో రెండో మ్యాచ్ లో గెలిచిన టీం తలబడనున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తో పాటు కొత్తగూడెం ఏరియా జిఎం , జిఎం (పర్సనల్) వెల్ఫేర్ %ఒ% సిఎస్ఆర్ జీవి కిరణ్ కుమార్, కొత్తగూడెం ఏరియా సీఎంఓఏఐ జనరల్ సెక్రెటరీ ఏ.ఉపేంద్ర బాబు, కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జిఎం జివి. కోటిరెడ్డి, ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, పాలడుగు శ్రీనివాస్ ఈ టోర్నమెంట్ కు కమిటీ మెంబర్లుగా పాల్గొన్నారు. అధికారులు కార్పొరేట్ నుండి రాజేంద్రప్రసాద్ ఏజిఎం (పర్సనల్), వెల్ఫేర్, కొత్తగూడెం ఏరియా రక్షణాధికారి ఎం.వెంకటేశ్వర్లు, అచ్యుతరామయ్య, బి.మాధవ్, ఎం మురళి, యు.అభిలాష్ మరియు ఇతర అధికారులు స్పోర్ట్స్ కోఆర్డినేటర్స్ పాస్ నైట్, జె.రాంబాబు, ఎంపైర్స్ గా సిహెచ్.సాగర్, గులాం గౌస్ పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే కుంభం రైతులకు ఎలాంటి ఇబ్బందులు అధికారులు కలిగించవద్దు

తెలంగాణ పత్రిక వలిగొండ మే 9 మండలం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం.మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వడ్ల కొనుగోళ్లపై రైతులను అడిగి తెలుసుకున్నారు, ఎలాంటి ఇబ్బందులు జరగకుండా వడ్ల కొనుగోలు త్వరితగతిన పూర్తి చేయాలని, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.లారీల కొరత లేకుండా చూడాలని, మేను వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని, ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భీమ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్, బద్దం సంజీవరెడ్డి, వెల్వర్తి గ్రామశాఖ అధ్యక్షులు ఉకుర్తి స్వామి, కనకల కిష్టయ్య , మైసొల్ల ప్రవీణ్ ,సామరామిరెడ్డి, మల్లం శ్రీను, పాలకుర్ల వెంకటేష్ , బాతరాజు బాల నరసింహ,డిఎం సివిల్ సప్లై కార్పొరేషన్ హరికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి రోజారాణి, డీసీఆర్టి సునీల్ రెడ్డి, సివిల్ సప్లై అధికారులు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.



## ఒక జెసిబి ఐదు ట్రాక్టర్ల పై కేసు నమోదు ఎస్ ఐ నీలోజు వెంకటేశ్వర్లు





నర్సంపేట మే 09 (తెలంగాణ పత్రిక) దుగ్గొండి ట్రైనింగ్ ఎస్సై ఎస్.మహేష్, తన పీ‌ఎస్ సిబ్బందితో గురువారం రాత్రి 12 గంటల సమయంలో పెట్రోల్ చేస్తుండగా బంధం పల్లి గ్రామ శివారులో గల బంధం పల్లి తుమ్మలకుంట చెరువు వద్ద ఒక జెసిబి తో ఐదు ట్రాక్టర్ల యందు చెరువు మట్టిని ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా తీసుకు వెళుతున్నారని సమాచారం రాగా ఎస్సై మహేష్ సిబ్బంది తో అట్టి ట్రాక్టర్లను పట్టుకొని విచారించగా మట్టి తీసుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని తెలిసింది,అట్టి ట్రాక్టర్లను జేసీబి ని అదుపులోకి తీసుకుని శుక్రవారం రోజు ఉదయం దుగ్గొండి తాహసిల్దార్ ఎల్ రవిచంద్ర రెడ్డి వద్ద హాజరు పరచడం జరిగినదని ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు అన్నారు. తాసిల్దార్ ముందు హాజరు పరిచిన జెసిబి ట్రాక్టర్ల ఓనర్ నగరబోయిన తిరుపతి 40 సం. బంధం పెల్లి, జెసిబి నెంబర్ టిఎస్ 24 జి 1626, నగరబోయిన కట్టయ్య వయసు 42 బంధం పల్లి ట్రాక్టర్ నెంబర్ టిఎస్ 02 %ఖ% 5225, నగర బోయిన రమేష్ వయసు 40 8 బంధం పల్లి ట్రాక్టర్ నెంబర్ టీఎస్ 024 జి 2956, వల్ల శ్రీకాంత్ 27 దేశాయిపల్లి ట్రాక్టర్ నంబర్ టీఎస్ 03 %ఒచ% 0044, బొమ్మల రాకేష్ 24 సం. దేశాయిపల్లి, ట్రాక్టర్ నెంబర్ టిఎస్ 24 హెచ్ 4428, బుస్సరి సుమన్ 25 సం. బంధం పల్లి ట్రాక్టర్ నెంబర్ టీఎస్ 24 జి 2297. మొత్తం ఒక జెసిబి ఐదు ట్రాక్టర్లను స్వాధీన పరచుకొని తదుపరిచర్య నిమిత్తము దుగ్గొండి కి రిపోర్టు ద్వారా అప్పగించడం జరిగినదని ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు.

## అన్నదాతలు బాగుంటే దేశం బాగున్నట్లె..... వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ యాట గీతా నర్సింహ



ఆమనగల్లు ప్రతినిధి మే 9 (తెలంగాణ పత్రిక)వెల్దండ జిల్లా ఆమనగల్ పట్టణం వ్యవసాయ మార్కెట్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అన్నదానం అనేది రెండు పదాలతో రూపొందించబడింది అని, అన్నం అంటే ఆహారం, దానం అంటే ఇవ్వడం లేదా దానం చేయడం, అన్నదానాన్ని వివిధ రకాల దానంలో మహాదానం అంటారన్నారు. అన్నదాతలకు అన్నదానం వ్యవసాయ మార్కెట్ అవరణలో చరిత్రలో నిలిచిపోయే రీతిలో తొలిసారిగా రైతుల కోసం అన్నదానం చేస్తున్న మార్కెట్ చైర్మన్ యాట గీతా నర్సింహా ముదిరాజ్ కి నా హృదయపూర్వక అభినందనలు, ఆశీర్వాదం తెలుపుతున్నానన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గీత నరసింహ మాట్లాడుతూ అన్నదాతలు బాగుంటే దేశం బాగున్నట్లె అని తెలిపారు. ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నదాతల అభివృద్ధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ వస్పుల శ్రీశైలం, అంజయ్య గుప్తా, మార్కెట్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి కృష్ణ , మండల అధ్యక్షులు జగన్, మాజీ ఎంపీపీ ధనుంజయ, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, విఠాయిపల్లి మాజీ సర్పంచ్ పర్వతాలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెరుమండ్ల వెంకటరెడ్డి, జంగారెడ్డిపల్లి ఖాదర్, శ్రీధర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు కండే సాయి, మహేష్, శ్రీను నాయక్, గౌస్, మీడియా కన్వీనర్ కొప్పు విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి లో పేకాట స్థావరం పై పోలీసుల దాడి



కామారెడ్డి ,మే 9 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి పట్టణం జయశంకర్ కాలనీ పక్కన శ్రీరామ కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం మీద, ఎస్ఐ శ్రీరామ్ సిబ్బంది వెళ్లి రైడ్ చేసి పట్టుకోగా, 6 గురు పేకాట ఆడుతూ పట్టుబడినారు. వీరి వద్ద నుండి పేక ముక్కలు, 6200 నగదు, నాలుగు మోటార్%అ% సైకిళ్లను, నాలుగు సెల్ ఫోన్ లను స్వాధీన పరచుకుని, ఆరుగురు వ్యక్తులైన బాదల్ సింగ్, విష్ణు సింగ్, మంజిత్ సింగ్, చందన్ సింగ్, అర్జున్ సింగ్, సమ్మయ్య అనే వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## మే 17 లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు::జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



సిరిసిల్ల, మే09,(తెలంగాణ పత్రిక) మే 17 లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ దరఖాస్తులు ఆహ్వానిస్తుందని, మే 5 నుంచి మీ సేవా కేంద్రాలలో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు, ప్రాస్పెక్టస్ పొందవచ్చని, మే 17 లోపు ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను మీసేవ కేంద్రాల్లోనే సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఇంటర్ లో గణితం లో 60 శాతం మార్కులు సాధించిన వారు, ఐటిఐ (డ్రాఫ్ట్ మెన్(సివిల్) , డిప్లమా (సివిల్), బీటెక్ (సివిల్) లేదా సమానమైన అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు 50 పని దినాలలో (మే 26 నుంచి జూలై 26 ) శిక్షణ ఇస్తామని, శిక్షణ కోసం ఓసి అభ్యర్థులు 10000 రూపాయలు బీసీ అభ్యర్థులు 5000 రూపాయలు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 2500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని , మరిన్ని వివరాలకు 9849081489, 7032634404, 9441947339 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు

## రెండు లక్షల ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల 9 మే తెలంగాణ పత్రిక మండలంలోని రాజారం గ్రామానికి చెందిన గంగరాజం కు రూ. 2లక్షల ఎల్ఓసిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎడమ భుజం శాస్త్ర చికిత్స కోసం అవసరం కాగా, అడగగానే తక్షణమే స్పందించి రెండు లక్షల ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యేకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మెన్ బత్తిని మల్లేశ్వరిశ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తనిగారపు తిరుపతి, నాయకులు నక్క అనిల్, బండి రవి గౌడ్, మోతుకుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యూనివర్సిటీ సెమిస్టర్ పరీక్ష ఫీజు గడువు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 09డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ పరీక్షల ఫీజును ఈనెల 31 లోగా, ఎలాంటి అపరాధ రుసుం లేకుండా చెల్లించాలని భువనగిరి లక్ష్మి నరసింహ స్వామి కళాశాల సెంటర్ (144) కో- ఆర్డినేటర్ డాక్టర్ గంజి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.భువనగిరి పరిధిలోని బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు రెండు ,నాలుగు, మరియు ఆరు సెమిస్టర్ పరీక్షల ఫీజును ఈ నెల 31 తేదీ లోగా మీ దగ్గరలోని మీసేవ కేంద్రం లేదా టీఎస్ ఆన్లైన్ సెంటర్లో చెల్లించి , హాల్ టికెట్లు పొందాలని ఆయన కోరారు. పరీక్ష ఫీజు లపై ఏమైనా సందేహాలు ఉంటే భువనగిరి స్టడీ సెంటర్ జాక్టో బొజ్జ బాలయ్య సెల్ నెంబర్ 9000 590 545 ను సంప్రదించాలని ఆయన అన్నారు.

# లక్ష్మణ చందాలో కనుమరుగైతున్న మానవత్వం

**- మండుటెండలో పసి బాలుడి మృతదేహం**
**- చూసి చూడకుండా వెలుతున్న రాజకీయ నాయకులు**



నిర్మల్ జిల్లా:- (ప్రతినిధి-సాయన్న ) మే 9 ( తెలంగాణ పత్రిక )లక్ష్మణ చందాలో ఉపాధి నిమిత్తం నిజామాబాద్ జిల్లా నుండి వచ్చి గత మూడు సంవత్సరాల నుండి ఇక్కడే కూలి పని చేసుకుంటూ జీవితం కొనసాగిస్తున్నారు చింతకింది లక్ష్మణ్ అతని భార్య చింతకింది సుప్రియ వీరికి ఇద్దరు పిల్లలు ఒక కొడుకు, ఒక కూతురు అందులో ఒకరైన కొడుకు లక్ష్మీకాంత్ 12 సంవత్సరాలు, అనారోగ్యం కారణంగా నిర్మల్ ఒక ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ, ఆరోగ్యం చినించడంతో మరల హైదరాబాద్ హాస్పిటల్ తరలించినారు అక్కడ చికిత్స పొందుతూ అక్కడే మృతి చెందడం జరిగింది. మృతదేహాన్ని లక్ష్మణ చందా కి తీసుకొచ్చి రోడ్డు మీద వేసుకొని కుటుంబ సభ్యులు రోధిస్తూ శోకసంద్రంలో మునిగిపోయారు, కనీసం వారి దగ్గర అంత్యక్రియలకు కూడా డబ్బులు లేవు కావున దయచేసి దాతలు సహకరించగలరు ఫోన్ పే నెంబర్:- 78158 80295 తల్లి పేరు : చింతకింది సుప్రియ.

# ధాన్యం కొనుగోలు బాధ్యత ప్రభుత్వానిదే!

**- మిల్లర్లు దోపిడీకి రైతులు బలి అవుతున్నారు**
**- తెలంగాణ రైతు సంఘం విమర్శ**



సుజాతనగర్ మండలం మే 9 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ సొసైటీలో గత నెల రోజులుగా రైతులు ధాన్యాన్ని రైతు వేదిక వద్ద ఆరబోసుకొని ఉన్నాగాని ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని ధాన్యం పాడైతే దానికి ప్రభుత్వం బాధ్యత వహించాలని రైస్ మిల్లర్స్ దోపిడీకి రైతులు బలవుతున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ విమర్శించారు శుక్రవారం సుజాతనగర్ సొసైటీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తడిసిపోయిన ధాన్యాన్ని పరిశీలించిన తెలంగాణ రైతు సంఘం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులుగా ధాన్యం ఎండకు ఎండి అకాల వర్షాలకి తడిసి మొలకలు వస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పక్కనే ఉన్న రెండు మిల్లులకి ధాన్యం సరఫరా చేయడానికి అధికారులు మీనమేషాలు లెక్కబెడుతున్నారని ఆయన విమర్శించారు ధాన్యం ప్రభుత్వ రూల్స్ ప్రకారం కాటా వేసి పంపిస్తున్న గాని రైస్ మిల్లర్స్ అధిక లాభాలకు ఆశపడి ఐదు కేజీలు చొప్పున ధాన్యం తరుగును పేరుతో అదనంగా ఇస్తేనే తీసుకుంటామని నిర్మొహమాటంగా వెనక్కి తిప్పుతున్న పరిస్థితి దీనిపై అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదని ఆయన అన్నారు ఒక వైపు వర్షాలు వస్తున్న 60 లారీల ధాన్యం సొసైటీ యార్డ్లో నిలువ ఉందని దీనిపై జిల్లా కలెక్టర్ డి సి ఓ సివిల్ సప్లై అధికారులు స్పందించడం లేదని రైతులు గగ్గోలుగా మొత్తుకుంటున్న పై అధికారుల నుంచి ఎటువంటి స్పందన లేదని ఆయన అన్నారు రైతులు అన్ని విధాలుగా ఇబ్బందులకు గురవుతుంటే జిల్లా మంత్రిగా ఉన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల దృష్టికి తీసుకెళ్లిన గాని ఎటువంటి స్పందన లేదని రైతులు వాపోతున్నట్టు ఆయన పేర్కొన్నారు ఇప్పటికైనా రైతు అధికార యంత్రాంగం కదిలి తక్షణం ప్రతి ధాన్యపు గింజలు కొనుగోలు చేయాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాది రైతు ప్రభుత్వం చెబుతూ ప్రతి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పారని చెప్పిన ప్రకారం సుజాతనగర్ జిల్లా కేంద్రంలో దగ్గరగా ఉన్నటువంటి కేంద్రంలోని ఇటువంటి సమస్య ఉంటే మిగతా జిల్లాలో పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు కున్సోత్ ధర్మ కౌలు రైతుల సంఘం రాష్ట్ర నాయకులు పుల్లయ్య రైతు సంఘం మండల నాయకులు కొండే కృష్ణ కున్సోత్ కిషన్ కిషన్ హరి మౌలాలి భగవాన్ శ్యామ్ నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు

# మందుబాబులకు కౌన్సిలింగ్ ఇచ్చిన వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్





వేములవాడ, మే,9, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గత పది రోజులుగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులకు శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సీ.ఐ వీర ప్రసాద్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మరోసారి మద్యం తాగి వాహనాలు నడపకుండా ఉండేందుకు తనిఖీల్లో పట్టుబడిన వారి చేత ప్రమాణం చేయించి అనంతరం వారికి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీ.ఐ వీర ప్రసాద్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపిన 100మందికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. మద్యం త్రాగి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురి కావద్దని వాహనదారులకు సూచించారు. మద్యం త్రాగి వాహనాలు నడుపుతూ పదే పదే పట్టుబడినా వారికి జరిమానాతో పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని అన్నారు. కౌన్సిలింగ్ అనంతరం పట్టుబడిన వారినీ కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై రాజుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన ప్రమాదం....



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-మే 09 :- బోథ్ నియోజకవర్గం లోని ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక జిసిసి ఆఫీసు ముందర.. గుర్తుతెలియని వ్యక్తులు చెత్తకు నిప్పు పెట్టడంతో... పక్కనే ఉన్న టైర్లకు అంటుకొని విద్యుత్ స్తంభం వరకు మంటలు ఎగసిపడడంతో... స్థానిక మాజీ ఎంపీటీసీ నిమ్మల శివకుమార్ రెడ్డి .. వెంటనే అగ్ని మాపక ఆఫీసుకు,విద్యుత్ శాఖ అధికారి సిబ్బంది కి సమాచారం అందించడంతో.. వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది శకటమను తో హుటాహుటిన ఘటన స్థలంలోకి వచ్చి మంటలను ఆర్పి వేయడం జరిగింది.. ఘటన స్థలంలో గల విద్యుత్ స్తంభానికి గల సర్వీస్ వైర్లు కాలిపోవడంతో... ట్రాన్స్ఫార్మర్ నుండి సరఫరాకు ఏర్పాటుచేసిన కనెక్షన్లు కాలిపోవడంతో... సుమారుగా రెండు గంటల తర్వాత కరెంటు సరాపరా ఉంటుందని... కాబట్టి జిసిసి నుండి బస్టాండ్ వరకు గల సాయి నగర్,నుండి బస్టాండ్ వరకు పవర్ సరాపర ఉండదు...కాబట్టి కాలనీ వాసులు సహకరించగలరు. విద్యుత్ శాఖ అధికారి తెలిపారు..

# క్రికెట్ శిక్షణ తీసుకుంటున్నా క్రీడాకారులకు ఉచితంగా పాలు,గుడ్లు,అరటిపండ్లు పంపిణీ చేసిన పోలాస రాజేశం





వేములవాడ, మే,9, తెలంగాణ పత్రిక. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మరియు కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని బాలనగర్ కోర్ట్ వద్దగల స్వర్గీయ డా,, లింగాల నర్సింగరావు స్థలంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపులో క్రికెట్ ప్రాక్టీస్ చేస్తున్నా అండర్-14,16,19,21 వయస్సు గల క్రీడా కారులకు శ్రీ రాజరాజేశ్వర క్యాటరింగ్ ప్రోప్రెటర్ పోలాస(వంటల)రాజేశం మారోసారి సేవ దృక్పథంతో దాదాపు 150మంది క్రికెట్ క్రీడాకారులకు పాలు,గుడ్లు,అరటి పండ్లు అందించారు ఈలాంటి ఏ కార్యక్రమమైన నా వంతు సహాయం అందిస్తానని తెలిపారు.వేసవి కాలంలో విద్యార్థులు సమయం వృధా చేయకుండా క్రీడలపై దృష్టి పెట్టాలని వారికి తల్లిదండ్రులు కూడా ప్రోత్సాహం అందించాలని మాజి కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ అన్నారు ఆలాగే ఏ సంధర్భం వచ్చిన తన మంచి మనస్సుతో సేవ కార్యక్రమాలు చేస్తున్నా పోలాస రాజేశం ను బిఆర్ఎస్ సినియర్ నాయకులు ఈర్లపల్లి రాజు అభినందించారు.ఈ సమ్మర్ క్యాంపు నిర్వాహకుడు పెద్ది రాజు మాట్లాడుతూ ఈ యొక్క క్యాంపు నెల రోజుల పాటు కొనసాగుతుందని శిక్షణ పొందుతున్నా విద్యార్థులకు త్వరలోనే అండర్-14,16,19,21 క్రికెట్ క్రీడాకారుల ప్రతిభను బట్టి జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో ఆడించడం జరుగుతుందనీ అన్నారు విద్యార్థులకు ఈ అవకాశం కల్పించినందుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మరియు కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈరోజు క్రీడాకారులకు పాలు,గుడ్లు,అరటి పండ్లు అందించిన పోలాస రాజేశం ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సినియర్ క్రికెట్ క్రీడాకారులు ప్రసాద్,పిల్లి నిఖిల్,టిల్లు,శ్రీకాంత్ రెడ్డి,బైరి సతీష్,రాజేందర్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మల్లాపూర్‌లో గల్ఫ్ వలసలు అరికట్టాలి

**- గల్ఫ్ కార్మికుల సంఘ%శీ% నాయకులు పెనుకుల అశోక్**



మల్లాపూర్ మే 9 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని యువతకు సరైన ఉపాధి లేకపోవడం వల్ల అన్ని గ్రామాల నుండి. వలసలు. విపరీతంగా పెరిగాయని. ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ఉన్న ఊర్లో ఉపాధి లేక. గల్ఫ్ వస్తున్నారు. వచ్చిన తరువాత జీతం సరిగా లేకపోవడం వల్ల చాలా మంది బాలన్మరణం చేసుకుంటున్నారు. అలాగే కొత్తగా ఎవరైనా వచ్చిన తరువాత బహిరంగ ప్రదేశాల్లో. మద్యం తగడపై. యూఏఈ ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుందని. చాలామందిని జైల్లో పెట్టి. ఇంటికి పంపిస్తున్నారని. కార్మికులు చెప్తున్నారు. అలాగే. ఇంటికి వచ్చిన గల్ఫ్ కార్మికులు. తెలిసి తెలియక. చేసిన తప్పు వల్ల కుటుంబలకు ఆర్థిక భారం పడుతుందని ఇండియా వచ్చిన గల్ఫ్ కార్మికులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని వారికీ ఉపాధి కల్పించాలని. కోరడం జరుగుతుంది. ఈ విషయంపై అధికారులు స్పందించి గ్రామాల్లో ఉన్న గల్ఫ్ కార్మికులకు సరైన ఉపాధి కల్పించే విధంగా చూడాలని కోరారు.

# బైక్ దగ్ధం చేసిన దుండగులు...



కోటగిరి తెలంగాణ పత్రిక మే 9 కోటగిరి మండల కేంద్రంలోని ఎస్సీకాలనీలో( సంఘమిత్ర)కాలని లో పోతురాజు శ్రీనివాస్ అనే యువకుడు నివాసముంటున్నాడు. ఇంటి వద్ద పార్క్ చేసిన హొండా షైన్ 100 సిసి బైకును గుర్తు తెలియని దుండగులు నిప్పంటించి దగ్ధం చేశారని బాధితులు ఆరోపించారు.

# ఆర్మూర్ పట్టణంలో ఆకస్మిక సోదాలు నిర్వహించిన పోలీసులు...





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 09:ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని రాజారామ్ నగర్ కాలనీలో శుక్రవారం కమ్యూనిటీ కాంటాక్ట్ లో భాగంగా పోలీసులు విస్తృత సోదాలు నిర్వహించారు.ఏసీపీ జె.వెంకటేశ్వర్లు రెడ్డి ట్రైనీ ఐపిఎస్ సాయి కిరణ్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ తనిఖీలలో 76 బైకులు,4 ఆటోలు,1 కారు స్వాధీనం చేసుకున్నారు. రౌడీషీటర్లు,అనుమానితులను ఫింగర్ ప్రింట్ ద్వారా గుర్తించారు.నంబర్ ప్లేట్ ట్యాంపరింగ్,మోడిఫైడ్ సైలెన్సర్ ఉన్న 15 వాహనాలు, 2 ఆటోలను స్వాధీనం చేసుకొని స్టేషన్కు తరలించారు.అసాంఘిక కార్యకలాపాలు,ఈవ్ టీజింగ్, మత్తు పదార్థాల వినియోగం నివారించాలని,ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఆయన పిలుపునిచ్చారు.ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారికి ఇల్లు అద్దెకు ఇవ్వే ముందు తగిన ధ్రువపత్రాలు తీసుకోవాలని,లేకపోతే యజమానులపై కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ ఎస్సైలు,స్పెషల్ పార్టీ,రిజర్వ్ సిబ్బంది కలిపి 104 మంది పోలీసులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ దిగ్విజయం అవ్వాలని, భారత త్రివిధ దళాలు క్షేమంగా ఉండాలని రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు





వేములవాడ, మే, 9, తెలంగాణ పత్రిక. భారత సరిహద్దులో కొనసాగుతున్న ఉద్రిక్తతల దృష్ట్యా భారత వైమానిక దళం, నావికాదళం మరియు సైన్యానికి దైవిక బల రక్షణ మరియు ఆశీస్సులు ఉండాలని తెలంగాణ ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ సూచనలననుసరించి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ పార్వతీ సమేత రాజరాజేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. శౌర్యానికి, ధైర్యానికి ప్రతీకలైన భారత సైనికుల భద్రత, ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోసం, అలాగే దేశవ్యాప్తంగా శాంతి మరియు సామరస్యం నెలకొనాలని ఆలయము నందు చండీ సహిత రుద్ర హోమం నిర్వహించడం జరిగింది.భారతావని పై ఆ పరమేశ్వరుడి కృపా కటాక్షం ఉండాలని, భారత సాయుధ దళాలకు సంపూర్ణ దిగ్విజయం చేకూరాలని దక్షిణ కాశీ గా పేరు గాంచిన వేములవాడ ఆలయ అర్చకులు , ఉద్యోగులుహాకోరుకున్నారు.

# భారత ఆర్మీకి అండగా ఉండాలి: ఆర్ఎస్ఎస్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:-9భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ , అనంతర పరిణామాలపై రాష్ట్రీయ్ స్వయం సేవక్ సంఘ్ స్పందించింది.పహల్గామ్‌లో పర్యాటకులపై దాడి చేసిన ఉగ్రవాదులకు సరైన జవాబు చెప్పిందని సంఘ్ పేర్కొంది. ఉగ్రదాడి బాధితులకు ఈ ఆపరేషన్ తో న్యాయం జరిగిందని.. ఉగ్రవాదులు, ఉగ్ర స్థావరాలపై దాడులు చేయడం దేశ భద్రత దృష్ట్యాఅవసరమని అభిప్రాయపడింది. భారత్ లోని సామాన్య పౌరులపై పాక్ దాడులను ఆర్ఎస్ఎస్ ఖండించింది. ఇలాంటి సంక్షోభ సమయంలో దేశం మొత్తం సాయుధ దళాలకు అండగా నిలవాలని పేర్కొంది. పాక్ దాడుల్లో మృతి చెందిన వారికి సంతాపం తెలిపింది. ప్రజలు ఐక్యతతో ఉంటూ దేశభక్తిని ప్రదర్శించి ప్రభుత్వం చెప్పిన సూచనలు పాటించాలని ఆర్ఎస్ఎస్ కోరింది.

# రోడ్ల నిర్మాణానికి రూ. 15 కోట్లు మంజూరు



సంగారెడ్డి మే 8 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలో రోడ్డు నిర్మాణానికి 15 కోట్ల నిధులు మంజూరు అయినట్లు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. మారేపల్లి నుంచి, చర్ల గోపులారం వరకు, తెర్పోల్, మల్లెపల్లి,హరిదాస్పూర్ గ్రామాల మీదుగా ఏడు కిలోమీటర్ల రోడ్డు వెడల్పునకు 15 కోట్ల రూపాయలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. రోడ్డు పనులను త్వరగా ప్రారంభించాలని అధికారులకు ఆయన సూచించారు. ఎన్నో రోజుల నుంచి చూస్తున్న కళ నెరవేరిందని ఆ యొక్క గ్రామ ప్రజలు జగ్గారెడ్డికి అభినందన లుతెలిపారు. సంగారెడ్డి లో ఏది జరిగిన జగ్గారెడ్డి ఆయంలోనే జరుగుతున్నాయని హరిదాస్పూర్ మరియు మల్లేపల్లి చర్ల గోపులారం తెర్పోల్ గ్రామ ప్రజలు తెలిపారు. త్వరగా రోడ్డు పనులను పూర్తి చేసి మాకు మంచి రోడ్డు మార్గాన్ని చూపినందుకు జగ్గారెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు.

# పంటలు నష్టపొయిన రైతులను అదుకోవాలి



**- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**

దుబ్బాక ప్రతినిధి, మే09(తెలంగాణ పత్రిక):ఆకాల రాళ్ళ వర్షంతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మిరుదొడ్డి మండలం లింగంపల్లి లోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో, పంటలు నష్టం వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ నేత శంకర్ మాట్లాడుతూ ఆకాల వర్షంతో నష్టపొయిన ప్రతి రైతు కుటుంబాన్ని ఆదుకొవాలని కొరారు. ఎకరానికి 40 వేల నష్టపరిహారం చెల్లించాల న్నారు.రైతు బకే.రమేష్ మాట్లాడుతూ లక్ష రూపాయల విలువ చేసే పంట నష్టపొయానని అవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మహేష్, అశోక్, శ్రీమతి తదితరులు పాల్గొన్నారు.

# ఒకవేళ అణుదాడి జరిగితే... ఏం చేయాలి?

భారత్, పాకిస్థాన్ దేశాలు అణ్వాయుధ సామర్థ్యం కలిగి ఉన్న నేపథ్యంలో, ఒకవేళ అణుదాడి జరిగితే పరిస్థితి ఏంటనే ఆందోళన సహజంగానే తలెత్తుతుంది. అణు విస్ఫోటనం ఊహకందని విధ్వంసాన్ని సృష్టించడమే కాకుండా, దాడి జరిగిన ప్రాంతం నుంచి చాలా మైళ్ల దూరం వరకు గాలి, నీరు, నేల ఉపరితలాలపై రేడియోధార్మిక పదార్థాలను వెదజల్లుతుంది. ఇలాంటి ప్రమాదకర పరిస్థితిలో ఎలా సురక్షితంగా ఉండాలో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.అణుదాడి అనంతర పరిణామాల నుంచి మనల్ని మనం కాపాడుకోవడంలో మూడు అంశాలు కీలక పాత్ర పోషిస్తాయి. అవి ఏంటంటే:

# సైబర్ నేరాలు, నేరస్తులను కనుగొనడంలో అధునాతన పరిజ్ఞానం వినియోగంపై సిబ్బందికి శిక్షణ...

**- శిక్షణ లో పాల్గొన్న నూతన ఎస్ఐలు, పోలీసు సిబ్బంది.**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-మే 09 :-సిబ్బంది పోలీసు వ్యవస్థలో అందించబడిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని నేరస్థులను పట్టుకోవాడానికి నిష్ణాతులు కావాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. హైదరాబాద్ నుండి విచ్చేసిన సెంట్రల్ డిటెక్టివ్ ద్వారా ఆదిలాబాద్ లోని నూతన ఎస్ఐలు, నూతన పోలీసు సిబ్బందికి నేరస్తులను సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని కనుగొనడంలో రెండు రోజులపాటు శిక్షణను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ వినియోగించుకొని నేరస్తుల ఖచ్చితమైన లొకేషన్ ప్రదేశాలను గుర్తించడం, నేరాలను కనుగోనబడడం, నేరాల దర్యాప్తు, టవర్ డంప్, కాల్ డేటా ఎనాలసిస్, లోకేషన్ లాంటివి పరిజ్ఞానాల్లో సైబర్ నేరాలు వినియోగిస్తున్న ప్రస్తుత పద్ధతులు వాటిని చేదించే విధానాలను సిబ్బందికి సంక్షిప్తంగా క్లుప్తంగా వివరించి శిక్షణను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరస్థుల వినియోగించే ఆపరేటింగ్ సిస్టం, ఐపీ అడ్రస్, లొకేషన్, లాంటివి కనుగొనే పద్ధతి లను వివరించారు. అదేవిధంగా నెట్వర్క్ ప్రొవైడర్లతో మాట్లాడి కావాల్సినటువంటి సమాచారాన్ని తీసుకునే విధానం, ఉపయోగించవలసిన యాప్ ల పనితీరు పై వివరించారు. అదేవిధంగా న్యాయస్థానం నందు నేరస్తులకు శిక్షలు పడటానికి కావలసినటువంటి పంచనామా రాయు విధానం, ముఖ్యంగా మహిళల మిస్సింగ్ కేసులలో, సోషల్ మీడియా నందు జరిగే సైబర్ క్రైమ్ ఫ్రాడ్ కేసులలో విచారణ చేయు పద్ధతులపై పూర్తి పరిజ్ఞానాన్ని సంపాదించి నిష్ణాతులు కావాలని సూచించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన సిబ్బంది రెండు రోజులపాటు జిల్లా పోలీసు సిబ్బందికి పూర్తి పరిజ్ఞానాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనథ్ సిఐ డి సాయినాథ్, రూరల్ సీఐ కె ఫణిదర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి, అఖిలేష్ రావు సైబర్ ఎక్స్పర్ట్, శ్రీధర్ డిజిటల్ ఫోరెన్సిక్ ఎక్స్పర్ట్, మహేందర్ రెడ్డి సిడిఆర్ మరియు ఐ పి డి ఆర్ ఎక్స్పర్ట్ హైదరాబాద్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# సజావుగా జరుగుతున్న ధాన్యం కొనుగోలు...

**- నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు**
**- కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి**
**- ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల నుంచి 4 లారీల ధాన్యం తరలింపు**
**- ఓదెల మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి వేణు**

పెద్దపల్లి ప్రతినిధి మే 09 ( తెలంగాణ పత్రిక) జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలనిహాఅదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.శుక్రవారం అదనపు కలెక్టర్ డి.వేణు ఓదెల మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలుహాచేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా



అదనపు కలెక్టర్ డి.వేణుహాఓదెల మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని,కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనేకొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని,ప్రతిరోజు నాలుగు లారీల స్టాక్ మిల్లులకు పంపుతున్నామని,రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసిహామద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు.హా ధాన్యానికి సంబంధించిన



మద్దతు ధర, సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు రైతులకు సకాలంలో జమ అయ్యేలా చూడాలన్నారు.ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.హాఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంటహా జిల్లా పౌరసరఫరాల శాఖ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధైర్యానికి, శౌర్యానికి, దేశభక్తికి నిలువెత్తు రూపం - మహారాణ ప్రతాప్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవీన్ (తెలంగాణ పత్రిక)మే:-9 నిజామాబాద్ లో మహారాణా ప్రతాప్ జయంతి సందర్భంగా స్థానిక ఎల్లమ్మ గుట్ట చౌరస్తాలో బొందిల రజక సంఘం వారు నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు కావడం జరిగింది.మొదట ఎమ్మెల్యే సంఘ పెద్దమనుషులతో కలిసి రాణా ప్రతాప్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు ధైర్యానికి, సౌర్యానికి, దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం రాణా ప్రతాప్ మహారాజ్ అన్నారు, మొఘలుల నియంత పాలనకు వ్యతిరేకంగా పోరాడిన భరతమాత ముద్దుబిడ్డ అని కొనియాడారు.ఈ దేశంలో పుట్టిన గడ్డిపరక సైతం ఈ దేశ పౌరుషాన్ని, దేశభక్తిని పాలుపంచుకుంటుంది అనడానికి నిదర్శం మహారాణ ప్రతాప్ గుర్రం చేతక్ దీనికి నిదర్శనం అన్నారు.హల్దీ ఘటి యుద్ధంలో వీరోచితంగా పోరాడి తన ప్రాణప్రయస్థితిలో ఉన్న మహారాణ ప్రతాప్ ను రక్షించడానికి 26 అడుగుల కందకం పైనుండి దూకి రక్షించడమే అందుకు నిదర్శనం అన్నారు.మహారాణా ప్రతాప్ సింగ్ మహారాజ్ విదేశీయులకు సైతం స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారుశక్తివంతమైన అమెరికా పైన రెండు దశాబ్దాలు సుదీర్ఘ



పోరాటం అనంతరం విజయం సాధించిన వియత్నాదేశ అధ్యక్షుడు స్వయంగా తమ గెలుపుకు మహారాణ ప్రతాప్ సింగ్ మహారాజ్ ప్రేరణదాయకం అని పేర్కొన్న విషయాన్నీ గుర్తు చేసారు.వియత్నం విదేశాంగ శాఖ మంత్రి భారత దేశ పర్యటనకు వచ్చినప్పుడు స్వయంగా ఉదయపూర్ లో రాణా ప్రతాప్ సమాధిని దర్శించి అక్కడ ఉన్న పిడికెడు మట్టి తీసుకొని ఈ దేశ వీరత్వం ఇక్కడ ఉన్న వీరుల ప్రేరణ మా దేశాన్ని కూడా అవసరమున్నది అని చెప్పి ఆ మట్టిని తీసుకెళ్లి వియత్నం దేశ మట్టిలో కలపడం



జరిగిందన్నారు.భారతదేశానికి, ఇక్కడ పుట్టిన వీరుల పౌరుషనికి ప్రపంచ దేశాలు సైతం ఆశ్చర్యపోయాయని అన్నారు.నేడు జరుగుతున్న భారత్ పాకిస్తాన్ యుద్ధంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చత్రపతి శివాజీ మహారాజ్, రాణా ప్రతాప్ లాంటి వీరుల స్ఫూర్తితో నేడు పాకిస్తాన్ పైన ఉగ్రవాదం పైన ఉక్కు పాదం మోపడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో రాత్రి పదిన్నర తర్వాత వ్యాపార సముదాయాలు మూసివేయాలి....

**- నిబంధనలు అతిక్రమించిన పది షాపుల యజమానులపై కేసులు నమోదు.**
**- ఆదిలాబాద్ వన్ టౌన్ సీఐ బి సునీల్ కుమార్.**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 09 :-ఆదిలాబాద్ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ లో, అసాంఘిక కార్యకలాపాలను రూపుమాపడం లో భాగంగా గత 3 రోజుల్లో రాత్రి పదిన్నర తర్వాత తెరచి ఉంచిన వ్యాపార సముదాయాల యజమానులతో కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహణ. రాత్రి పదిన్నర తర్వాత వ్యాపార సముదాయాలను మూసివేయాలనే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా పట్టణంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి పలువురు వ్యాపార సముదాయాల యజమానులు నిర్లక్ష్యంగా వహిస్తూ దుకాణాలను తెరిచి ఉండడంతో వారినీ శుక్రవారం రోజు నా ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు సీఐ బి సునీల్ కుమార్ కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెరచి ఉంచిన వ్యాపార సముదాయాలలో ముఖ్యంగా పాన్ షాప్, టీ షాప్ లు, కిరాణా షాప్, హోటల్స్, పలు రకాల వ్యాపార సంస్థల యజమానులు ఉన్నట్లు అందులోని పది మందిపై 10 కేసులు నమోదు చేస్తున్నట్లు ఆదిలాబాద్ వన్ టౌన్ సిఐ తెలిపారు. పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలను తగ్గించడానికి, శాంతి భద్రతలను పరిరక్షించడానికి, ముఖ్యంగా యువత ప్రమాదాలను గురి కాకుండా చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా శ్రేయస్సుకి నిర్వహించే కార్యక్రమాలలో ప్రజలందరూ పోలీస్ శాఖ కు సహకరించాలని సూచించారు.





# సాధారణ విద్యార్థులను ప్రయోజకులిగా తీర్చి దిద్దుతున్న గిరిజన బాలికల డిగ్రీ కళాశాల...

ఏటూరు నాగారం (ములుగు) మే9 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: నిరుపేద గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే రాష్ట్ర ప్రభుత్వం 2017 వ సంవత్సరంలోటిజి టి డబ్ల్యూ ఆర్ డి. సి(జి) ములుగు కళాశాలను మన ప్రభుత్వం స్థాపించింది. ఆ తర్వాత 2017 నుండి ఉన్నత విద్య లక్ష్యాలను ఏర్పాటు చేసుకున్న గిరిజన విద్యార్థులకు ఇది ఒక వరంగా మారింది . దీంతో ప్రతి ఏడాది ఈ గిరిజన కళాశాలలో సీట్లకు డిమాండ్ పెరుగుతూ వస్తుంది. అనుభవజ్ఞులైన ప్రత్యేక శిక్షణ పొందిన నెట్ సెట్ పీహెచ్డీ పట్టభద్రులైన అధ్యాపకులచే తరగతి గదిలో బోధన మెరుగైన విద్యా విధానాలు పొందుతున్న విద్యార్థులు నేటి సమాజంలో ఐటీసీ డిజిటల్ టెక్నాలజీని వినియోగించుకొని గిరిజన డిగ్రీ కళాశాలలో చదివిన మా విద్యార్థులు నేషనల్ ఎలిజిబుల్ టెస్ట్ , స్టేట్ ఎలిజిబుల్ టెస్టులో అర్హత సాధించారు. మరి కొంతమంది విద్యార్థులు హెచ్ సి యూ లో సీట్లు సాధించి సత్తా చాటారు.

### గ్రంథాలయ వినియోగం...

మా గిరిజన గ్రంథాలయ డిగ్రీ కళాశాలలో అన్ని గ్రూపులకు సంబంధించిన తెలుగు అకాడమీ పుస్తకాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. వీటిని విద్యార్థులు ఉపయోగించుకొని యుపిపిఎస్సి గ్రూప్స్ నెట్, సెట్ మొదలగు రంగాలలో సత్తా చాటుతున్నారు.ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల నిపుణులు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం వలన వివిధ రంగాల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారు. అలాగే మా కళాశాలలో కంప్యూటర్ నేర్చుకునే వేసులుబాటు కలదు. దీనివలన ఇంటర్నేషనల్, నేషనల్, స్టేట్ కంప్యూటర్ ల్యాబ్ ఐటీసీ బోధన డిజిటల్ ఎక్స్పరిమెంటల్ ల్యాబ్స్ వినియోగం ద్వారా బి ఎ, బీకాం, ఎంపీపీ ఎస్, మొదలగు





విద్యార్థులకు ఉపయోగపడే కంప్యూటర్ ల్యాబ్స్ అన్ని తరగతులకు ఉపయోగపడే ఐటిసి క్లాస్ రూమ్స్, డిజిటల్ క్లాస్ రూమ్స్, సౌకర్యం వినియోగించుకొని మా కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు.

### క్రీడారంగాలు ఉద్యోగాల్లో సత్తా చాటుతున్న విద్యార్థులు....

ఈ గిరిజన డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు క్రీడల్లోనూ, ఉద్యోగాల్లోనూ సత్తా చాటుతూ ఔరా అనిపించుకున్నారు. వివిధ క్రీడల్లో 50 మంది విద్యార్థులు స్టేట్, డిస్టిక్ గ్రామీణ పోటీల్లో గెలుపొందారు. చాలామంది విద్యార్థులు సౌత్ జోన్ నేషనల్ ఆల్ ఇండియా క్రీడలలో రాణిస్తున్నారు. అలాగే ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు సాధిస్తున్నారు.

### పోషక విలువలతో కూడిన ఆహారం...

మా డిగ్రీ కళాశాలలో ప్రామాణికమైన నిపుణుల సలహా మేర పోషక




విలువలతో కూడిన ఆహారం ఇవ్వడం జరుగుతుంది. పాలు గుడ్లు మాంసాహారం, ఇరుగు,నెయ్యివాతావరణానికి అనుకూలమైన ఆకుకూరలు మరియు సీజనల్ ఫ్రూట్స్ కూడా ఇవ్వబడును. సాయంకాలం సమయంలో భాగంగా స్నాక్స్ లో పల్లి పట్టి బీట్రూట్స్ మొదలగు స్నాక్స్ ఇవ్వబడును. విశాలమైన భోజనశాల, పరిశుభ్రమైన నీటి వసతి, మినరల్ వాటర్ ప్లాంట్ సౌకర్యం కలదు.

### మెరుగైన వైద్యం....

360 రోజులు 24 గంటల వైద్య సౌకర్యం కలదు.
లిలి2025 26 సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనవి
ప్రిన్సిపల్ శ్రీ వాణి:లిమా కళాశాలలో అందుబాటులో ఉన్న డిగ్రీ గ్రూపులు. బిఎ, బి కం (సి ఎ బీకాం జనరల్, ఎంపీసీ, ఎంపీసీఎస్, బి జెడ్ సి గ్రూప్స్ అందుబాటులో కలవు. పూర్తి వివరాలకై సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు: 8332 864 686, 9441804065

## వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి మీద రెడ్ క్రాస్ సింబల్



**- దేశవ్యాప్తంగా యుద్ధమేఘాలు కమ్ముకున్నవేల ముందు జాగ్రత్త చర్యలు**

వేములవాడ, మే,9, తెలంగాణ పత్రిక.ప్రభుత్వ ఆదేశాల మేరకు యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల భవనాల మీద పన్నెండు అడుగుల పొడవు వెడల్పుల తెలుపు రంగు మీద నాలుగు అడుగుల ఎరుపు రంగులో రెడ్ క్రాస్ వేయడం జరిగింది. ఇందులో భాగంగా వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి భవనం మీద వేయడం జరిగింది. యుద్ధ సమయంలో అత్యవసర వైద్య సేవలు అందించే ఆసుపత్రుల మీద దాడులు చేయకూడదనే జెనీవాలో కుదుర్చుకున్న అంతర్జాతీయ యుద్ధ నియమాల్లో భాగంగా ఈ విధమైన గుర్తు వేయడం జరిగిందని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పెంచలయ్య తెలియజేశారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ కేంద్రాలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

సంగారెడ్డి మే 8 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి... జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఈనెల 12వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఉపాధ్యాయ శిక్షణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఆదేశించారు. సంగారెడ్డిలో శుక్రవారం మండల విద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. శిక్షణకు 100% ఉపాధ్యాయులు హాజరయ్యేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు శిక్షణ ఉంటేనే వారు విద్యార్థులకు విద్యాబోధన ఎలా చేయాలని ఆలోచన వస్తుందని సీనియర్ ఉపాధ్యాయులు చెప్పే మాటలు విని వారు బోధించడం నేర్చుకుంటారని ఆయన సూచించారు. విద్యార్థులు సంగారెడ్డి జిల్లాలో రెండవ ర్యాంకు సాధించడంతో సంగారెడ్డి వచ్చే సంవత్సరం మొదటి స్థానంలో నిలవాలని వెంకటేశ్వర్లు తెలిపారు. అలాగని వచ్చి పోయే పని కాకుండా శిక్షణ తప్పకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ఉపాధ్యాయులకు ఎలా బోధించాలని విషయాన్ని ఆయన గుర్తు



చేశారు. శిక్షణ పాల్గొన్న ఉపాధ్యాయులకు అన్ని వసతులు ఉంటాయని ఇలాంటి అప్పుడు మంచి బోధన నేర్చుకుని విద్యార్థులకు మంచి బోధన చేకూర్చే విధంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు.

## నందిపేట మండల కేంద్రంలో తప్పిన ప్రమాదం...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:-9నందిపేట మండల కేంద్ర నియో లిటిల్ ఫ్లవర్ పాఠశాల ఎదురుగా గల ఇంట్లో శుక్రవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో సిలిండర్ లీకై ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి.ఇంట్లో ఉన్న గంధం గంగమణి కేకలు పెడుతూ బయటకు రావడంతో స్థానికులు వెంటనే తేరుకొని మంటలు ఆర్పేందుకు శతవిధాల ప్రయత్నం చేసి చివరకు మంటలను ఆర్పేశారు.స్థానిక యువకులు మంటలను ఆర్పడం వల్ల పెను ప్రమాదం తప్పడంతో చుట్టుపక్కల వాళ్లంతా ఊపిరి పీల్చుకున్నారు. మంటలంటుకోవడం వల్ల ఇంట్లో ఉన్న విలువైన బట్టలు, బెడ్డు కాలిపోయాయి.మంటలు ఆర్పే సమయంలో స్థానికులు నీళ్లు పోయడం వల్ల ఇంట్లో ఉన్న బియ్యము ఇతరాత్ర సామానంత పనికిరాకుండా పోయింది. ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది మాట్లాడుతూ., అగ్ని ప్రమాదం జరిగిందని మాకు సమాచారం



అందిన వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నామని అంతలోపే స్థానిక యువకులు మంటలు ఆర్పేయడం జరిగిందని, లేదంటే పెను ప్రమాదం సంభవించేదని అన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 9 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో లక్ష డెబ్బై వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దారులకు అందించారు అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందిన నరాని మయూరి, బంగ్లా చంద్రకళ టేకుమల్ల శంక్రీస్ కాశ లింగవ్వ.గుండెల్లి చంద్రకళ. అస్త్ర బేగంలకు ఈ చెక్కులను అందించారు ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ చెక్కుల కోసం సహకరించిన కేకే మహేందర్ ఆది శ్రీనివాస్ పొన్నం ప్రభాకర్ హమీద్ తో పాటు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు హమీద్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో నిరుపేదలు అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారికి ఆరోగ్యశ్రీ కింద మూడు లక్షల నుండి పది లక్షల రూపాయల వరకు పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో బడుగు బలహీన వర్గాలకు ఈ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం రోజుకు 18 గంటలు కాంగ్రెస్ పార్టీ అధినాయకులు, కార్యకర్తలు పనిచేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు గత ప్రభుత్వాలు నిరుపేదలకు చెందవలసిన సీఎం నిధుల చెక్కులను లబ్దారులకు పంపిణీ చేసే క్రమంలో కమిషన్లు



పొందిన గనత గత ప్రభుత్వానిది కానీ కాంగ్రెస్ ప్రజాపాలన లో ఎక్కడా ఒక్క పైసా ఆశించకుండా ప్రజా సేవ చేయడం కాంగ్రెస్ లక్ష్యం ప్రజాసేవే మా బాధ్యతగా కార్యకర్తలు పనిచేస్తున్నారని వారిని చూసి నేను గర్వపడుతున్నాను ఈ కార్యక్రమంలో, పార్టీ సోషల్ మీడియా శనిగరపు శంకర్, ఏఎంసీ డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య, యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్, లక్కం నాంపల్లి సినియర్ నాయకులు, జంగం రాజులు, బంగ్ల రాజు గౌడ్, బంటు ప్రసాద్, టేకుమల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డి 20.6 కిలోల గంజాయి స్వాధీనం

సంగారెడ్డి మే 9(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి... సంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ అధికారులు మహారాష్ట్ర ఔరంగాబాద్ కు చెందిన ఆపరేటర్ గా పనిచేస్తున్నారు. వచ్చే జీతం సరిపోవడంలేదని గంజాయి వ్యాపారం చేస్తూ ఎక్సైజ్ పోలీసులకు శుక్రవారం పట్టుబడ్డారు. ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేస్తుండగా, 20.6 కేజీల గంజాయిని వాహనంలో తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విలువ రూ. 10 లక్షలు విలువ ఉంటుందని ఎక్సైజ్ సీఐ నజీర్ పాషా తెలిపారు. ముంబై హైవే ఉండడంతో మహారాష్ట్ర కర్ణాటక ఔరంగాబాద్ కు చెందిన చాలామంది గన్ సాయి వ్యాపారులు రావడం పోవడం జరుగుతుంది కాబట్టి ఎక్సైజ్ అధికారులు మునిపల్లి గాని సంగారెడ్డి చౌరస్తా గాని లేదా ఆర్సిపూర్ గాని వివిధ ప్రాంతాల్లో ఉంచినట్లయితే ఎక్కువ మోతాదులో గంజాయి వ్యాపారులు దొరుకుతారని తెలిపారు. బైకులలో కూడా గంజాయి సరఫరా అవుతుందని ఆయన తెలిపారు. ఎవరికి



సమాచారం తెలిసిన సంగారెడ్డి ఎక్సైజ్ ఆఫీసర్కు ఫోన్ చేయాలని వారు తెలియజేశారు. ప్రస్తుతం రోజుల్లో బస్సులలో కూడా గంజాయి వ్యాపారం చేస్తున్నారని బస్సులలో కూడా తనిఖీ చేసే విధానం చేపడుతామని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య....

**-ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్**

ఇబ్రహీంపట్నం మే 09 (తెలంగాణ పత్రిక):-ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ అన్నారు.2025-26 విద్యా సంవత్సరంలో భాగంగా ప్రభుత్వం తలపెట్టిన బడిబాట కార్యక్రమాన్ని ఈ సంవత్సరం ముందస్తుగా మే నెలలోనే ప్రారంభించడం జరిగింది.ప్రధానోపాధ్యాయులు రవీందర్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగింది.ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని,ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన జరుగుతుందని,ఉచిత



పాఠ్యపుస్తకాలు,ఉచిత యూనిఫార్మ్,ఉచిత నోట్ పుస్తకాలు,మధ్యాహ్న భోజనము అందించబడుతుందని తెలియజేయడం జరిగింది.దానికి స్పందనగా తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన రావడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేష్,శ్రీమతి ప్రమీల,లలిత తదితరులు పాల్గొన్నారు.

## బైక్ దొంగ అరెస్ట్.. కొలిక్కి వచ్చిన గుడి దొంగతనాలు



**- రెండు బైక్ లు స్వాధీనం**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:-9మోపాల్ చౌరస్తాలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎలాంటి పత్రాలు లేకుండా బైక్ పై ప్రయాణిస్తున్నా పాత నేరస్తుడిని పట్టుకుని విచారించగా మోపాల్ మండలంలో జరిగిన బైక్ దొంగతనాలతో పాటు గుడి దొంగతనాల కేసులు కొలిక్కి వచ్చాయని నిజామాబాద్ సౌత్ రూరల్ సిఐ సురేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం మోపాల్ పోలీస్ స్టేషన్ లో సిఐ సురేష్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం మోపాల్ చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తుండగా నిజామాబాద్ నగరంలోని రోటరి నగర్ కు చెందిన భూమిగారి నవీన్ అనే పాత నేరస్తుడు పట్టుబడ్డాడు. అతన్ని విచారించగా మోపాల్



పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రెండు బైక్ దొంగతనాల కేసులతో పాటు మోపాల్ మండలంలోని మంచిప్ప గ్రామ శివారులో, ముదక్ పల్లి గ్రామంలోని రెండు గుడిలలో జరిగిన దొంగతనాలు కేసులు కొలిక్కి వచ్చాయన్నారు.నవీన్ పై ఇది వరకే నగరంలోని 4వ టౌన్ పరిధిలో దొంగతనాల కేసులు నమోదు కాగా పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపగా మూడు సంవత్సరాల జైలు జీవితం గడిపారన్నారు. రెండు సంవత్సరాల క్రితం జైలు నుంచి విడుదలైన తర్వాత నవీన్ ఆటో నడుపుతున్నాడని అయినప్పటికీ డబ్బులు సరిపోవడం లేదని మళ్ళీ దొంగతనాలకు చేస్తున్నాడని తెలిపారు. నవీన్ వద్ద రెండు బైక్ లు స్వాధీనం చేసుకుని రిమాండ్ కు పంపుతున్నట్లు సీఐ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్సై యాదగిరి, ఏఎస్సై రమేష్ తో పాటు సిబ్బందిని సీఐ అభినందించారు.

# రెండు బైకులు ఢీ...

డోర్నకల్ మే 9 (తెలంగాణ పత్రిక) మరిపెడ మున్సిపాలిటీలోని మరిపెడ చౌరస్తా జాతీయ రహదారి 365 పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ సమీపంలో గురువారం రాత్రి 12 గంటల సమయంలో రెండు బైకులు పల్సర్ ఎన్ఎస్ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరో వ్యక్తికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో రెండు బైకులు వేగంగా నడిపిస్తుండగా మరో బైక్ డ్రైవర్ తన బైక్ను అదుపులోకి ఉంచలేకపోయాడు దీంతో రెండు బైకులు ఢీకొన్నాయి. ప్రమాదంలో గాయపడిన వారిని వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు అయితే ఇద్దరు వ్యక్తులు అక్కడే మరణించారు. మరణించిన వ్యక్తి పేరు గుగులోతు కార్తీక్(22) అతను బొజ్యా తండా బవోజిగూడెం గ్రామపంచాయతీ నందు నివసిస్తున్నాడు. మరో వ్యక్తి భూక్య సంతోష్(20) ఎంకురం తండా



బావోజి గూడెం గ్రామపంచాయతీ నందు నివసిస్తున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ మెదక్ జిల్లా చైర్మన్ గా బాలసాయి ప్రసాద్...

వెల్దుర్తి, మే 09, (తెలంగాణ పత్రిక): జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ( నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్) మెదక్ జిల్లా చైర్మన్ గా బాలసాయి ప్రసాద్ కు నియామక పత్రం అందజేసినట్లు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఎంవిఎల్ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బాలసాయి ప్రసాద్ మాట్లాడుతూ తనకు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ చైర్మన్ గా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మెదక్ జిల్లా మాసాయిపేట మండలం పోతాన్ పల్లి గ్రామానికి చెందిన బాలసాయి ప్రసాద్ నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ మెదక్ చైర్మన్ గా మారుమూల గ్రామ ప్రాంతం నుండి నియామకమయ్యారు. తనకు అప్పగించిన బాధ్యతలను మనస్సాక్షిగా, క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. తనకు మెదక్ జిల్లా చైర్మన్ గా బాధ్యతలు అప్పగించిన వ్యవస్థాపక జాతీయ చైర్మన్ డాక్టర్ ఎంవిఎల్ నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. కాగా చైర్మన్ గా తన ఎంపికకు సహకరించిన జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ పొట్టపెంజర రమేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ద్వారా వినియోగదారులు నేరుగా మార్కెట్లో పాల్గొనేలా చేయడంతో పాటు ప్రజా సంక్షేమాన్ని సాధించడానికి కృషి చేస్తామన్నారు.



ప్రైవేటు మరియు ప్రభుత్వ రంగాలకు చెందిన అన్ని వస్తువులు, సేవలు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ పరిధిలోకి వస్తాయన్నారు. వినియోగదారుల హక్కులను అమలు చేయుటకు తయారీదారులు, వ్యాపారులు, విక్రేతలు, సేవల ప్రధాతల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడటానికి జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వినియోగదారుల చేతుల్లో ఒక ఆయుధం లాగా పనిచేస్తుందని పేర్కొన్నారు. మెదక్ జిల్లా వినియోగదారుల హక్కుల కమిషన్ చైర్మన్ గా ఎన్నికైన బాలసాయి ప్రసాద్ ను పలువురు అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు.

# డివిజన్ టాపర్ గైని హిందూకు ఘనంగా సన్మానం..

## - సామాజిక ఆశయ సాధన సేవా సంఘం సంస్థ, దళిత సంఘం ఆధ్వర్యంలో...

కోటగిరి తెలంగాణ పత్రిక మే 9.కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణం సంగమేశ్వర కాలనీలో అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గైని రవి కూతురు గైని హిందూ ఇంటర్మీడియట్ ఫలితాలో డివిజన్ టాపర్ గా 957 మార్కులు సాధించిన హిందూకు సామాజిక ఆశయ సాధన సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సందుల గంగారం సంస్థ సభ్యులు, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో గైని హిందుకు ఘనంగా సన్మానించారు. ఈ సన్మానం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొని ఘనంగా ఆమెకు సన్మానించి మెమొంటోను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ఇంటర్మీడియట్ ఫలితాలో డివిజన్ టాపర్ గా మార్కులు సాధించినందుకు ఆమెకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి పట్టుదలతో ఉంటూ ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో బాన్సువాడ ఏఎంసీ మాజీ చైర్మన్ నర్సింలు అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైషయ్య గైని రవి బాన్సువాడ డివిజన్ ఉపాధ్యక్షులు మన్ని చిన్న సాయిలు కొత్తబాద్ మాజీ సర్పంచ్ సాయిలు బోర్లం మాల మహానాడు అధ్యక్షులు డాక్టర్ సాయిలు దేశాయిపేట్ అధ్యక్షులు నేల కంటి గంగాధర్ ఇబ్రహీంపేట్ అధ్యక్షులు శివయ్య వివిధ గ్రామాల అంబేద్కర్ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం...

## - ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..

తెలంగాణ పత్రిక ప్రతినిధి,వీణవంక,మే 10.వీణవంక మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా, గురువారం రాత్రి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. శ్రీలక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం వేద పండితులు బ్రహ్మశ్రీ జగదీశ్వర్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ ఆస్థాన పూజారి సతీష్ కుమార్ శర్మ పూజలు నిర్వహించగా,కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే మాజీ మండల వైస్ ఎంపీపీ రాయి శెట్టి లత- శ్రీనివాస్ దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. మహిళలు, భక్తులు, గ్రామస్తులు కుటుంబ సమేతంగా సంతోష సంబరాల తో పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం సామూహిక కుంకుమార్చనలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని, ప్రత్యేక పూజలు జరిపారు.



# అర్హులైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

తెలంగాణ పత్రిక (కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా):నిరుపేదల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకే ఇండ్లు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ వార్డు 1 ఎస్. సి. కాలనీలో గల ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలోని లబ్ధిదారుడి ఇంటిని పరిశీలించి, లబ్ధిదారుడి ఆదాయం, కుటుంబ నేపథ్యం, రేషన్ కార్డు వంటి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, అనరుహుల పేర్లు జాబితాలో ఉన్నట్లయితే విచారించి వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు.



ప్రభుత్వం అర్హులకు మాత్రమే ఇండ్లు మంజూరు చేస్తుందని, ఈ నేపథ్యంలో జాబితాలో గల పేర్లను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్ ను, ఎంపీడీవోను కలిసిన కాంగ్రెస్ యువ నాయకులు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మే 10.వీణవంక మండల నూతన తహశీల్దార్ మంజులను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన ఇందిరమ్మ ఇళ్ళు నిజమైన నిరుపేద అర్హతకలిగిన వారికే ఇవ్వాలని, ఎంపీడీవో శ్రీధర్ ను వీణవంక మండల పలు సమస్యల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శీలం సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మహ్మద్ సోయల్, గంధం బాలస్వామి,సీనియర్ కాంగ్రెస్ యువనాయకులు మంధల అనిల్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి, సాగంటి చంద్రశేఖర్, దాసరపు రాకేష్, కార్యదర్శి, వొరెం అఖిల్, రామకృష్ణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మే 10.వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో ఆలయకమిటి వారి సహకారంతో ప్రతి శుక్రవారం అన్నప్రసాద వితరణను దాతల సహకారంతో చేయుచున్నారు. ఇందులో భాగంగా ఈ శుక్రవారం 12 వ వారం మల్లారెడ్డి పల్లి గ్రామ వాస్తవ్యులు జంగ సంపత్ – చిలుకమ్మ దంపతులు జంగ మణిదీప్ ,జంగ మనోజ్, గోపాల మల్లయ్య అన్నప్రసాద వితరణ చేశారు . ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ... ఇక్కడ స్వయంభు వెలసిన శ్రీ పెద్దమ్మ దేవాలయంలో ప్రతి శుక్రవారం భక్తులు ఈ అమ్మవారి సేవలో తరించాలని ఇక్కడ ఎలాంటి ప్లాస్టిక్ గ్లాసులు, గాని పేపర్ ప్లేట్లు గాని వాడకుండా పర్యావరణాన్ని రక్షిస్తున్నామని ప్రతి ఒక్కరు కూడా ఈ వార వారం అన్నప్రసాద వితరణ



కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ మాలదారులైన స్వాములు పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

# ఎన్టీఆర్ వీరాభిమాని ఆవునూరి జయరాజు కన్నుమూత...

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మే 10. వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు, ఎన్టీఆర్ వీరాభిమాని ఆవునూరి జయరాజ్ అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఉపాధి నిమిత్తం గోదావరిఖనిలో స్థిరపడగా ఎన్టీఆర్ రాజకీయాలకు ఆకర్షితుడై, ఎన్టీఆర్ మొదలు చంద్రబాబు నాయుడు వరకు టిడిపిలో పలు కార్యక్రమాలలో నాయకత్వహిస్తూ, 1983 నుండి టిడిపిలో సేవలందిస్తూ, ఎమ్మెల్యే అభ్యర్థి స్థాయికి ఎదిగి, ఆర్థికంగా బలంగా లేకపోవడంతో ఉన్నత స్థాయికి ఎదగలేకపోయాడని, మంచి నాయకత్వ లక్షణాలు కలిగిన నాయకుడని, అనారోగ్య కారణాలతో మరణించడం మమ్మల్ని కలిసి వేసిందని, మిత్రులు, కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తపరిచారు.



# యర్రవరం బాల ఉగ్ర నరసింహ స్వామి దేవాలయంలో మహా అన్నదానం

## - పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు కృపారాణి -

కోదాడ : మే 09 (తెలంగాణ పత్రిక )కోదాడ మండల యర్రవరం గ్రామంలోని శ్రీ ధూళ్ళగుట్ట బాలఉగ్ర నరసింహ స్వామి దేవాలయ క్షేత్రం నందు శుక్రవారం యర్రవరం పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు కృపారాణి దంపతుల కుమార్తె అమెరికాలో ఎమ్మెస్ చదువు పూర్తి చేసుకొని ఉన్నత ఉద్యోగం సాధించిన సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 10 వేల మందికి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుమార్తె అమెరికాలో ఎంఎస్ చదువు పూర్తి చేసుకొని ఉన్నత ఉద్యోగం సాధించిన సందర్భంగా మొక్కులు తీర్చుకొని అన్నదానం చేసినట్లు తెలిపారు. స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ



చైర్మన్ నలజాల జగన్నాథం, నాగేశ్వరరావు, రావుల వెంకటేశ్వర్లు, నలజాల కొండల్ కోదాడ మాజీ కౌన్సిలర్ సుబ్బారావు, సాతులూరి భాస్కర్ రావు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో విద్యుత్ అంతరాయం...

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మే 9వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ సబ్స్టేషన్లో సాయంత్రం4–6 గంటల మధ్య పోతిరెడ్డిపల్లి, హిమ్మత్ నగర్, కొండపాక గ్రామాల్లో కరెంట్ అంతరాయం ఉంటుందని, అలాగే వీణవంక సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుండి 10 గంటల మధ్య వీణవంక, రామకృష్ణాపూర్, కనపర్తి, రెడ్డిపల్లి, అచ్చంపల్లి, కొత్తపల్లి, నర్సింగాపూర్, లస్మక్క పల్లి బ్రాహ్మణపల్లి గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, విద్యుత్ వినియోగదారులు మెంటేనెన్స్ కు సహకరించాలని, వీణవంక ట్రాన్స్కో ఏ ఈ సురేశ్వర చారి ఓ ప్రకటనలో తెలియజేశారు.



# ప్రభుత్వం పంపిణీ చేసిన భూమికి హద్దులు నిర్ణయించండి

ఇల్లంతకుంట మే 9 ఇల్లంతకుంట రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘ సభ్యులు శుక్రవారం ఇల్లంతకుంట తాహశీల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1978లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ దళితులకు నివాస స్థలాలు పట్టాలు ఇవ్వడం జరిగిందని అందులో భాగంగా కొన్ని ప్లాట్లకు సంబంధించి భూసేకరణ చేసి పంపిణీ చేయకుండా అలాగే వదిలేశారని గత రెండు సంవత్సరాల క్రితం దళితులు అప్పటి ఎమ్మార్వో సర్వే చేసి హద్దులు నిర్ణయించడం జరిగింది కానీ అదే సర్వే నెంబర్ లో ఉన్న ఒక రైతు ఈ భూమి తనదే అని ప్రభుత్వం తప్పుగా సర్వే చేసిందని కోర్టు ద్వారా అంబేద్కర్ సంఘ సభ్యులకు నోటీసులు ఇవ్వడం జరిగిందని కాబట్టి స్థానిక రెవెన్యూ అధికారులు మరొకసారి అట్టి భూమిని సర్వే చేసి హద్దులు నిర్ణయించి 1978లో ఎంతమందికి పట్టా ఇష్యూ చేశారో దానికి సంబంధించి పూర్తి



వివరాలు ఇవ్వాలని స్థానిక తాహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ%శ% అధ్యక్షులు పసుల నరేష్ కుమార్ సీనియర్ నాయకులు పసుల వెంకన్న గన్నేర%శ% నర్సయ్య అంబేద్కర్ సంఘ సభ్యులు అనిల్ సంజిత్ అనిల్ శ్రీనివాస్ లచ్చయ్య మల్లేశం గ్రామ దళితులందరు పాల్గొన్నారు.

# లైసెన్స్ సర్వేయర్లు శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



యదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మే 09లైసెన్సు సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ యం.హనుమంత రావు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అభ్యర్థులు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం) ఒక అంశంగా ఉండి కనీసం అరవై శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు.ఐటిఐ నుండి డ్రాఫ్ట్ మన్ (సివిల్), డిప్లమా సివిల్, బీటెక్ సివిల్ లేదా ఇతర సమానమైన విద్యా అర్హత కలిగి ఉండాలి. శిక్షణ ఫీజు ఓసి అభ్యర్థులకు రూ. 10,000/- లు, బీసీ అభ్యర్థులకు రూ. 5,000/- లు, ఎస్సీ /ఎస్టీ అభ్యర్థులకు రూ. 2,500/- చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు.ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రంలో మొత్తం 50 పనిదినాలలో తెలంగాణ అకాడమీ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు.అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా భూమి, రికార్డుల కార్యాలయం, కలెక్టరేట్, యదాద్రి భువనగిరి జిల్లా సెల్ నెంబర్లు 9177773713: 9640043847 లకు సంప్రదించాలని సూచించారు.

# మిస్ వరల్డ్‌ల పర్యటనకు ఘనంగా స్వాగతించేలా ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు వెల్లడి**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 09శుక్రవారం జిల్లా కలెక్టర్ ఈనెల 15వ తేదీ సాయంత్రం ప్రపంచ సుందరి మణులు పోచంపల్లి చేనేత వస్త్ర పరిశ్రమ మ్యూజియం ను తిలకించేందుకు పర్యటించనున్న నేపథ్యంలో రాష్ట్ర సంచాలకులు డాక్టర్ లక్ష్మి తో డి.సి.పి.ఆకాంక్ష్ యాదవ్, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వీరారెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామంగా యునెస్కో గుర్తింపు పొందినందున, సంస్కృతి సంప్రదాయాలతో మ్యూజియం ను పచ్చదనంతో, పూలమొక్కలతో అందంగా తీర్చిదిద్దుతామన్నారు.మ్యూజియం లో చూపరులను ఆకర్షించేలా చేనేత వస్త్రాల అందమైన ఫోటోలు ఏర్పాటు చేస్తామన్నారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను పుణికి పుచ్చుకున్న చేనేత వస్త్ర పరిశ్రమ ప్రపంచవ్యాప్తంగా ఆదరణ చురగొంటున్న తరుణంలో భూదాన్ పోచంపల్లి చేనేత పరిశ్రమ ఇకపై మరింతగా విశ్వ వ్యాప్తం కానున్నదని, విశ్వసుందరి లను సాదరంగా ఆహ్వానించేందుకు అందుకు తగినట్లుగా మర్యాదగా హుందాగా ప్రవర్తించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.ముందుగా కోలాటంతో స్వాగతం పలుకుతామన్నారు.అనంతరం వివిధ స్టాల్స్ తో ఇక్కత్ ప్రాముఖ్యతను వివరిస్తూ సింగిల్ ఇక్కత్, డబల్ ఇక్కత్ లను తెలియజేస్తామని వారు కూడా వీక్షించనున్నట్లు తెలిపారు.అంతకుముందు సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు .పోచంపల్లి మున్సిపాలిటీ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, చెత్త చెదారం తొలగించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు.అహ్లాదం ఉట్టిపడేలా స్వాగత ద్వారం గా పోచంపల్లి నిలవాలని,సంప్రదాయ సిద్ధమైన ఆర్చీలతో, రంగవల్లులతో, ముగ్గులతో, స్వాగత తోరణాల తో పట్టణం అందంగా, విద్యుత్ దీపాలంకరణ చేయాలన్నారు.మీడియా ప్రతినిధులకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలన్నారు.విద్యుత్ శాఖ, ఫైర్ స్టేషన్,అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వైద్యశాఖ అధికారులు అందుబాటులో ఉండాలని పోచంపల్లి లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి విస్తృత వైద్య సేవలందించాలన్నారు.మున్సిపల్ అధికారులు ఎల్లవేళలా



అందుబాటులో ఉండాలని స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని తెలిపారు.పోలీస్ శాఖ అధికారులు భద్రత దృష్టిలో ఉంచుకొని బందోబస్తు చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి, జడ్పీ సీఈవో శోభారాణి, టూరిజం కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఉపేందర్ రెడ్డి, చౌటుప్పల ఆర్డీవో శేఖర్ రెడ్డి ఏసీపీలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలో మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి



**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

తెలంగాణ పత్రిక (కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):నర్సరీలో పెంచుతున్న ముక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం అడ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నర్సరీలోని మొక్కలు ఉండిపోకుండా ప్రతిరోజు సకాలంలో నీటిని అందించాలని, పశువులు రాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని పంచాయితీ కార్యదర్శి ఆదేశించారు. అనంతరం అడ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. ముందస్తు అనుమతి లేకుండా వైద్యులు, సిబ్బంది విధులకు గైరహాజరు కాకూడదని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. నెలవారీగా పరీక్షలకు వచ్చే గర్భిణులను అంబులెన్స్ ద్వారా తీసుకురావాలని తెలిపారు. గర్భిణులు సమయానుసారంగా అవసరమైన పరీక్షలు చేయించుకోవడంతో పాటు సరైన పోషక ఆహారం, మందులు తీసుకోవాలని, ఆరోగ్యం పట్ల జాగ్రత్త పాటించాలని తెలిపారు. గ్రామంలో రూర్బన్ పథకం క్రింద నిర్మిస్తున్న సామూహిక మరుగుదొడ్డి సముదాయము నిర్మాణ పనులను పరిశీలించి జూన్ మొదటి వారంలోగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, వైద్యులు, ఇబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 4 నెలల్లో యాతాలకుంట టన్నెల్ పూర్తి చేయాలి...

**- మంత్రి తుమ్మల**

**- 5 నియోజకవర్గాలకు ఈ సంవత్సరమే సీతారామ ద్వారా సాగునీరు సరఫరా**

**- యాతాలకుంట టన్నెల్ పనులను పరిశీలించి, అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల**



సత్తుపల్లి,మే 9(తెలంగాణ పత్రిక)సీతారామ ఎత్తిపోతల పథకం యాతాలకుంట టన్నెల్ పనులు 4 నెలల్లోపూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శుక్రవారం సత్తుపల్లి మండలం యాతాలకుంటలో సీతారామ ప్రాజెక్టు క్రింద నిర్మిస్తున్న యాతలకుంట టన్నెల్ నిర్మాణ పనులను పరిశీలించి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ లు ముజమ్మిల్ ఖాన్, జితేష్ వి. పాటిల్ లు, అశ్వారావుపేట, సత్తుపల్లి ఎమ్మెల్యే లు జారే ఆదినారాయణ, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి, సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా మెయిన్ కెనాల్, 3 పంప్ హౌస్ లు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకున్నామని, రాజీవ్ లింక్ కెనాల్ ఏర్పాటు చేసుకొని రాబోయే వానాకాలం దుమ్ముగూడెం ఆనకట్టకు గోదావరి నీరు రాగానే వైరా ప్రాజెక్టుకు, పినపాక నియోజకవర్గం తుమ్మలపల్లి వద్ద మారేడుపాక ఎత్తిపోతల పథకం ప్రారంభించి 25 వేల ఎకరాల ఆయకట్టు, కొత్తగూడెం నియోజకవర్గంలో యూటిలు ఏర్పాటు చేసుకొని అన్ని చెరువులకు నీళ్ళు వదిలేటట్లు ఏర్పాటు చేయాలని అన్నారు.సత్తుపల్లి ట్రంక్ టన్నెల్ 1.8 కిలోమీటర్లకు గాను 1.2 కిలో మీటర్లు పూర్తయిందని, పెండింగ్ ఉన్న 600 మీటర్ల పనులు 4 నెలల్లో పూర్తి చేయాలని, అవసరమైతే మరో నిచ్చెన పెట్టుకోవాలని, అప్పటి లోపు అవసరమైన అక్వాడెట్ లు, ఇతర నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు. శాసనసభ్యులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన భూ సేకరణ చేపట్టాలని అన్నారు.వానాకాలం పంట సమయంలో గోదావరి జలాలు రైతులకు ఉపయోగపడాలని, ప్రభుత్వం రాజీవ్ కెనాల్, యాతాలకుంటపై చేసిన ఖర్చు సద్వినియోగం కావాలని అన్నారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలు సస్యశ్యామలం కావాలనే ఆకాంక్షతో ఈ ప్రాజెక్టు చేపట్టామని, దీనిని పూర్తి చేయాలని అన్నారు.సత్తుపల్లి, పినపాక, మధిర, వైరా, అశ్వారావుపేట నియోజకవర్గాలకు ఈ సంవత్సరమే సాగునీరు అందాలని అన్నారు. వైరా ప్రాజెక్టు క్రింద లక్ష 30 వేల ఎకరాల ఆయకట్టుహౌస్థిరీకరణ జరుగుతుందని అన్నారు. నాగార్జునసాగర్ నీళ్ల రాకపోయినా రైతులకు ఇక ఇబ్బంది ఉండదని అన్నారు.సీతారామ ప్రధాన కాలువ శుభ్రం చేయాలని, నీరు వదిలితే త్వరగా వైరా ప్రాజెక్టులోకి నీళ్లు వెళ్లేలా చూసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి సమస్యలు వచ్చిన కలెక్టర్ దృష్టికి తీసుకొని పోవాలని అన్నారు. ప్రతి సమస్య వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అటవీ అభ్యంతరాలు, భూసేకరణ, లీగల్ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సిఇ ఏ. శ్రీనివాస రెడ్డి, ఎస్ఇ ఎస్. శ్రీనివాస రెడ్డి, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసా చారి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల హక్కులను కార్పోరేట్లకు తాకట్టు పెట్టాలని చూస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం

**- సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 09కార్మికుల హక్కులను కార్పోరేతకు కట్టబెట్టాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం చూస్తుందని సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.టంగుటూరు గౌతమి ఎక్స్పోస్ కార్మికుల తో ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కరపత్రాన్ని కార్మికులతో విడుదల చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిలిందని అన్నారు.కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడులను అమల్లోకి తెస్తున్నారు అని అన్నారు.12 గంటల పనిని అట్టి విధానాన్ని చట్టబద్ధం చేస్తున్నారు అదేవిధంగా సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తున్నది కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ లను కఠిన తరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు నరేంద్ర మోడీ మూర[illegible]ంగా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన అన్నారు.ఉమ్మడి భేర సారాల హక్కులను తొలగించి వాటిని బి.ఎన్.ఎస్ చట్టం ద్వారా నాన్ బెయిల్ బుల్ కేసులుగా మార్చడం పనిగా పెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పని స్థలాల వద్ద ఏటి మీటింగులు కరపత్రాల పంపిణీ వంటి వాటిని సైతం నిషేధించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులన్నింటిని తుంగలో తొక్కుతున్నారని ఆయన అన్నారు చట్టాలు అమలు చేయని యజమాన్యాలకు శిక్షలు తగ్గించడం కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటెంట్ విభాగంగా మార్చడం వర్కర్లను కార్మికులుగా గుర్తించకుండా పోవడం వెట్టిచాకిరి చేసే విధంగా లేబర్ కోడులు రూపొందించారని అన్నారు.అందుకే కార్మికులందరూ ఐక్యంగా ఉండి కార్మిక హక్కులను కాపాడుకునేందుకు సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ సంఘీ రాజు గౌతమి ఎక్స్పోస్ జనరల్ సెక్రటరీ దూడల శ్రీధర్ నంద ఐలయ్య బాల నరసయ్య ఎల్ఈడి లక్ష్మణ్ వీరేశం కొంతం నరసయ్య పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ..



నిర్మల్ జిల్లా :- ప్రతినిధి- సాయన్న ) మే 9 ( తెలంగాణ పత్రిక) జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో శుభాకాంక్షల సందడి నెలకొంది. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపినవారిలో వివిధ శాఖల అధికారులు గోవింద్, జీవరత్నం, శ్రీనివాస్, విజయలక్ష్మి, నరసింహారెడ్డి, అశోక్, శంకరయ్య, రామ్ గోపాల్, విష్ణువర్ధన్, ఖాలిక్ అహ్మద్, రాజేందర్, సుభాష్ తదితరులు ఉన్నారు.

# వికలాంగుల హక్కుల సమస్యలు పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి జయప్రదం చేయండి

**- ఎన్. పి.ఆర్.డి.జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్..**

**- 16,17 న ధర్నా, ముట్టడి కార్యక్రమం కరపత్రాలు ఆవిష్కరించడం**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 09ఆలేరు మండల కేంద్రంలోని బస్టాండు చౌరస్తాలో దగ్గర వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి మండల కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 16 17 తేదీల్లో జరగబోయే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ముట్టడి విజయవంతం చేయాలని శుక్రవారం రోజు కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్.పి.ఆర్.డి. జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ..యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగులందరికీ అంథోదయ్యా రేషన్ కార్డ్స్ ఇచ్చి అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి దాంట్లో కూడా వికలాంగులకు స్పెషల్ కోట లో వికలాంగులకు ఇండ్లు కూడా మంజూరు చేయాలని కోరడం జరిగింది.అదేవిధంగా 2010 నుండి పెన్షన్ పొందుతున్న ప్రతి వికలాంగులకి యూ డి ఐ డి కార్డు పంపిణీ చేయాలని స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసిన వారికి వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని,అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో వికలాంగులతో ప్రత్యేకంగా శ్రమ శక్తి సంఘాలను ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు జారీ చేసి 150 రోజులు పని కల్పించాలి,రోజుకు 600 ఇవ్వాలని కూడా డిమాండ్ చేయడం జరిగింది.ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలతో సతమతమవుతున్న వికలాంగులకు చేయూతనిచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కూడా ఎన్పిఆర్డి గా డిమాండ్ చేస్తున్నాము అదేవిధంగా ఈనెల 16 17 తేదీల్లో జరగబోయే ధర్నాకు అనేకమంది వికలాంగులు



వచ్చి తమ ఆవేదనని చెప్పుకోవాలను కూడా మండల వికలాంగులకు పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి ఆలేరు మండల నాయకులు జి దాసు మండల నాయకులు చొప్పదండి నాగేష్ మెట్ట శేఖర్ జె సిద్ధులు పిక్క గణేష్ యారా భాస్కర్ నల్లమాస తులసయ్య విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు
# పేదలకు వరంలాంటిది:ఎమ్మెల్యే కుంభం

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 9:కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు పేదలకు వరం లాంటిదని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి.షాది ముబారక్.చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని ఈ సందర్భంగా మండలానికి చెందిన 67 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చెక్కులను పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదవారికి కళ్యాణలక్ష్మి. షాదీ ముబారక్. ఎంతో ఆసరగా నిలుస్తుందన్నారు 67 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కులతో మొత్తం67.07.772లను పంపిణీ చేశామని తెలిపారు అదేవిధంగా 27 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.9.67.500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశామన్నారు కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల బీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో



జితేందర్ రెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మార్కెట్ కమిటీ చైర్మన్ భుక్య భీమానాయక్ కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య నాయకులు తుమ్మల శ్రీనివాస్ పలుసం సతీష్ గౌడ్ పబ్బు ఉపేందర్ బోస్ వంగాల అశోక్ గౌడ్ బద్దం సంజీవరెడ్డి బాతరాజు బాలనరసింహ చిలుగూరి సత్తిరెడ్డి చెరుకు శివయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ వెలువర్తి గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి మామిడి సత్తిరెడ్డి బత్తిని లింగయ్య సహదేవ్ కాసుల వెంకన్న కొండూరు సాయి కొండూరు భాస్కర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మైసొల్ల ప్రవీణ్ కుమార్ ఎండి సయ్యద్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్ యుఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు
## -సౌజన్య, ప్రొబేషనరీ ఎస్సై, రాజగోపాలపేట-
## మహిళలు మౌనం వీడి ఫిర్యాదు చేయాలి

నంగునూరు, మే 09(తెలంగాణ పత్రిక): అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దని రాజగోపాలపేట ప్రొబేషనరీ ఎస్సై సౌజన్య సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట గ్రామ పంచాయతీ ఆవరణలో మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, అపరిచిత వ్యక్తుల మోసాలపై ప్రజలకు సిద్దిపేట షీ టీమ్ ఆధ్వర్యంలో రాజగోపాలపేట ప్రొబేషనరీ ఎస్ఐ సౌజన్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఏదైనా ఇస్తామని చెప్తే నమ్మ వద్దన్నారు. కొన్ని డబ్బులు పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయని మోసం చేసేవారు ఉంటారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దు అని చెప్పారు. సామాజిక మాధ్యమానికి(సోషల్ మీడియాకు) దూరంగా ఉంటే భవిష్యత్ మంచిగా ఉంటుందన్నారు. ఏదైనా నేరం జరిగినప్పుడు మహిళలు మౌనం వీడి ఫిర్యాదు చేయాలని తెలిపారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేశారు. మహిళల భద్రత తమ బాధ్యత అని చెప్పారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. పాఠశాలలకు వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు. సెల్ ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిదని, సెల్ ఫోన్ వల్ల మంచి ఎంత ఉ ందో చెడు అంతే ఉందని తెలిపారు. సెల్ ఫోన్ కు అలవాటు పడి బానిసలు కావద్దు చెప్పారు. పిల్లలను ఎండలో బయటకు పంప వద్దని కోరారు. పిల్లలను ఒంటరిగా ఈతకు పంపవద్దని తెలియజేశారు. రాత్రి సమయాలలో ఇంటికి తాళం వేసి ఇంటి ముందర గానీ, డాబాపై గానీ నిద్రించే వారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.మహిళలు వ్యవసాయ



పనులపై ఒంటరిగా వెళ్లేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు. ఒంటరిగా వెళ్ళినప్పుడు మహిళల శరీరంపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఎవరైనా వేధింపులకు గురి చేసైనా, లేదా హేళనగా మాట్లాడినా వెంటనే డయల్ 100 కు గానీ, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీ టీమ్ నెంబర్ 8712667434 కు గానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచార అందించిన వారి పేర్లు రహస్యంగా ఉంచుతామన్నారు. మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, షీ టీమ్ నిర్వహించే విధులు, షీ టీమ్ ద్వారా రక్షణ పొందే విధానం, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు వంటి నూతన చట్టాలు, సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో సిద్దిపేట షీ టీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, మహిళ కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధంలో భారత్ గెలుపు కోసం ప్రత్యేక పూజలు
## - వీరమరణం పొందిన భారత జవాన్లకు నివాళి-ఆలయ అభివద్ధికి పాటుపడతా-మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి

కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 9: దయాది దేశం పాకిస్థాన్ తో జరుగుతున్న యుద్ధంలో అంతిమ విజయం భారత్ దేనని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు. మానకొమానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లి శుక్రవారం గట్టుదుద్దెనపల్లి దేవాలయంలో గోపురం నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన యుద్ధంలో భారత్ విజయం సాధించాలని కోరుతూ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయం వెలుపల ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత్ విజయాన్ని దేశ ప్రజలంతా కాంక్షించాలని, భారత్ విజయం సాధించాలని అందరూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయాలని ఆయన కోరారు. అంతేకాకుండా పాక్ తో జరుగుతున్న పోరులో వీర మరణం పొందిన బారత సైనికులకు నివాళులర్పిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులతో కలిసి ఆయన మౌనం పాటించారు. ఆలయ అభివృద్ధికి పాటుపడతా ఎంతో ప్రసిద్ధిగాంచిన గట్టుదుద్దెనపల్లి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి పాటుపడతానని ఎమ్మెల్యే చెప్పారు. మంచి జరుగుతుందనే నమ్మకంతో ప్రజలు నిత్యం ఇక్కడికి వస్తుంటారని. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని దేవాలయంలో సౌకర్యాలు మెరుగుపర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా తనవంతు కృషి చేస్తానన్నారు. అంతకు ముందుకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ఆలయ పూజారులు



బసవయ్య, రాజేష్, ధర్మకర్తలు శంకర్ లింగం, గోపాల్ రావు, ప్రభాకర్ రెడ్డి, బాకారపు సమ్మయ్య, బాకారపు రమేశ్, చలిగంటి ఓదెలు తదితరులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూజ అనంతరం ఆయనకు ఆశీర్వచనాలతోపాటు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మానకొండూర్,శంకరపట్నం మండల పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి,గోపగోని బస్వయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు
## - ఈ నెల చివరిలోగా ప్రెస్ అకాడెమీ భవనం ప్రారంభిస్తాం: మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 9): హైదరాబాద్: అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలైన జర్నలిస్టులకు అలాగే వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తామని తెలిపారు. వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలసరి పెన్షన్, తీవ్ర అనారోగ్యం, ప్రమాదాలకు గురై వృత్తి నిర్వహించలేని స్థితిలో ఉన్న జర్నలిస్టులకు నాంపల్లి లోని ప్రెస్ అకాడమీ కార్యాలయంలో శుక్రవారం చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... మండల, నియోజకవర్గ స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. మంచిని మంచిగా, నిజాన్ని నిర్భయంగా సమాజనికి తెలియజేసే దాంట్లో ఎంతో మంది జర్నలిస్టులు ఆణిముత్యాలుగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. జర్నలిస్టు వృత్తిని నమ్ముకుని తన జీవితం మొత్తం ఆ వృత్తికే అంకితం అయినవాళ్ళు ఎంతోమంది ఉన్నారని అన్నారు. ఆనాటి ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రెస్ అకాడమీ భవనాన్ని చిన్న చిన్న మరమత్తులు పూర్తి చేసుకుని ఈ నెల చివరిలోగా ప్రారంభిస్తామని తెలిపారు. విడతల వారీగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.42.00 కోట్లను ఫీక్సడ్ డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమి ఖర్చు పెడుతుందని. జర్నలిస్టుల సంక్షేమానికి ఫిక్స్ డిపాజిట్ పై వచ్చిన వడ్డీ ఆధారంగా ఇప్పటివరకు రూ.22 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన 597 మందికి రూ.1,00,000/–తో పాటు అయిదు సంవత్సరాల వరకు, నెలకు రూ.3000/– ల చొప్పున పెన్షన్, వారి పిల్లలకు ట్యూషన్ ఫీజుల క్రింద 1 నుండి 10వ తరగతి వరకు చదివే పిల్లలకు నెలకు 1,000/–ల చొప్పున గరిష్టంగా



ఇద్దరికి అందించడం జరుగుతుంది. ఇప్పటి వరకు ఈ ఖాతాలో మొత్తం రూ.8,98,39,000/–లు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ రామసహాయం రఘురామ రెడ్డి మాట్లాడుతూ.... ఈ సమాజంలో జర్నలిస్టు వృత్తి అత్యంత కీలకమైనదని తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్నారని గడిచిన రెండు రోజులుగా రెండు దేశాల మధ్య ఏం జరుగుతుందో అన్న ఆతృతతో ఎదురుచూస్తున్న ప్రజలకు తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్నారని కొనియాడారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ వినయ్ కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

# యువత, ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
## - గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దు- మాదకద్రవ్యాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలి
## - పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 09 (తెలంగాణ పత్రిక): యువత, ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు, యువత గంజాయి మరియు ఇతర నిషేధిత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులు కానీ, పిల్లలు కానీ, తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులలో ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసలు అయినట్లయితే వారి యొక్క వివరాలను ఈ నెంబర్ 8712667100 సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు. ఎవరైనా మత్తు పదార్థాలకు బానిస అయినట్లయితే వారిని డి అడిక్షన్ సెంటర్ ద్వారా కౌన్సిలింగ్ ఇచ్చి మత్తు పదార్థాలను మానిపించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. గంజాయి మరియు ఇతర నిషేధితమత్తు పదార్థాలు పెంచిన, స్వీకరించిన, రవాణా చేసిన వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని అన్నారు. మాదక ద్రవ్యాలను అరికట్టడం లో ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని సూచించారు. గంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని దాని వలన వారి జీవితాలు విచ్చిన్నం కావడంతో



పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్చందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడుతాయని అన్నారు. గంజాయి రహిత జిల్లా కోసం ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సిపి తెలిపారు.

# మతోన్మాదంపై పోరాటం చేయాలి సిపిఎం

సంగారెడ్డి మే 9(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి... పాసిజంపై అరుణాసనం సాధించిన విజయాన్ని పూర్తిగా తీసుకొని మతోన్మాదంపై పోరాటం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ పిలుపునిచ్చారు. సంగారెడ్డి లోని కేవల్ కిషన్ భవన్ లో శుక్రవారం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తుందని తెలిపారు. రాజ్యాంగం లోని ఉన్నటువంటి అంశాలను విడిచి వేరే విత్తందారుల వ్యవస్థను పట్టుకుని బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందని ఆయన మండిపడ్డారు. టాటా బిర్లా రిలయన్స్ అధినేతలను పెద్ద ఎత్తున వారికి అనుకూలంగా ప్రభుత్వాన్ని నడుపుతుందని వారు చెప్పిన మాటల మీద భారత ప్రభుత్వం నడుస్తుందని ఆయన మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలతో మతోన్మాదంపై పోరాటం చేయాలి కాబట్టి సిపిఎం తరపున తప్పకుండా మేము పోరాటాలు చేస్తామని ఆయన సమావేశంలో తెలిపారు. ఒకరికు భారతదేశం మీద పాకిస్తాన్ వాళ్ళు దాడులు చేస్తుంటే, ప్రధానమంత్రి



ఏం చేస్తున్నాడని వాళ్లు ప్రశ్నించారు. దాడులకు ప్రతిరూపం చూపించి పాకిస్తాన్ని వంటి చేత్తో ఊడగొట్టే ప్రయత్నం చేయాలి గానీ లేనిపోని మాటలు గల్లి గొల్లి మాటలు చెప్పి అబద్ధాలతో కాలయాపన చేయడం సరికాదని ఆయన డిమాండ్ చేశారు.

# వారాసంతలో టెండర్ దారుల ఇష్టారాజ్యం..!



చిరు వ్యాపారుల దగ్గర ఇష్టారాజ్యంగా వసూళ్లు- పట్టించుకోని మున్సిపల్ అధికారులు-అయిలేని మల్లికార్జున్ రెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి.హుస్నాబాద్ ప్రతినిధి మే 9 (తెలంగాణ పత్రిక) హుస్నాబాద్ పట్టణం లో అంగడి లో రైతులు మరియు చిన్న చిన్న వ్యాపారుల సమస్యలను మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లే అంగడి లో టెండర్ దారుల ఇష్టరాజ్యంగా అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని బి ఆర్ ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి ఆరోపించారు. టెండర్ దారులు జేబులు నింపడం కోసం అంగడి ఆదాయం తగ్గించారని ఎక్కువ రేట్లు పెంచారని అంగడిలో కనీస సౌకర్యాలు లేక చిన్న చిన్న రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని హుస్నాబాద్ అంగడి టెండర్ దారులు ఇష్టరాజ్యంగా అంగడి వచ్చిన రైతులు మరియు చిన్న చిన్న వ్యాపారుల దగ్గర ను%శీ%డి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు టెండర్ దారుల అక్రమంగా వసూలు చేస్తున్న మున్సిపల్ అధికారులు పట్టుంచుకోకపోవడం లో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అంగడి టెండర్ లో సిండికేట్ అయి మున్సిపల్ కు వచ్చే అందయాన్ని తగ్గించారని ఎక్కువ రేట్లు పెంచడం లో మున్సిపల్ కమిషనర్ పాత్ర ఉన్నట్టు తెలుస్తోంది అని అన్నారు. హుస్నాబాద్ అంగడికీ దాదాపు నాలుగు జిల్లాలు చిన్న చిన్న వ్యాపారులు మరియు రైతులు వస్తూ తమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారని అంగడి లో కనీస సౌకర్యలు కల్పించలేని పరిస్థితిలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని అన్నారు అంగడి అభివృద్ధి పై ఒక్క రూపాయి కుడా పెట్టుబడి పెట్టె పరిస్థితి లేదని అంగడికీ వచ్చే రైతులు మరియు చిన్న వ్యాపారులు ఎంతైనా కష్టపడ్డ పరవాలేదు అన్నట్టుగా మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారని అంగడి ని అభివృద్ధి చేయాలనీ, అంగడి లో టెండర్ దారుల అక్రమంగా వసూలు ఆపే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలనీ ఆయన తెలిపారు.

# కీ శే పి వి రావు గారి 73వ జయంతి వేడుకలు మే 10న ఘనంగా నిర్వహించాలి
## మాల మహానాడు జాతీయ అధ్యక్షుడుతాళ్లపల్లి రవి రాష్ట్ర అధికార ప్రతినిధి ముడుసు జాకబ్ ప్రతాప్ పిలుపు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా 9) మే షెడ్యూల్ కులాల వర్గీకరణ వ్యతిరేకిస్తూ మాల మహానాడును స్థాపించి ఉద్యమాన్ని నడిపించిన రథసారథి ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టులో కేసు వేసి ఎస్సీ వర్గీకరణ చెల్లదని కేసు కొట్టి వేయించిన మాల జాతి సింహం శ్రీ పివి రావు పివి రావు గుండె ఆపరేషన్ జరిగిన కొద్ది రోజులకే వైద్యులు విశ్రాంతి అవసరమని చెప్పినప్పటికీ అప్పటి యూపీఏ ప్రభుత్వంలో పార్లమెంటులో బిల్లు పెట్టే ఆలోచన ఉందని తెలిసి ఢిల్లీకి వెళ్లి అక్కడే జాతి కోసం ప్రాణాలర్పించిన త్యాగమూర్తి మన పివి రావు బాబాసాహెబ్ అంబేద్కర్ మార్గాన్ని వీడక భావితరాలకు ఆదర్శప్రాయంగా నిలిచిన ఆరాధ్య నాయకుడు స్వర్గీయ శ్రీ పివి రావు 73 వ జయంతి వేడుకలను మే 10వ తేదీన అన్ని జిల్లా మండల కేంద్రాలలో ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు ఉద్యమ అభినందనలతో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి రాష్ట్ర అధికార ప్రతినిధి ముడుసు జాకబ్ ప్రతాప్ జిల్లా అధ్యక్షుడు కొర్లపాటి చిరంజీవి జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య జిల్లా ప్రచార కార్యదర్శి పాగ యోన కుట్టే నాగేందర్



బాబు జిల్లా ఉపాధ్యక్షుడు కొరవి భాస్కర్ కరాటే వేణు నగర అధ్యక్షుడు తలారి రాధాకృష్ణ ప్రధాన కార్యదర్శి దోతుల వెంకన్న యువజన విభాగ అధ్యక్షుడు పోతురాజు కమలాకర్ రాయల శ్రీను

## తెలంగాణ రాష్ట్రంలో ఎన్సీపీ కూటమి కమిటీల నియామకం



సత్తుపల్లి, మే 09 (తెలంగాణ పత్రిక)ఎన్ సిపి పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ మద్దిశెట్టి సామేలు శుక్రవారం కొన్ని ఎన్డీయే కూటమి కమిటీల నియామకాలను చేపట్టారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా పుట్టబంతి హరిబాబు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా ఊకే వెంకన్న, వరంగల్ జిల్లా అధ్యక్షులుగా ఓరుగంటి రమేష్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా పొనక చరణ్ రాజు, ?తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా పలగాని శ్రీనివాసరావు గౌడ్ లను నియమించారు. వీరి నియామకాలను జాతీయ అధ్యక్షులు, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ దాదా, జాతీయ యూత్ అధ్యక్షులు ధీరజ్ శర్మ జాతీయ కార్యాలయం పంపడం జరుగుతుందని మద్దిశెట్టి తెలిపారు.

## అరుణాచలం గిరి ప్రదక్షణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు.

### కోదాడ డిపో మేనేజర్ బి. శ్రీనివాస్ రావు





కోదాడ: మే09(తెలంగాణ పత్రిక) తమిళనాడులోని అరుణాచల గిరిప్రదక్షిణకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం కోదాడ డిపో నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేయనున్నట్లు కోదాడ డిపో మేనేజర్ బి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి బస్సు ఈ నెల 10 వ తేదీ సాయంత్రం ఏడు గంటలకు కోదాడ నుంచి బయలుదేరి 11వ తేదీ ఉదయం కాణిపాకం విఘ్నేశ్వర స్వామి దర్శనం అనంతరం, వేలూరు గోల్డెన్ టెంపుల్ దర్శనం చేసుకొని రాత్రి కు అరుణాచలం చేరుకుంటుంది. 12 న పౌర్ణమి నాడు గిరిప్రదక్షిణ అనంతరం సాయంత్రం బయలుదేరి తిరిగి 13వ తారీకు ఉదయం కోదాడ డిపోకు చేరుకుంటుంది. చార్జీల వివరాలు పెద్దలకు 4000/- పిల్లలకు 2200/-మరిన్ని వివరాలకు 9959226302-బస్ స్టేషన్, 7780433533, 9573953143 సంప్రదించాల్సిన నెంబర్లు మరియు భోజన సదుపాయం,వసతి భక్తులు ఎవరికి వారే సమకూర్చుకోవాలన్నారు.

## కాటవారి పెళ్లికి హాజరైన ఎమ్మెల్యే.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 9. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నరసయ్య గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు మాజీ కాట బాలరాజు అన్నమ్మ కుమారుడు సిరిల్ రాజు వివాహానికి హాజరై స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వరుడు,సీరియల్ రాజు వధువు, నికోల్ ను నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తమల శ్రీనివాస్ విన్సెంట్ ఇన్నయ్య జాన్లీర్ సంతోష్ కాట బాలరాజు అన్నమ్మ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు స్నేహితులు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు.

## బీజేపీలో భారీ చేరికలు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 9 (తెలంగాణ పత్రిక)అన్నపురెడ్డిపల్లి మండలం లో వివిధ గ్రామాల నుండి భారతీయ జనతా పార్టీలోకి చేరికలు జరిగాయి.. వివరాలు మండలంలో ఎంతోకాలంగా తెలుగుదేశం కాంగ్రెస్ సిపిఐ పార్టీలో క్రియాశీలక పదవుల్లో పనిచేసిన అప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేదంటూ వారికి సరైన గుర్తింపు రాకపోవడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తన నివాసం ఇంటి వద్ద పలువురు నాయకులు భారతీయ జనతా పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వ్యక్తుల్లో అబ్బుగూడెం గ్రామం నుండి మొగలి రామకృష్ణ మాట్లాడుతూ రానున్న రోజుల్లో గ్రామస్థాయిలో నుండి బిజెపిని బలోపేతం చేసే దిశగా పనిచేస్తామని.. త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి సర్పంచ్ ఎన్నికలలో బిజెపి నుండి అభ్యర్థులను పోటీలో ఉంచుతామని. ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని. త్వరలో కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామీణ ప్రాంతాలకు వస్తున్నటువంటి పథకాలను ప్రజల ముందు ఉంచుతామని. మరలా బిజెపి ప్రభుత్వం దేశాన్ని పరిపాలిస్తుందని.. రాష్ట్రంలో కూడా బిజెపి వచ్చే విధంగా మా వంతు కృషి చేస్తామని పత్రిక ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు జూబ్బూరు రమేష్. బాల వెంకటరెడ్డి. బన్నే శ్రీనివాసరావు. పుల్లూరు వెంకట్ గౌడ్, ఒగ్గు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# సహజ ప్రసవాలు సంఖ్యను పెంచాలి

### - గర్భవతులకు మెరుగైన సేవలు అందించాలి- జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 09 (తెలంగాణ పత్రిక): మాత శిశు ఆరోగ్య కేంద్రంలో సహజ ప్రసవాలు సంఖ్యను పెంచుతూ గర్భవతులకు మెరుగైన సేవలు అందించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అదేశించారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి డాక్టర్ లు అందిస్తున్న సేవలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో నెలకు 350 నుండి 400 వరకు ప్రసవాలు జరుగుతున్నట్టు ప్రసవాలలో సిజేరియన్ కాకుండా నార్మల్ డెలివరీలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ పేషంట్లతో అన్యోన్యంగా డాక్టర్లు మెలగాలని తెలిపారు. ఈ హాస్పిటల్ వాతావరణం బాగుంది కాబట్టి పేషెంట్స్ కు ఇంకా మెరుగైన సేవలు అందించడానికి హాస్పిటల్ యాజమాన్యం కొన్ని సౌకర్యాలు కావాలని కోరాగా అందులో ముఖ్యంగా బ్లడ్ బ్యాంక్, పేషెంట్లు కూర్చోవడానికి బెంచీలు, టేబుల్స్, మరుగుదొడ్లు ఇతర అన్నిటికీ పరిగణలోకి తీసుకుని సాంక్షన్ ఇచ్చి వేగంగా పనులు పూర్తి చేస్తాం. అలాగే మేటర్నల్ ఐసీయూ సేవలు మెరుగుపరచడానికి ఒక అనస్థటిస్ ఉంటే బాగుంటుందని నివేదికను సైతం రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి అనస్థటిస్ ఎక్కువ సంఖ్యలో ఉంటే మెరుగైన సేవలు అందించడానికి ఎంతో సులభంగా ఉంటుందని తెలిపారు. అనంతరం జగదేవ్పూర్ మండలంలోని మునిగడప గ్రామ పరిధిలోగల పలుగడ్డ శివారులోగల సుమారు 400 ఎకరాల టీజీఐఐసి ల్యాండ్ ను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ల్యాండ్ మ్యాప్ లో అందించాలని రెవెన్యూ అధికారులకు తెలిపారు. ల్యాండ్ చుట్టూ రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ చంద్రకళ, డిసి హెచ్ ఓ అన్నపూర్ణ, తాసిల్దార్ ఇతర విభాగాల డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు తొత్తుగా వ్యవహరిస్తున్న

# డిఈఓనీ సస్పెండ్ చేయాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్




కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 9: కరీంనగర్ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు విద్యా వ్యాపారం చేస్తున్నాయని, అక్షరాలతో లక్షల రూపాయలు వసూలు చేస్తూ ఇష్టానుసారంగా ప్రచారం చేస్తున్న విద్యాశాఖ పట్టించుకోవడంలేదని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడి అరికట్టకుండ వారికి వత్తాసు పలుకుతూ వారు చేస్తున్న విద్య వ్యాపారానికి సహకరిస్తున్న జిల్లా విద్యాశాఖఅధికారి నీ సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి రామారావు వెంకటేష్, మచ్చ రమేష్ డిమాండ్ చేశారు కరీంనగర్ లోని స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్, మచ్చ రమేష్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ఫీజుల పేరిట విద్య వ్యాపారం చేస్తున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని డి ఈ ఓ ,ఎమ్ ఈ ఓ అండదండలతోనే ప్రైవేట్ పాఠశాలల వారు ఇష్ట నుసారంగ ఫీజుల వసూలు చేస్తున్నారని అడ్మిషన్ ఫీజు ,స్కూల్ ఫీ, యూనిఫామ్ ఫీ, పుస్తకాలు స్టేషనరీ పేరిట లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని ప్రైవేట్ పాఠశాలలు ఎక్కడ కూడా విద్యాశాఖ నిబందలు పాటించడం లేదని మౌలిక వసతులు లేని పాఠశాలలు ఎన్నో ఉన్నాయని నిబంధనలు విరుద్ధంగా తోక పేర్లు అయిన ఇంటర్నేషనల్, వరల్డ్, ఈ టెక్నో,టెక్నో అంటూ ప్రచారం చేస్తున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో జిల్లా ఫీ రెగ్యులేశన్ కమిటీ ఏర్పాటు చేసి ఫీజుల దోపిడి అరికట్టాలని పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు,సిబ్బందికి సరైన జీతాలు ఇవ్వడం లేదని విద్యాశాఖాధికారి వారికి అన్ని విధాలా సహకరిస్తున్నారని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ఎజెంట్ ల వ్యవహరిస్తున్న డి ఈ ఓ నీ సస్పెండ్ చేసి కలెక్టర్ జిల్లాలో ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని వెంకటేష్, రమేష్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్ కనకం సాగర్,జిల్లా ఉపాధ్యక్షుడు కనకం సాగర్,నాయకులు రాహుల్ తదితరులు పాల్గొన్నారు

## ఐకెపి కొనుగోలు కేంద్రంలో

# దోపిడీ, ఆందోళనకు దిగిన రైతులు


### స్పందించిన చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్




మెదక్ జిల్లా చేగుంట మండల్.మే 9. (తెలంగాణ పత్రిక)చేగుంట మండలం మక్కరాజ్ పేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకంలో అవకతవకలు జరగడం తో రైతులు కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళన చేపట్టారు, ఆరుకాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని చెప్తూనే తూకంలో ఇలా మోసం చేయడం ఎంతవరకు సమంజసమని రైతులు అధికారులను ప్రశ్నించారు, కొనుగోలు కేంద్రం వద్ద తూకంలో మోసాలు జరగడంతో చేగుంట తహసిల్దార్ శ్రీకాంత్ కు రైతులు ఫోన్లో సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన తహసిల్దార్ శ్రీకాంత్ కొనుగోలు కేంద్రం వద్దకు చేరుకొని తూకం చేసిన ధాన్యాన్ని పరిశీలించారు, తహసిల్దార్ ఐకెపి ఎపిఎం, అధికారుల కోసం సుమారు రెండు గంటలు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది, దీంతో ఐకెపి అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది, రెవెన్యూ అధికారులు వచ్చినా ఐకెపి సిబ్బంది సమయానికి రాకపోవడంతో రైతులు మరింత ఆగ్రహానికి గురయ్యారు,ఇప్పటికే 13 లారీల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం నుంచి తరలించినట్టు నిర్వాహకులు సూచించారు, రైస్ మిల్లులో ధాన్యం తక్కువ వస్తుందని కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు రైస్మిల్ యజమానులు సూచించినట్టు నిర్వాహకులు తెలిపారు, క్వింటాల్కు 5 కిలోల ధాన్యం ఎక్కువగా పోయిందని దీంతో రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారని, దళారులను నమ్మి మోసపోవద్దు చెప్తూనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే రైతులకు ఇలా మోసాలు చేయడం ఏమిటని, నిర్వాహకరాలు అనిత పై ఆగ్రహం వ్యక్తం చేశారు, నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్ చేశారు, తహసిల్దార్ శ్రీకాంత్ ఐకెపి ఎపిఎం లక్ష్మీనరసమ్మ, సీసీలతో పాటు నిర్వాహకులతో మాట్లాడీ వివరాలు అడిగి తెలుసుకున్నారు, అనంతరం తహసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న నిర్వాహన తొలగించి ధాన్యం తూకం చేసేందుకు నూతన కాంటలను ఏర్పాటు చేయిస్తానని, రైతులకు న్యాయం చేస్తామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు వెళ్లకుండా ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీకాంత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, ఐకెపి ఎపిఎం లక్ష్మీనరసమ్మ, సీసీలు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు

# భూ సమస్యల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు

### ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయంను సందర్శించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





పెద్దపల్లి ప్రతినిధి మే 09 ( తెలంగాణ పత్రిక) రెవెన్యూ సదస్సుల ద్వారా వస్తున్న భూ సమస్యల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. శుక్రవారం ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రభుత్వ ఆదేశాలు మేరకు పెద్దపల్లి జిల్లాలో ఎలిగేడు మండలం పైలేట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకుని భూ భారతి చట్టం కింద భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టామని, గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మే 19 వరకు ఉన్న షెడ్యూల్ ప్రకారం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, భూ రికార్డుల సమస్యలు ఉంటే ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద ఎలిగేడు మండలంలో ఇప్పటివరకు ప్రజల నుంచి 614 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, కోర్టు సమస్యలు, కుటుంబ వివాదాలు మినహాయించి మిగిలిన భూ సమస్యలను జూన్ 2 లోపు పరిష్కరించేలా కార్యచరణ అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ బషిరుద్దన్, తహసిల్దార్ యాక్కన్న, డిప్యూటీ తహసీల్దారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్షేప రామాయణ పూర్ణాహుతి కార్యక్రమం



నంగునూరు, మే 09(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలోని శ్రీ లక్ష్మణ సమేత సీతారామచంద్రస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. వీటిలో భాగంగా శనివారం సంక్షేప రామాయణ పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రాళ్ల బండి రమణాచారి, నాయిని రవీందర్ రెడ్డి, నార్లపురం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పుప్పాల నారాయణ తదితరుల ఆధ్వర్యంలో పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గంగా స్నానం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## రామంచలో ముందస్తు బడిబాట



చిన్నకోడూరు, మే 09,( తెలంగాణ పత్రిక):ప్రభుత్వం విద్యాభివృద్ధికి అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకోవాలని రామంచ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా షరీఫ్ అన్నారు. శుక్రవారం గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటి సర్వే చేపట్టి విద్యార్థులను ముందస్తుగా నలుగురు విద్యార్థులను పాఠశాలలో నమోదు చేయడం జరిగింది. రామంచ బడిలో ఉన్నత అర్హతలు కలిగిన ఉపాధ్యాయ బృందం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం ఉచితంగా దుస్తులు, నాణ్యమైన మధ్యాహ్నం భోజనం, అంబలి అందిస్తున్నారని, విశాలమైన ఆట స్థలం, తరగతి గదులు ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల కు పెట్టే ఫీజుల డబ్బులు కుటుంబ అవసరాలకు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శేఖర్ చారిఉపాధ్యాయులు సురేష్ కుమార్, వరప్రసాద్, యాదయ్య, లలిత, సునీత, వాణి, ప్రవీణ్ పంతులు, దుర్గయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్గికి ఆహుతైన పశుగ్రాసం



నంగునూరు, మే 09(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామంలో ప్రమాదవశాత్తు పశు గ్రాసం దగ్ధమైంది. సిద్ధన్నపేట గ్రామానికి చెందిన బంక మహిపాల్ అనే రైతు ఇటీవల మూడు ఎకరాలలో వరి కోశారు. ట్రాక్టర్ తో గడ్డిని మోపులు చుట్టించారు. చుట్టించిన గడ్డిని 300 మోపులుగా చుట్టి వ్యవసాయ క్షేత్రంలో గడ్డివామి పెట్టాడు. తాను పెంచుకుంటున్న అయిదు పాడి గేదెలకు పశు గ్రాసం కోసం నిల్వ చేశాడు. శుక్రవారం వ్యవసాయ క్షేత్రంలో పనులు ముగించుకుని మధ్యాహ్నం భోజనం చేయడానికి ఇంటికి వచ్చాడు. శుక్రవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు గడ్డికి నిప్పు అంటుకుని దగ్ధం అయ్యింది. మంటలను గమనించిన చుట్టుపక్కల వ్యవసాయ క్షేత్రాలకు చెందిన రైతులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తూనే, మహిపాల్ కు ఫోన్లో సమాచారం అందించారు. వెంటనే వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్న మహిపాల్ అక్కడి రైతుల సహాయంతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అయినా మంటలు ఆరకపోవడంతో వ్యవసాయ బావుల విద్యుత్ మోటార్లు ఆన్ చేసి పక్క వ్యవసాయ క్షేత్రాలకు మంటలు విస్తరించకుండా ఆర్పివేశారు. అప్పటికే గడ్డి పూర్తిగా దగ్ధమైంది. గడ్డి పూర్తిగా కాలిపోవడంతో పాడి పశువులకు పశుగ్రాసం ఇబ్బందిగా మారిందని రైతు మహిపాల్ ఆవేదన వ్యక్తం చేశారు.

## అమరవీరుడుమురళీ నాయకకు ఘన నివాళి

కథలాపూర్ తెలంగాణ పత్రిక మే 9: జగిత్యాల జిల్లా కథలా పూర్ మండల భూషన్ రావు పేట్ లో దేశ రక్షణ లో ప్రాణాల్పించిన (జమ్మూ కాశ్మీర్) లో తెలుగు జవానివాళులు నాయక్ వీరమరణనీకి గాను ఘన నివాళు లుపాక్ కాల్పుల్లో మృతి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ కొరకు కొవ్వొతులను పట్టుకొని వారి ఆత్మ శాంతి కలగాలి నివాళులర్పించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డిభూషణ్ రావు పేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

